



నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 3-8-2025 పేజీలు: 24


## స్వర్ణాంధ్ర సాధన దిశగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు



- రాష్ట్ర చరిత్రలో మరిచిపోలేని పథకం అన్నదాత సుఖీభవ
- జిల్లా స్థాయి కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి డోలా
- జిల్లాలో 18,573 మంది రైతులకు రూ.12.9065 కోట్ల పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** 2047 ఏ విజన్ ప్రణాళికకు అనుగుణంగా స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, దానిలో భాగమే అన్నదాత సుఖీభవ అని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, పెట్టుబడుల దృష్ట్యా అమలు చేస్తున్న ఈ పథకం వల్ల విశాఖపట్టణం జిల్లాలో 18,573 మంది లబ్ధి పొందుతున్నారని, రూ. 12.9065 కోట్ల ప్రయోజనం కలుగుతుందని వివరించారు. గాజువాక నియోజకవర్గం నుంచి 577 మంది రైతులకు లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ (తరువాయి 2వ పేజీలో)

## డేంజర్‌లో ప్రజల ప్రాణాలు..!



- ఫుడ్ సేఫ్టీ అధికారుల వరుస దాడులు
- నిన్న హోటల్స్,రెస్టారెంట్లు
- నేడు స్వీట్ షాపులు, బేకరీల మీద కొనసాగుతున్న తనిఖీలు
- కల్తీ ఆహారంతో ప్రజల ప్రాణాలతో వ్యాపారం
- కెమికల్,నాసిరకం వంటలతో దందా
- పలు షాపులకు నోటీసులు జారీ
- కొన్ని షాపులపై కేసులు నమోదు
- రెండు రోజులుగా సాగుతున్న అధికారుల సోదాలు
- అధికారుల తనిఖీలతో భయపడని వ్యాపారులు
- యథేచ్ఛగా కల్తీ ఆహారం విక్రయాలు
- జీవీఎంసీ బిర్యానీ సెంటర్ల పై ఫుడ్ సేఫ్టీ సవతి ప్రేమ..!

2వ పేజీలో



## ఉక్కు పరిరక్షణకు అన్ని పార్టీలు కలిసి రావాలి



- చంద్రబాబు తలుచుకుంటే ప్రైవేటీకరణ ఆగుతుంది
- రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ విశ్లేషకుడు ఉండవల్లి అరుణ్ కుమార్ వెల్లడి

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు దారితీసే ఓ అండ్ ఎం కాంట్రాక్టులను సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం సాయంత్రం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలైన టిడిపి, జనసేన, వైఎస్ఆర్సిపిలు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణకు వ్యతిరేకమని చెబుతూనే బిజెపి విధానాలకు (తరువాయి 6వ పేజీలో)

## గుడివాడ ఆధారాలు చూపించాలి

ప్రణవ్ గోపాల్ సవాల్



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ రాష్టానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రయత్నం చేస్తుంటే, కోడిగుడ్డు మంత్రిగా పేరొందిన నాటి ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధారాలు లేని విమర్శలు చేస్తుంటే చూస్తూ ఊరుకోమని వీఎంఆర్డీఏ (తరువాయి 2వ పేజీలో)

## అవినీతి సొమ్ము దాచుకోవడానికే చంద్రబాబు సింగపూర్ పర్యటన

- పెట్టుబడులు తెచ్చే సత్తాలేక ఈమెయిల్స్ అంటూ లోకేష్ కట్టుకథలు
- ఈ మెయిల్స్ రాసింది టీడీపీ వీరాభిమానే
- అవినీతిని చూసి సింగపూర్ ప్రభుత్వమే వెనుకంజ వేసింది
- మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)**

అవినీతి సొమ్మును దాచుకునేందుకే సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ సింగపూర్‌లో పర్యటించారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మండి పడ్డారు. వైసిపి నగర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తండ్రీకొడుకుల అవినీతి చరిత్రను చూసిన సింగపూర్ ప్రభుత్వమే రాష్ట్రానికి రావడానికి వెనుకంజ చేసిందని అన్నారు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కంపెనీలు ఏపీకి రాకుండా వైయస్ఆర్‌సీపీ ఈ మెయిల్స్ రాస్తోందంటూ మంత్రి లోకేష్ మీడియా ముందు కట్టుకథలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిపై ఈ మెయిల్స్ రాసింది టీడీపీకి చెందిన వీరాభిమానేని బయట పడటంతో లోకేష్ సిగ్గుతో ముఖం చాటేస్తున్నాడని ధ్వజమెత్తారు. పెట్టుబడులు తీసుకురావడానికి సింగపూర్ పర్యటనకి వెళ్తున్నట్టు చెప్పుకున్న చంద్రబాబు, లోకేష్ రాష్ట్రానికి ఏం పెట్టుబడులు తెచ్చారు? దీనిపై ప్రజలకు సమాధానం చెప్పుకోలేక డైవర్ట్ చేసేందుకు రెండు రోజులుగా వైయస్ జగన్ మీద, గత వైయస్సార్సీపీ ప్రభుత్వం మీద మంత్రి లోకేష్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని అమర్నాథ్ విమర్శించారు. అబద్ధాలు చెప్పడం, కుట్రలు, కుతంత్రాలు చేయడంలో తండ్రీకొడుకులు ఒకర్ని మించి ఇంకొకరు పోటీ పడుతున్నారు. చంద్రబాబు ఏడాది పాలన చూసి, కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలకు భయపడి పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదని ఆయన అన్నారు. 1995 నుంచి తన తండ్రికి సింగపూర్‌తో (తరువాయి 6వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## స్వర్ణాంధ్ర సాధన దిశగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు

మొదటి విడత నిధుల విడుదల జిల్లాస్థాయి కార్యక్రమం గాజువాక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఉద్ఘాటించారు. 2047 స్వర్ణాంధ్ర సాధనకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని, చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ అంటే పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు నాకు కూడా ప్రత్యేక అభిమానం అని మంత్రి గుర్తు చేశారు. ప్రత్యేక జీవోలు తీసుకురావటం ద్వారా భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షించి, యువతకు ఉద్యోగాలు, ఉపాధిని ఉద్దేశించి పరిశ్రమలకు, కంపెనీలకు భూ కేటాయింపులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. సీఆర్జెడ్ ఆక్రమణలపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే, ఉత్తర ఎమ్మెల్యే, డీసీసీబీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ లతో కలిసి రైతులకు రూ. 12.9065 కోట్ల విలువ కలిగిన మెగా చెక్కును రైతులకు అందజేశారు.

గాజువాకలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించటం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశామని గుర్తు చేశారు. అర్బన్ ప్రాంతంలో కూడా వినూత్న రీతిలో ఫలాలను అందించే పంటలను (పెరటి మొక్కల రూపంలో) సాగు చేయాలని హితవు పలికారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కేవలం పథకాలు వస్తున్నాయని కాకుండా... లక్ష్యంతో వ్యవసాయాన్ని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఫలాలు అందేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా పయనిస్తున్నామని, త్వరలోనే ఆ కల సాకారమవుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. సంపదను సృష్టించే విధంగా వినూత్న రీతిలో పథకాలు అమలవుతున్నాయన్నారు. పెట్టుబడులు రాకుండా కొంతమంది ఇతర దేశాల కంపెనీలకు తప్పుడు మెయిల్స్ పెట్టడం శోచనీయమన్నారు. ధనార్జనే లక్ష్యంగా కొంతమంది మద్యం వ్యాపారం చేశారని, దానివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బదిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం... మానవత్వంతో పని చేస్తోందని గుర్తు చేశారు.

ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల వల్ల పేదలకు, రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇన్చార్జి మంత్రికి విశాఖపట్నం అంటే ప్రత్యేక అభిమానం.. చాలా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతారు.. అన్ని విషయాలపై సమీక్షిస్తారని గుర్తు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఐక్యతను చాటి చెప్పిందన్నారు. కేంద్రం అందిస్తున్న రూ. 6,000కి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 14,000 కలిపి అందిస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో నేడు 3,174 కోట్ల నిధులను తొలి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేయటం హర్షణీయమన్నారు. లిక్కర్ స్కాం ద్వారా ప్రజల నిధులను కొంతమంది దోచుకున్నారు... వారికి శిక్ష తప్పదని ఎమ్మెల్యే అన్నారు.

అనంతరం డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ కూటమి సర్కారులో ప్రజలకు సుపరిపాలన అందుతోందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు చక్కగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం, పీఎం కిసాన్ (6,000), అన్నదాత సుఖీభవ(14,000) కలిపి మొత్తం రూ. 20,000 ఏడాదికి అందించటం అభినందనీయం అని అన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకాల కింద మొత్తం 18,573 మంది రైతులు లబ్ధిపొందారని తెలిపారు. వారిలో 18,100 మందికి పీఎం కిసాన్ వచ్చిందన్నారు. మిగిలిన 473 మందికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అందించిందని గుర్తు చేశారు. జిల్లాలోని రైతులకు అందుతున్న రూ. 12.9065 కోట్ల సాయం నేరుగా వారిగా ఖాతాల్లో జమ అవుతుందని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పెట్టుబడులకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పీఎం కిసాన్ తో కలిపి ఏడాదికి రూ. 20,000 అందుతాయని వివరించారు. అన్నదాత సుఖీభవతో పాటు పొలం బడి ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలవుతున్నాయని, వాటి వల్ల పేదరికం పోవటమే కాకుండా.. 2047 స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో ఉన్న విశాఖ ఇలాంటి రైతు సంక్షేమ పథకాల వల్ల మరింత పురోగతి సాధిస్తుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ నల్లి గోవింద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, సహాయ సంచాలకురాలు, మండల వ్యవసాయ అధికారిణి, స్థానిక తహశీల్దార్ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డేంజర్‌లో ప్రజల ప్రాణాలు..!





(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

ఆదాయమే పరమావధిగా విశాఖలో హోటళ్లు, రెస్టారెంట్లు,బేకరీలు,స్వీట్స్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.చాలా చోట్ల నిబంధనలు, అనుమతులు లేకుండానే వీటిని ఏర్పాటు చేస్తున్నారు.ఆహార భద్రతాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పలువురు నిర్వాహకులు నాసిరకమైన వస్తువులను వంటకాల్లో వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ఓ హోటల్ ఏర్పాటు చేయాలంటే ఆహారభద్రతశాఖ జారీ చేసే ఫుడ్ లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలి. కానీ చాలా హోటల్ నిర్వాహకులు వీటిని పాటించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కొన్ని హోటళ్లలో తీసుకున్న ఆహార పదార్థాలకు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. వేల సంఖ్యలోనే హోటళ్లు, బేకరీలు,స్వీట్స్ షాపులు, రెస్టారెంట్లు ఉన్నా, లైసెన్సులు మాత్రం వందల సంఖ్యకే ఉన్నట్లు సమాచారం.కల్తీ ఆహారంపై వినియోగదారుల నుంచి వరుసగా వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి గత రెండు రోజుల నుంచి విశాఖలో హోటల్స్, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, బేకరీలలో వరుసగా దాడులు నిర్వహిస్తూ వస్తున్నారు. మొదటిరోజు హోటల్స్, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టిన అధికారులు రెండో రోజు స్వీట్స్ షాపులు, బేకరీ దుకాణాలలో సోదాలు కొనసాగించారు.

### స్వీట్స్ షాపులు, బేకరీ దుకాణాల పై కేసుల నమోదు..

ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ వీర పాండ్యన్ అలాగే లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ వారి ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా విశాఖ నగర పరిధిలోని స్వీట్ షాపులు, బేకరీలలో జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో 20 బృందాలు గా ఏర్పడిన ఫుడ్ సేఫ్టీ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు 40 స్వీట్ షాపులు అలాగే బేకరీలపై విస్తృత తనిఖీలు చేశారు. తనిఖీలలో 39 రకాల ఆహార పదార్థాలను నమూనాలుగా పరీక్షల నిమిత్తం సేకరించి ఎనాలసిస్ నిమిత్తం స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపించారు. పరిశుభ్రత పాటి ంచని స్వీట్ షాపులు అలాగే బేకరీలకు ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం 10 వ్యాపార సంస్థలకు నోటీసులు జారీ చేశారు. ఫుడ్ సేఫ్టీ లేబుల్స్ అతిక్రమించిన ఎక్స్పైరి డేట్ లేని వాటి మీద అలాగే ఎక్స్పైరీ అయిన ముడి సరుకులు అదేవిధంగా షాపుల మీద 16 కేసులను నమోదు చేశారు. ఆహార పదార్థ మూనాలు పరీక్షల అనంతరం ఫుడ్ అనలిస్ట్ రిపోర్టు ఆధారంగా క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలియజేస్తున్నారు. లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ వారుకూడా 27 కేసులు నమోదు చేశారు. ఈ దాడులలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులు అలాగే సహాయ ఆహార నియంత్రణ అధికారులు అదేవిధంగా లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు. ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్. పూర్ణచంద్రరావు తెలిపారు.

### అనుమతులు లేకుండా దుకాణాల ఏర్పాటు ..

జీవీఎంసీ పరిధిలో ఏర్పాటు చేసే హోటళ్లు, టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు సంబంధిత శాఖల నుంచి అనుమతి పొందిన తర్వాతనే ఏర్పాటు చేయాల్సి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వాదాయానికి గండిపడుతోంది. ఇప్పటివరకు ఉన్న టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కూడా చాలావరకు మున్సిపల్ అనుమతులు లేకుండానే కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతోనే వ్యాపారులు ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. విశాఖ పరిధిలో ఏర్పాటు చేసే హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, మిఠాయి దుకాణాలు తప్పకుండా అధికారుల అనుమతితోనే ఏర్పాటు చేయాలి. అయితే నిర్వాహకులు మాత్రం తమను అడిగే వారు ఎవరనే భరోసాతో విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

### శుచి,శుభ్రత కరువే...

బడా,చోటా మోటా వ్యాపారులు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో నాణ్యత మాట దేవుడెరుగు.కనీసం శుచి, శుభ్రతను కూడా పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లు, మిఠాయి దుకాణాలతో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనెలు,కల్తీ ఆహార పదార్థాలను వాడుతూ వినియోగదారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఇటు అధికారులతో పాటు అటు ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే ఉండడంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల, హోటళ్ల నిర్వాహకుల కల్తీకి అడ్డు అదుపు లేకుండా పోతుంది. కల్తీ వంట నూనెలతోపాటు టెస్టింగ్ పౌడర్, తదితర పదార్థాలను కూడా వాడుతూ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు.

### కొరవడిన నిఘా, తనిఖీలు..

హోటళ్లు,రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎప్పటికప్పుడు ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపాలిటీకి చెందిన శానిటేషన్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ ఆహార పదార్థాలతో పాటు శుభ్రత పాటించని హోటళ్ల పై కేసులు నమోదు చేస్తూ జరిమానాలు విధిస్తే నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందుతుండేవని పలువురు భావిస్తున్నారు. అయితే ఇవేమీ అధికారులు పట్టనట్లు వ్యవహరించడం వల్లనే వ్యాపారుల కల్తీకి అడ్డు అదుపు లేకుండా పోతుంది అనే విమర్శలు ఉన్నాయి.

### నిద్ర లేచిన అధికారులు..అడపాదడపా తనిఖీలు..!

జీవీఎంసీ పరిధిలో ఉన్న టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎప్పుడో ఒకసారి చుక్క తెగిపడినట్లుగా లేదా అధికారులకు గుర్తుకు వచ్చినప్పుడు తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారే తప్ప.. వారిపై కేసులు నమోదు చేయడం, భారీ ఎత్తున జరిమానాలు విధించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండా హోటళ్లు ఏర్పాటు చేయరాదని తెలిసినప్పటికీ కొందరు వ్యాపారులు మాత్రం ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో ఏర్పాటు చేసే టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతులు లేకుండా వీటిని ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. హోటళ్లలో శుభ్రత పాటించకుంటే వాటిపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని పలువురు పోతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## గుడివాడ ఆధారాలు చూపించాలి

చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. .ఉర్సా సంస్థకి 99 పైసలకే భూమి కేటాయించినట్లు తగిన ఆధారాలు ఉంటే తీసుకురావాలని, దానిపై చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాలు విసిరారు. ఆగస్టు 9 న రుషికొండ వేదిక గా కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో జరిగిన అభివృద్ధిపై, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులపై చర్చకు సిద్ధమనీ, అలానే గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్ర కి మీరు చేసిన అభివృద్ధి, తీసుకొచ్చిన పెట్టుబడులు, కల్పించిన ఉపాధి, అలానే గ్లోబల్ సమ్మిట్ , ధావోస్ కి వెళ్లిన మీరు తీసుకువచ్చిన పెట్టుబడులు గురించి చర్చ పెడదామని పేర్కొన్నారు. ఈ చర్చ కు వైస్సార్సీపీ నేతలు సిద్దమా అని ప్రశ్నించారు. అమరావతికి సమాంతరంగా విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తుంటే, వైఎస్ఆర్సీపీ నేతలు మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విశాఖకు అనేక సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటం జరుగుతోందని, తద్వారా అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందని పేర్కొన్నారు. పాస్ట్ ఫుడ్ సెంటర్ కి పరిశ్రమకు తేడా తెలియని మంత్రిగా చేసిన అమర్ నాథ్ కూడా పెట్టుబడులు, పరిశ్రమల కోసం మాట్లాడుతుంటే, హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఇకనైనా వైకాపా నేతలు రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వారికి తగిన బుద్ధి చెప్పటం జరుగుతోందని హెచ్చరించారు.





## వరి నాట్లు వేసిన యంత్రం పట్టుకున్న ఎమ్మెల్యే...



**అచ్చుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజక వర్గంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అయినప్పటికీ తన హెూదాను పక్కన పెట్టి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పొలంలోకి దిగారు. బురదలో అడుగులు వేస్తూ, స్వయంగా తన . వ్యవసాయ కూలీలతో ఉబాల్లో పాలు పంచుకున్నారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆయన ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రామారాయుడుపాలెంలో వద్ద గ్రామంలోఈ అరుదైన సంఘటన శనివారం జరిగింది. మోకాళ్ల వరకు కూరుకుపోయే దమ్ము మడిలో ఎమ్మెల్యే రైతు చేయి పట్టుకొని అడుగుతీసి అడుగు వేస్తూ, వారి కష్టాలను తెలుసుకుంటూ స్వయంగా వరినాట్లను వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఒక ఎకరం పొలంలో నాట్లు వేయడానికి ఎంత సమయం పడుతుంది, ఎంత మంది పని చేస్తారు, రోజుకు ఎంత సంపాదిస్తారు... తదితర విషయాలను ఎమ్మెల్యే ఆరా తీశారు.. రాష్ట్ర రోడ్లు అభివృద్ధి చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, అధికారులు కూటం నాయకులు రైతులు.తదిరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి సుపరిపాలన

- మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి
- దేవరాపల్లిలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం
- నియోజకవర్గ పరిధిలో 45 వేల 355 మంది రైతులకు పెట్టుబడి సాయం
- 30 కోట్ల 25 లక్షల నిధులు విడుదల





**దేవరాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం ఆవరణలో శనివారం నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిణి ఎల్. వై కాంతమ్మ అధ్యక్షతన జరిగింది. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో 45 వేల 355 మంది రైతులకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ద్వారా 30 కోట్ల 25 లక్షలు రైతు ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని అన్నారు. వచ్చే ఏడాది మార్చిలోగా ప్రతి రైతుకు 20వేల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. దీంతో పాటు 10 సెంట్లు నుంచి కూడా కౌలు రైతులకు ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. రైతులందరికీ రైతుపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందిస్తున్నామని ఈ ఏడాది యాంత్రికరణ పనిముట్లు పై రైతులకు రెండు కోట్ల 25 లక్షలు రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. రైతు సుభిక్షంగా ఉండాలంటే జలాశయాలు అభివృద్ధి చెందాలని, అందుచేత నియోజకవర్గంలో ఉన్న జలాశయాలన్నిటికీ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. రైతులంతా సేంద్రీయ వ్యవసాయం పై మొగ్గు చూపాలని దీనివలన రైతు లాభసాటి పొందుతాడని అన్నారు. నియోజకవర్గంలో మొదటి విడత అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు మంజూరైన నిధుల చెక్కు నమూనాను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, జనసేన, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, ఆవుగడ్డ నాయుడమ్మ, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణ మూర్తి, కె. కోటపాడు, చీడికాడ, మాడుగుల మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ నాయకులు, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులు, వితంతువులకు పింఛన్లతో

# భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

### జీవిత భాగస్వామ్య పింఛన్లు పంపిణీ చేసిన స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్ల రూపంలో ఆర్థిక భద్రత కల్పించేందుకు కట్టుబడి ఉందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శనివారం నర్సీపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జీవిత భాగస్వామ్య పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల పింఛన్ల సంఖ్య సుమారుగా 64 లక్షలకు చేరిందని, వీటి కోసం ప్రభుత్వం ప్రతి నెలా సుమారుగా రూ.2,750 కోట్లు, సంవత్సరానికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తోంది,” అని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో ఈ స్థాయి వ్యయం దేశంలో మరెక్కడా లేదని, ఇది ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని చెప్పారు. “అనకాపల్లి జిల్లాలోనే ప్రస్తుతం 2.60 లక్షల పింఛన్లు పంపిణీ అవుతున్నాయి. వీటి కోసం నెలవారీగా రూ.110 కోట్లు ఖర్చవుతున్నాయి, అని స్పీకర్ తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని 41,882 లబ్ధిదారులకు పింఛన్ల రూపంలో ప్రతి నెలా రూ.18 కోట్లు మంజూరవుతున్నాయి,” అని వివరించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రూ.43 కోట్లతో 1,08,000 భాగస్వామ్య పింఛన్లను మంజూరు చేసిందని చెప్పారు. “ఈ క్రమంలో నర్సీపట్నం నియోజకవర్గానికి 753 పింఛన్లు మంజూరయ్యాయి. వాటి ద్వారా రూ.30 లక్షలను పంపిణీ చేస్తున్నామని ఆయన స్పష్టంచేశారు. ఈ కొత్త పింఛన్లు గొలుగొండ మండలంలో 161 మాకవరపాలెం మండలంలో 178, నర్సీపట్నం మండలంలో 113, నర్సీపట్నం మున్సిపాలిటీలో 98, నాతవరం మండలంలో 203 క్రొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర , తాసిల్దార్ ఎల్ రామారావు, జడ్పిటిసి సుకల రమణమ్మ. వేములపూడి పిఎసిఎస్ అధ్యక్షులు బోలెం రాంప్రసాద్ . మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగ స్వామి. ఎంపీడీవో ఉషశ్రీ . ఏవో రమణబాబు వార్డు కౌన్సిలర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ప్రారంభం



### పంచకర్ల రమేష్ బాబు ఎంపీడీవో ఆఫీస్ నందు ప్రారంభం

**సబ్బవరం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో ఎంపీడీవో ఆఫీస్ నందు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభోత్సవం చేసిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం హామీలోని ఐదు పథకాలను ఇంచుమించు పూర్తి చేశామని, ఇక ఒకే ఒక్క హామీ నెరవేరాల్సి ఉందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. అన్నదాతను సుఖీభవ అని ఆశీర్వదిస్తేనే ఈ ప్రపంచానికి తిండి దొరుకుతుందని ఆయన అన్నారు. దేశాన్ని పరిపాలించే ప్రధానమంత్రి దగ్గర నుండి రాష్ట్రంలోని ముఖ్యమంత్రుల వరకు పేదవాడికి లబ్ధి చేకూరాలని చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం పేదలు రైతులు ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని గుర్తు చేశారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రతి పథకం అందాలని రాజకీయాలు ఎన్నికల అనంతరం మరిచిపోయి నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి తనవాడిగా భావించి రాజకీయం చేయడమే తనకు తెలుసు అన్నారు. పెందుర్తి నియోజకవర్గం లోని మొత్తం మూడు మండలాల్లో రైతులు 18,590 మందికి మొదటి విడతగా 13 కోట్ల 72 లక్షలు అదేవిధంగా రెండవ విడత మూడవ విడత కలుపుకొని మొత్తం పెందుర్తి నియోజకవర్గం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి రమామణి, మండల రెవెన్యూ అధికారి చిన్నికృష్ణ, ఇన్చార్జ్ ఎంపీడీవో శివ, సబ్బవరం అగ్రికల్చర్ ఆఫీసర్ పి.సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సరగడం ఝాన్సీరాము, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇందలి రమణ, మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, ఎంపీటీసీ సింగంపల్లి శ్రీనివాసరావు, తవ్వవానిపాలెం సర్పంచ్ బోకం సోము నాయుడు, అసకపల్లి సర్పంచ్ కర్రీ నరసింగరావు, బంతి కోళ్ల పద్మ, తాటిపాముల శేఖర్, జెట్టి ప్రసాద్, పల్లి మంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి మంచి రోజులు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా ఇన్చార్జి మంత్రి వంగలపూడి అనిత




**విజయనగరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే రైతాంగాని మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర హెూంశాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. గజపతినగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ విడుదల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెడుతూ, సూపర్ సిక్స్ లో భాగంగా ఈరోజు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ ను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. విత్తనం నాటిన దగ్గరనుంచి పంట కోసి ఇంటికి చేర్చేవరకు రైతుకు అన్ని విధాలా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నామన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో రైతన్నకు అన్నివిధాలా భరోసా అందుతోందని చెప్పారు. రైతులకు ఆధునిక పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, డ్రోన్ల ద్వారా సాగుకు సహకారాన్ని ఇస్తున్నామని తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయాన్ని పెంచేందుకు ముందుకు రావాలని కోరారు. రీ సర్వేలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక సెల్ ను, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు.మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారురాజు మాట్లాడుతూ, రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకంలో భాగంగా జిల్లాలోని 2,27,700 మంది రైతులకు రూ. 152.45 కోట్లను పెట్టుబడి సాయం కింద రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, సాంకేతిక కారణాలతో ఎవరికైనా అందకపోతే, గ్రామంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. తల్లికి వందనం పథకం కింద కొంతమంది తల్లులకు సాంకేతిక కారణాలతో డబ్బులు పడలేదని, రెండు వారాల్లో ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని అన్నారు. వారికి కూడా ఖాతాల్లో డబ్బులు పడతాయని చెప్పారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖాధికారి విటి రామారావు, గజపతినగరం మార్కెట్ కమిటీ చైర్మన్ పి వి గోపాలరాజు, కూటమి పార్టీల నాయకులు కొండపల్లి కొండలరావు, రెడ్డి పావని, మర్రాపు సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఏడి రవికిరణ్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ ఎన్ వెంకటేష్, ప్రత్యేక ఉప కలెక్టర్ ప్రమీల గాంధీ, ఆర్డిఓ మోహన్ రావు, పలువురు జిల్లా మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతిథులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌తో వ్యర్థాల తొలగింపు



**భోగాపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** సమస్య ఉందంటే స్పందించి తక్షణ పరిష్కార మార్గం చూపించే వాడే నిజమైన నాయకుడు. భోగాపురం మండలం రెడ్డికంచేరు గ్రామానికి ఆనుకొని కొందరు దుకాణదారులు వ్యర్థాలను పారవేయడంతో అవి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ప్రధానంగా మాంసపు దుకాణదారులు ఈ చర్యలకు పాల్పడడంతో గ్రామస్తులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ బైరెడ్డి రమణ గ్రామ కార్య దర్శితో కలసి దుకాణదారులకు హెచ్చరికలు పంపించారు. ఈ ప్రాంతానికి ఆనుకొని విమానాశ్రయం నిర్మాణం జరుగుతుండడంతో జన సంచారం ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే దుకాణాలు సైతం గ్రామానికి ఆనుకొని ఉండడంతో ఈ సమస్య ఎక్కువగా వస్తుందని కార్యదర్శి తెలిపారు. మరో సారి ఇలా జరగకుండా ఉండాలని సర్పంచ్ రమణ జెసిబి ట్రాక్టర్ సాయం తో వాటిని తొలగించడంపై గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేశారు.




# వరి నాట్లు వేసిన మంత్రి అనిత



**విజయనగరం, ఆగస్ట్ 2 , మేజర్ న్యూస్:** రాష్ట్రానికి ఆమె హెూం మంత్రి. జిల్లాకు ఇన్చార్జి మంత్రి కూడా. అయినప్పటికీ తన హెూదాను పక్కన పెట్టి రైతులతో ముచ్చటించేందుకు పొలంలోకి దిగారు. స్వయంగా తన చేతితో వరి నాట్లు నాటారు. వ్యవసాయ కూలీలతో ఉబాల్లో పాలు పంచుకున్నారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. రాష్ట్ర హెూమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత గజపతినగరం మండలం బంగారమ్మ పేట వద్ద దమ్ము మడిలో దిగి స్వయంగా వరినాట్లను వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఒక ఎకరం పొలంలో నాట్లు వేయడానికి ఎంత సమయం పడుతుంది, ఎంత మంది పని చేస్తారు, రోజుకు ఎంత కూలీ సంపాదిస్తారు... తదితర విషయాలను మంత్రి ఆరా తీశారు.

# జిల్లాలో కొత్తగా 122 పోలింగ్ కేంద్రాలు

## జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి



**విజయనగరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌లో భాగంగా జిల్లాలో కొత్తగా 122 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించామని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి చెప్పారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలని రాజకీయ పార్టీలను కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో శనివారం సమావేశం జరిగింది. డిఆర్ఓ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, గతంలో రాజకీయ పార్టీలు సూచించిన విధంగా కొత్తగా 122 పోలింగ్ కేంద్రాలతోపాటు, శిధిలావస్థలో ఉన్న భవనాలకు బదులుగా స్థానాల మార్పుకోసం 23, పేర్ల మార్పుకోసం 51 పోలింగ్ కేంద్రాల జాబితాలను రూపొందించడం జరిగిందని తెలిపారు. దీనిపై ఏమైనా అభ్యంతరాలు, చేర్పులు, మార్పులు ఉంటే తెలియజేస్తే, వాటి ప్రకారం తుది జాబితాను రూపొందించడం జరుగుతుందని చెప్పారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తరువాత జిల్లాలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 1847 నుంచి 1969కు పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బిఎల్ఏల నియామకానికి పార్టీలన్నీ సహకరించాలని, జాబితాలను పంపించాలని కోరారు. ఇఆర్ఓలు, ఏఈఆర్ఓలు కూడా దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే ఇటీవల బదిలీలు జరిగిన నేపథ్యంలో బిఎల్ఓల జాబితాలను, వారి ఫోన్ నెంబర్లను అప్‌డేట్ చేయాలని చెప్పారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి ఒక బిఎల్ఓను, పది కేంద్రాలకు ఒక సూపర్ వైజర్‌ను నియమించడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ఈ సమావేశంలో ఈఆర్ఓలు ప్రమీలా గాంధి, కళావతి, ఆశయ్య, నూకరాజు, ఏఈఆర్ఓలు, ఎన్నికల డిటిలు, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ భాస్కర్రావు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు కుటుంబరావు, బండారు ఆనంద్, సోములు, ఎస్.శ్రీనివాసరావు, సిహెచ్ అప్పారావు, ఆర్.సతీష్ పాల్గొన్నారు.

# అర్హులైన మహిళా రుణాలు ఇవ్వాలి

## మహిళా పెట్టుబడిదారులకు రుణసాయాన్ని పెంచాలి

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయనగరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ వార్షిక ఋణ ప్రణాళిక ద్వారా నమోదు చేసుకున్న విధముగా అవసరమైన రుణాలను సరైన సమయంలో ఇవ్వాలని, రుణాలు మంజూరు చేసేటప్పుడు ఆ సంఘమునకు ఉన్నగుర్తింపు, అర్హతకు పరిశీలించి తగిన విధంగా రుణాలు మంజూరుచేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం రుణ ప్రణాళిక, మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ఋణాల మంజూరుపై విజయనగరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ అధ్యక్షతన విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల బ్యాంకర్లతో సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ఋణమొత్తం రెండు లక్షలు దాటినట్లైతే వారికి అవసరమైన ఋణాలు ముద్ర, పియంఈజిపి, పి యం ఎఫ్ యం ఈ లేదా ఇతర స్కీమ్ లద్వారా వారికి కావలసిన రుణాలు పొందే విధంగా బ్యాంక్ మేనేజర్లు ఎస్ హెచ్ జి సభ్యులకు సహకరించాలని కోరారు. మహిళల ఆద్వర్యంలో వ్యాపారాల కోసం ఋణాలు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి రెండు శాతం ఇంటర్ సబ్ వెన్షన్ కూడా వర్తిస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మహిళా పెట్టుబడులను ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు నిర్వహించే వ్యాపారాల కోసం ఋణాలు తీసుకొని వ్యాపారాలు పెట్టుకొనే వారు సి జి టి యం యస్ ఈ స్కీమ్ క్రింద గ్యారంటీ పీజు చెల్లిస్తే ఆ రుణ మొత్తం సెక్యూర్ చేయబడుతుందని మంత్రి తెలియజేశారు. విశ్వాస్ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందేవిధంగా బ్యాంకర్స్ సహకరించాలని, యస్ హెచ్ జి సభ్యుల కుల, ఆదాయ వివరాలను గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు బ్యాంక్ లకు ఇవ్వాలని కోరారు. అన్ని బ్యాంక్ ల వారు డిజిటల్ యంసిపి ద్వారా వచ్చిన ఋణ ప్రతిపాధనలు మాత్రమే అంగీకరించాలని, సంఘ సభ్యులకు అవసరమైన ఋణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. స్త్రీనిధి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు రుణాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంచడం కోసం బ్యాంకర్లు సహకరించాలని విన్నవించారు. సమావేశంలో జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్ కె శ్రీనివాస్, పార్వతిపురం మన్యం జిల్లా పిడి సుధారాణి, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలో పనిచేసే డిపియంలు, ఏపియంలు , పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం: కొల్లి



**బాడంగి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** వి కె యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ (యు ఎస్ ఎ) మరియు క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా గత మూడు సంవత్సరాలుగా తల్లిదండ్రులు లేని విద్యార్థుల విద్యా అవసరాల కోసం సేవలందిస్తున్నాయి. ఇప్పటి వరకు 650 మంది విద్యార్థులకు సైకిళ్లు, 50 మందికి స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలోనూ, ఇద్దరు లేదా తండ్రి లేని 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు ప్రతినెల ఒక నిర్ధిష్ట మొత్తంలో స్కాలర్‌షిప్అందించనున్నారు అని స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీని కోసం అర్హతలువిద్యార్థినికి తండ్రి లేదా తల్లిదండ్రులు ఇద్దరూ లేనివారై ఉండాలి.గత విద్యా సంవత్సరంలో కనీసం 85% మార్కులు సాధించి ఉండాలి.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు మాత్రమే తదితర అర్హత కలిగిన విద్యార్థినులు మీ పాఠశాల హెచ్‌ఎం ద్వారా దరఖాస్తు ఫామ్‌ను పూర్తి చేయాలనిఈనెల 10వ తేదీచివరి తేదీ అని ఆయన తెలిపారుఅదనపు సమాచారం కోసం కొల్లి ఈశ్వరరావు,స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్), జడ్పీహెచ్ బాడంగి, విజయనగరం జిల్లా ఫోన్ నెంబర్ 94413 06012 కు సంప్రదించాలని ఆయన తెలిపారు.




## ఆక్రమణలు, అక్రమ కట్టడాలపై స్పందించిన జనసేన..

### - పంచాయితీ అధికారుల స్పందించాలి

### :జనసేన ఇన్చార్జి ప్రవీణ్ కుమార్..



**నరసన్నపేట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఆక్రమణలు అక్రమ కట్టడాలపై జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ప్రభుత్వ స్థలాలను ధారా దత్తం చేసే ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలని రాజకీయ ప్రారబ్దల కోసం భావితరాలకు భరోసా ఇచ్చే ప్రభుత్వ స్థలాలను కొంతమంది వ్యక్తుల చేతిలోకి తీసుకెళ్లడం ఏ రాజకీయ పార్టీకి భావ్యం కాదని, ప్రభుత్వ భూములు స్థలాలు ఆక్రమణలకు జనసేన పార్టీ సంపూర్ణంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ప్రభుత్వ ఆస్తులను, చెరువులను, పోరం పోగు భూములను అన్యాక్రాంతమయ్యాయని పోరాటం చేసిన కూటమి పక్షాలు నేడు వాటికి సహకరించడం భావ్యం కాదని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు ఆక్రమణలపై వెనుకడుగు వేయడం, విధి నిర్వహణలో అలసత్వం గానే భావించాలని, ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించకపోతే రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు చేస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పట్టణంలో నిర్మిస్తున్న నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు..

## సంక్షేమంపై చర్చకు సిద్ధమా!

### మంత్రి అచ్చెన్నకు తిలక్ సవాల్




**టెక్కలి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం 40 ఏళ్ల పాలనలో, వైకాపా ఐదేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలపై బహిరంగ చర్చకు రావాలని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడికి వైకాపా నియోజకవర్గ ఇన్ఛార్జ్ పేరాడ తిలక్ సవాల్ విసిరారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. అచ్చెన్నాయుడు చర్చకు అంగీకరిస్తే, తామే వేదిక ఏర్పాటు చేస్తామన్నారు. తమ ప్రభుత్వం నవ రత్నాలు పథకాలు ఎలా ఇచ్చామో వివరిస్తామన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు ఇచ్చామని, అన్ని వ్యవస్థలను బలోపేతం చేశామన్నారు. జగన్ కంటే ఎక్కువ పథకాలు ఇస్తామని, చేతి వృత్తిదారులకు ఆదరణ పథకాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఏం చేయలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు, 143 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసిన కూటమి నాయకులే ఆలీబాబా 40 దొంగలని అన్నారు. జగన్ బటన్ నొక్కుతున్నారని ఎద్దేవా చేసిన కూటమి నేతలు బటన్ ఎందుకు నొక్కలేక పోతున్నారన్నారు.వైకాపా ప్రభుత్వంలో 53 లక్షల మందికి రైతు భరోసా ఇచ్చామని, కూటమి ప్రభుత్వంలో సాంకేతిక కారణాలు చూపించి సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన ఖర్చుకు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఆడబిడ్డ నిధి పథకం ఇవ్వాలంటే ఆంధ్రా అమ్మాలని చెప్పడానికి సిగ్గు లేదా అన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి సొంత నియోజకవర్గంలో శివారు ప్రాంతాలకు సాగునీరు ఇచ్చుకోలేని దుస్థితి నెలకొందన్నారు. నందిగాం మండలంలో గత ప్రభుత్వంలో ఇచ్చిన విత్తనోత్పత్తి కేంద్రాన్ని పూర్తి చేయలేక బిల్లులు ఆపేస్తున్నారన్నారు. టెక్కలిని జిల్లా కేంద్రం చేస్తామన్నా హామీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. సొంత సామాజికవర్గం ఆర్డీఓతో తప్పులు చేయిస్తున్నారని విమర్శించారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

### గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్



**పలాస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాలు ఎక్కువ అవుతున్నాయని వాటిని తగ్గించుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణీకరణలో భాగంగా కాశీబుగ్గ పాత బస్టాండ్,ఎండిఓ ఆఫీస్,పాత జాతీయ రహదారి,పెట్రోల్ బంక్ మరియు వివిధ వార్డుల్లో ప్లాస్టిక్ వినియోగం బాగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగించిన ప్లాస్టిక్ విచ్చలవిడిగా రోడ్ల పైన వేస్తూ ఉన్నారని,దీని వలన జల,వాయు కాలుష్యంతో పరిసరాలు అపరిశుభ్రముగా తయారవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ సంచుల లో గల వ్యర్థాలు తిని పశువులు అనారోగ్యానికి గురి అవుతున్నాయని దీనిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం అనేది నిత్యజీవితంలో ఒక భాగం అయిపోయిందని,ప్రజలు,యువత, వివిధ స్వచ్ఛంద సంస్థలు వీటి వినియోగం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలందరూ భాగస్వాములై గ్రీన్ పలాసగా ..క్లీన్ పలాసగా.. తమ వంతు సాయం అందించాలని కోరారు.ప్లాస్టిక్ వినియోగంపై టాస్క్ ఫోర్స్ టీం తయారు చేయడమైందని,నిబంధనలను అధిగమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో గ్రీన్ ఆర్మీ ఉపాధ్యక్షులు పొట్నూరు శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు మోస హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐడిబిపి హవల్దార్ ఆత్మహత్య..?



**పలాస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పద్మనాభపురం శివాజీ నగర్ కాలనీకి చెందిన ఐడిబిపి హవల్దార్ బద్రి ఈశ్వరరావు(36) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య రీత్యా జూన్ 11న సెలవుపై స్వగ్రామం పద్మనాభపురం వచ్చిన ఈశ్వరరావు గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. చికిత్స పొందుతున్నప్పటికీ కడుపునొప్పి తగ్గకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.ఈశ్వరరావు తన భార్య బద్రి బాల సరస్వతి, ఇద్దరు చిన్నారులతో బావమరిది ఇంట్లో కలిసి ఉంటున్నాడు. ఈశ్వరరావుకు కడుపు నొప్పి ఎక్కువ కావడంతో కుటుంబీకులకు కూడా తెలిపాడు. భార్య సరస్వతి తన అన్న వదినలతో కలిసి కూలి పనులకు వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## సహాయానికి సాక్ష్యం. ఏ. పి. వి

### - అందరికీ సహాయపడే గుణం ఆయన సొంతం..

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి...

### - మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్..





**నరసన్నపేట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఒక వ్యక్తికీ సహాయం చేయాలాంటి ముందుండే వ్యక్తి ఆనంత పట్నాయికుని వెంకట రమణ మూర్తి అని ఎమ్ ఎల్ ఏ బగ్గురమణమూర్తి అన్నారు. శనివారం నరసన్నపేట ఒక కల్యాణమండపం లో జరిగిన పదవీ విరమణ అభినందన సభలో ఆయన ప్రసింగించారు. తనతో 30 సంవత్సరాలనుండి పరిచయం ఉన్న రమణమూర్తి లో సహాయపడే గుణం గమనించానని అన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, విధినిర్వహణలో ఉన్నంతధికారుల ప్రశంసలు పొందటంలో, సహాయపడటంలో స్నేహితుల ప్రశంసులు పొందుతూ మంచి మనసున్న వ్యక్తిగా గుర్తింపు పొందాదని అన్నారు. ఈ సందర్బంగా నరసన్నపేట ప్రభుత్వాసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫిసర్ ఏ పి వి. రమణమూర్తి, ఆయన సతీమణి ఉపాధ్యాయిని శ్రీమతి మంగాదేవి లకు కృష్ణదాసు, బగ్గు రమణమూర్తి లు దుస్సాలువతో ఘన సన్మానం చేశారు. ఇదేవిధంగా సభ నిర్వహించిన డి. సి. హెచ్. ఎస్. ఎన్. కళ్యాణబాబు, నరసన్నపేట సూపరింటెండెంట్ ఎస్. శ్రీను బాబు లతో పాటు, బంధువులు, స్నేహితులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వాఆసుపత్రి సిబ్బంది, కులసంఘాలు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు ఘనంగా సత్కరించి రమణమూర్తి సేవలు గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి ఆరంగి మురలీధర్ టీడీపీ నాయకులు జామి వెంకట్రావు, న్యాయ వాది గోందూసత్యన్నారాయణ, సదాశివుని రాంబాబు, సదాశివుని క్రిష్ణ, గోలివి మోహన్, సదాశివుని కృష్ణభగవాన్ తదితరులు తో పాటు కుటుంబ సభ్యులు బెహరా పూర్ణ చందరరావు,జయకృష్ణ, గొడబ రాజేశ్వరరావు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

### స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి

### - మంత్రి వర్యులకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్**: శనివారం ఉదయం ఎచ్చెర్ల నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) నివాసాన్ని రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మంత్రి ని ఆత్మీయంగా, గౌరవపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు ఆవశ్యకత ను మంత్రి కి వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యావంతులైన పురుషులు మరియు మహిళలు అనేక మంది నిరుద్యోగులుగా ఉన్నారని ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు. ఈ సమస్యను తీవ్రమైన అంశంగా పరిగణించి, విద్యార్థి యువత భవిష్యత్‌కు మద్దతు అందించాలని మంత్రి వర్యులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## చంద్రబాబు సింగపూర్ పర్యటన

సంబంధాలున్నాయని నారా లోకేష్ నిన్న చెప్పిన మాటలనే మేం ఎప్పటి నుంచో చెబుతున్నాం. సీఎంగా ఇప్పటి వరకు చంద్రబాబు సింగపూర్‌కి 58 సార్లు వెళ్లాడు. మేం చెప్పేమాటలు నిజాలేనని ఇప్పుడు మంత్రి నారా లోకేష్ కూడా నిర్ధారించినట్టేగా? అని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక సింగపూర్ పిచ్చి మరింత ముదిరిపోయింది. అమరావతి రాజధాని నిర్మాణంలో కేపిటల్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ను సింగపూర్ కన్సార్సియంకి అప్పగించి రూపాయి పెట్టుబడి పెట్టకుండానే 58 శాతం వాటాలిచ్చాడు. కానీ రూ.12 వేల కోట్లు నిధులు సమాకూర్చే రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం కేవలం 42 శాతం వాటాలు మాత్రమే దక్కేలా ఒప్పందాలు చేసుకున్నాడు. టర్నోవర్‌లో సింగపూర్ కంపెనీకి 91.50 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి కేవలం 8.50 శాతం వాటా అమర్నాథ్ ఆరోపించారు. ఇంతకన్నా మోసం ఇంకెక్కడైనా ఉంటుందా? దీనిపై చర్చకు చంద్రబాబు, లోకేష్ సిద్ధమా? అని అమర్నాథ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో తుది నిర్మాణ దశలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం పోర్టులు, అదానీ డేటా సెంటర్ ఏర్పాటు అన్నీ కూడా వైయస్సార్‌సీపీ హయాంలోనే ప్రారంభమైన మాట వాస్తవమా కాదా? రామాయపట్నం 90 శాతం, మూలపేట 70 శాతం, మచిలీపట్నం 50 శాతం పనులు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశాం. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ కంపెనీ రావడానికి కారణం కూడా వైయస్ జగన్ దావోస్‌లో చేసిన చర్చల ఫలితమే.. ఇవన్నీ వైయస్సార్‌సీపీ హయాంలోనే రాష్ట్రంలో ఏర్పాటైనవే. వాటిని మీ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. గడిచిన 30 ఏళ్లలో 15 ఏళ్లపాటు రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే ఏరోజైనా రాష్ట్రం బాగోగులు పట్టించుకున్నారా? అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య , పార్టీ కార్యాలయం పర్యవేక్షులు రవి రెడ్డి, పార్టీ ముఖ్య నాయుకులు గండి రవి , వీసం రామ కృష్ణ , దొడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి రావాలి

మద్దతు ఇస్తున్నాయని వ్యాఖ్యానించార. బిజెపి ప్రభుత్వం సోషలిస్టులను వ్యతిరేకిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు తలుచుకుంటే ప్రైవేటీకరణ ఇప్పటికిప్పుడు ఆగుతుందని ఉండవల్లి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో విశాఖ ఉక్కు పోరాట కమిటీ కన్వీనర్ కు రాసిన లేఖలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నాయకత్వంలో వామపక్ష పార్టీలన్నిటిని కలుపుకొనికేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారని ఈ రోజున ఆ అవకాశం చంద్రబాబునాయుడుకే ,చంద్రబాబు నాయుడు ఇతర పార్టీలన్నిటినీ కలుపుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని టిడిపి, జనసేన పై ఆధారపడి ఉందని దీనిని ఆయుధంగా చేసుకొని పోరాటం చేస్తే ఉక్కు ప్రైవేటుగా ఆగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మోడీని ఎదిరించే నిలవగలిగే శక్తి కేవలం చంద్రబాబునాయుడు మాత్రమే ఉందని అరుణ్ కుమార్ అన్నారు. అదేవిధంగా భారతదేశానికి మిశ్రమ ఆర్థిక వ్యవస్థ తోనే మేలు జరుగుతుందని స్టీల్ ప్లాంట్ ను నమ్మితే ఎంత నష్టమో ఇక్కడ ప్రజలందరికీ తెలుసునని ఆయన అన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సి హెచ్ నర్సింగ రావు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా ఉక్కు మంత్రి శ్రీనివాస్ వర్మ సెయిల్ లో స్టీల్ ప్లాంట్ విలీనం అనే అంశంతో పరిగణలో లేదని అనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆనాడు విలీనానికి అనుకూలంగా ఆయన సంతకం చేశారని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేవలం సెయిల్ లో విలీనం లేదా సొంత గనులు కల్పించడం మాత్రమే పరిష్కార మార్గాలని అన్నారు. అదేవిధంగా 11,440 కోట్ల ప్యాకేజీ చాలా చిన్నదని ఇది శాశ్వత పరిష్కారం కాదు అన్నారు. అంతేకాకుండా పార్లమెంట్లో ఎవరు ఎన్నిసార్లు ప్రశ్నించిన 2021 లో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని సమాధానం చెబుతున్నారని సెయిల్ చైర్మన్ సైతం సెయిల్ లో స్టీల్ ప్లాంట్ విలీనంకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే స్పష్టం చేశారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో ఐదు వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేటు సంస్థకు రూ.3500 కోట్లు రుణమాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు మాత్రం మొండి చేయి చూపిస్తుందని ఆయన అన్నారు. ప్రైవేటీకరణ పై వెనక్కు తగ్గకుంటే రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమానికి వెళ్తామని ఆయన స్పష్టం చేశారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, లీడర్ పత్రికా సంపాదకుడు రమణ మూర్తి మాట్లాడగా జే.అయోధ్యరం యు.రామస్వామి, ఎం.రామభద్రరావు, పరందామయ్య, శ్రీనివాస్, జయ, శ్రీనివాసరాజు, వి వి కే రాజు జ్యోతిఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వన్‌టౌన్‌లో కుల సంఘం ముసుగులో దందా..

- కుల సంఘం కంటే స్వలాభానికే నాయకులు ప్రాధాన్యత..
- సంఘం పేరుచెప్పి భయట దందాలు..
- సంఘం నేతల నిర్వాకంపై వెల్లువెత్తుతున్న విమర్శలు..
- లోన్లు ఇప్పిస్తామంటూ కులసంఘ నేతలు పైసా వసూళ్ళు..
- కుల సంఘానికి ఉపయోగపడే అంశాలకు దూరం..
- కుల సంఘ సమస్యలపై కానరాని పోరాటం..

(విశాఖపట్నం / మేజర్ న్యూస్)

విశాఖ పాతనగరంలోని ఒక కుల సంఘం నేతల తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తుంది.. చెట్టుపేరు చెపుకుని కాయలు అమ్ముకున్నట్టు కులసంఘం పేరు చెప్పుకుని కొంతమంది పబ్బం గడుపుకుంటున్నారు.. దీనికి తోడు కులసంఘానికి రాజకీయ రంగు పులమడంతో వారు ఆడింది ఆటగా.. పాడింది పాటగా మారింది.. మరోవైపు తమ బలం, బలగం గా తమ కులస్తులను చూపిస్తూ భయట దందాలు, సెటిల్‌మెంట్స్ చేస్తున్నారు. ఆ కులంలో ఎన్నో సమస్యలు తాండవిస్తుంటే ఆ సమస్యలపై మీడియా ముందు మాట్లాడటానికి కూడా తీరికలేకుండా కుల సంఘ నేతలు ఉన్నారు.. అంతేకాదు కులం పేరుతో లోన్లు ఇస్తామంటూ సదరు సంఘ నాయకులు డబ్బులు దండుకోవడం వివాదస్పదమవుతుంది. కుల సంఘంలో ప్రధాన కార్యదర్శిగా వ్యవహారించే వ్యక్తి దండుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గతంలో ఆ కులస్థులు కొంతమంది ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకుల నుంచి లోన్లు అందుకున్నారు. ఆయా లోన్లు పొందిన వారి ద్వారా తమ పబ్బం గడుపుకోవడానికి అప్పటిలో కుల సంఘ నాయకులు రంగంలోకి దిగారు. బ్యాంక్ అధికారులకు లంచాల పేరుతో లోన్లు పొందినవారి నుంచి అందినకాడికి దోచేశారు.. మరి కొంతమంది నుంచి 20 వేల రూపాయలు వసూళు చేశారు. లోను అందుకున్న లబ్దిదారులు తమకు లోను వచ్చింది కాబట్టి కుల నాయకుడు అడిగినంతా ముట్టచెప్పారు.

అయితే అప్పుడే ప్రధాన కార్యదర్శిగా ఉన్న కులనాయకుని బుర్రలో కొత్త ఆలోచనలు పుట్టుకోచ్చాయి.. వచ్చిన ఆలోచనలను వెంటనే అమలు చేశాడు. తన కులస్తులను వేరువేరుగా (ఒకరికి తెలియకుండా ఒకిరితో) మాట్లాడటం మొదలుపెట్టాడు.. అన్ని తెలిసిన మేధావిలా శ్రీరంగనీతులు చెప్పే సదరు సంఘ నాయకుడు అమాయకులైన తన కులస్థులను తన మాటల గారడీతో బుట్టలో వేసుకున్నాడు. త్వరలోనే లోన్లు ఇప్పిస్తానని వారందరినీ నమ్మంచాడు. ఒకొక్కరి నుంచి పది నుంచి 20 వేలు వసూలు చేశాడు. అంతేకాదు నీకు తెలిసివారు, బందువులు , స్నేహితులకు చెప్పు , వారికి కూడా లోన్లు ఇప్పిస్తానంటూ అందినకాడికి దోచేశాడు.. నెలులు, సంవత్సరాలు గడుస్తున్నా.. లోన్లు రాకపోవడంతో సదరు నాయకుని చుట్టూ డబ్బులు ఇచ్చిన వారు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.. అయితే సదరు నాయకుడు అధికార పార్టీలో ఉండటం, ప్రజా ప్రతినిధులు అండదండలు ఉండటంతో పాపం డబ్బులు ఇచ్చిన వారు గట్టిగా నిలదీసి అడగలేకపోతున్నారు. సదరు నాయకుడు పలువురు ప్రజా ప్రతినిధుల పుట్టిన రోజులకు, పెళ్ళి రోజులకు ఎక్కడ లేని హడావడి చేస్తూ .. తనకు ఉన్న మిడిమిడి పాండిత్యంతో కథలు కాకరకాయలు చెపుతూ వారి వద్ద కాలక్షేపం చేస్తుంటాడు.

అంతేకాదు ప్రముఖులతో తీసుకున్న పోటోలు, వీడియోలు చూపిస్తూ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు నా చేతిలోనే ఉన్నారంటూ బయట కవరింగ్ ఇస్తుంటాడు. తన పలుకుబడితో లోన్లు త్వరలో వచ్చేస్తాయంటూ బాధితులకు మాయమాటలు చెబుతూ మభ్యపెడుతున్నాడు.. లోన్లు రాక, ఆయన చుట్టూ తిరగలేక డబ్బులు చెల్లించిన వారు ఏమైనా మాట్లాడితే.. వాడికున్న అతి తెలివితేటలు చూపిస్తున్నాడు. ఎదుటి వారు చెప్పింది వినడానికి కూడా తనకు తీరకలేదంటూ అక్కడి నుంచి తాను నెమ్మదిగా జారుకోవడమో.. లేదా వచ్చిన వారికి తరువాత మాట్లాడదామని చెప్పి పంపించడమో గత కొంతకాలంగా జరుగుతున్న తంతు..

గత కొన్ని రోజులుగా ఈ విషయం ముదిరిపాకాన పడింది. ఎంతోకొంత పలుబడి ఉన్నవారు కూడా సదరు నాయకుడి బాధితులుగా మారారు. దీంతోవారు కొద్ది రోజుల క్రితం సాహసం చేసి ఎదురుతిరిగారు. డబ్బులు తిరికి ఇవ్వకుటే తాము పోలీసులకు పిర్యాదు చెస్తామని హెచ్చరించారు. అయితే సామ దాన భేద దండోపాయలు తెలిసిన ఆ కుల సంఘ నాయకుడు తన తెలివికి పదును పెట్టాడు. లోన్లునిమిత్తం ఖర్చులు చాలా అయ్యాయని, కొంతమంది బ్యాంకు ఉద్యోగులకు కూడా లంచం ఇచ్చానని మీకు కావాలంటే కొద్ది రోజులు అగితే ఒక ఐదు వేలు రూపాయలు మాత్రమే ముట్టచెపుతానని తన మాటల గారడీతో నచ్చచెప్పి వెనక్కు పంపించాడు. మరీ గట్టిగా నిలదీసిన కొద్దిమందికి ఐదు వేలు రూపాయలు ఇచ్చి తరువాత చూద్దామని పంపించేశాడు. ఈ విషయం తెలిసిన మిగిలిన బాదితులు తమ డబ్బులు వసూళ్ళకు ఏమి చేయాలో ఆర్ధకాక త్వరలోనే పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. మరోవైపు సదరు నాయకుని తీరుపై ఆ కులస్థులంతా ముక్తకంఠంతో అగ్రహం వక్తం చేస్తున్నారు. దీంతో తనకు అస్మధీయుల్కైన కొంతమంది కుల సంఘ నేతలు సదరు సంఘ నాయకునికి అండగా రంగంలోకి దించాడు. తోటి కులస్తుడు, కుల సంఘంలో ఉన్నవాడిని ఎందుకు రోడ్డుపైకి తీసుకురావాలి.. మనలో మనం మాట్లాడుకుందామని రోడ్డెక్కిన బాధితులకు కుల సంఘ నేతలు నచ్చచెప్పినట్టు సమాచారం. దీంతో తాత్కలికంగా ఈ విషయం సద్దుమణిగినటప్పుటికీ .. వివిధ ప్రాంతాల్లో ఉన్న భాదితులంతా ఏకతాటిపైకి వచ్చి తదుపరి కార్యచరణ రూపోందించుకుని ఆందోళనకు ప్రణాళికలు సిద్ధం చేయడానికి పావులు కదుపుతున్నట్టు తెలిసింది. లోన్ల నిమిత్తం బ్యాంకు ఉద్యోగులకు లంచంగా డబ్బులు ఇచ్చామని చెపుతున్న నేపథ్యంలో పోలీసులు విచారణ జరిపి సదరు నాయకుడు తో పాటు లంచం తీసుకున్న ఉద్యోగుల తాట తీయాలని బాదితులు కోరుతున్నారు. అయితే వన్ టౌన్ పోలీసులు కూడా తాను చెప్పినట్టే వింటారంటూ పోలీసులతో తాను తీసుకున్న ఫోటోలు సదరు నాయకుడు చూపిస్తున్నాడు. తన పాండిత్యంతో సదరు నాయకుడు పోలీస్ అధికారులను ఏ విధంగా పొగిడాడో.. వారు ఏ విధంగా ఫిదా అయ్యారో.. కళ్ళ కట్టినట్టు వీడియో కూడా చూపిస్తున్నాడు. దీంతో బాధితులు ఆలోచనలో పడిపోయారు. పోలీసులు రాజకీయ నేతలు అండదండలు ఉన్న ఈ చోటా నాయకుడితో పెట్టుకుంటే మన పరిస్థితి ఏమిటని కొంతమంది బాధితులు భయపడుతున్నారు. అయితే ఏదేమైనప్పటికీ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కొంతమంది బాధితులు నిర్ణయించుకున్నట్టు తెలిసింది. నిజంగా సన్మానాలకు, వాడి వాక్కు చాతుర్యానికి వన్‌టౌన్ పోలీసులు పడిపోయి సమర్ధిస్తారో.. లేక అవినీతిపరుడ్కైన సదరు నాయకుని తాట తీస్తారో వేచి చూడాల్సిందే..

సూర్య ఎఫెక్ట్

(సూర్య కథనానికి స్పందన)

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్న టిపివో..గోపన్న

**పెందుర్తి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,జోన్8,97వార్డు, పిఎఫ్ కాలనీ చిన్న ముసిడివాడలో ప్లాన్కు విరుద్ధంగా ప్లానింగ్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ జరిగిన అక్రమ నిర్మాణం పై సూర్య పత్రికలో నా జోను నా ఇష్టం నన్ను ఆపేదెవడు శీర్షికకు జోన్8 ఏసీపి రామలింగేశ్వరరావు,టిపివో,గోపన్న స్పందించి 506 పిఎఫ్ కాలనీ, ప్లానింగ్ సెక్రటరీ వెంకటరమణ క్లస్టర్లో జరిగిన అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకున్నారు.ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా,ప్లాన్ లేకుండా అక్రమ నిర్మాణాలు జరిపితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకొనక తప్పదని ఏసీపీ తెలిపారు. ప్రజాస్పందన.. అక్రమ నిర్మాణాలను పూర్తిస్థాయిలో నిర్మూలించే దిశగా ప్లానింగ్ అధికారులు అడుగులు వేయాలని తాత్కాలిక చర్యలతో తిరిగి అక్రమ నిర్మాణాలను నిర్మించుకుంటున్నారని అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నేలమట్టం చేసి బిల్డర్ల యొక్క ఫార్మును రద్దు చేయాలని ప్రజలు భావిస్తున్నారు అక్రమ నిర్మాణాలను అరికట్టే దిశగా కమిషనర్ దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.





సూర్య ఉత్తరాంధ్ర

నా జోను నా ఇష్టం.. నన్ను ఆపేదెవడు..

## నాటక రంగానికి వన్నెతెచ్చిన

# బళ్లారి రాఘవ: మేయర్



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** సమాజ ఉద్ధరణకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు నాటక రంగం ద్వారా బళ్లారి రాఘవ విశేష కృషి చేశారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు న్యాయవాది, నాటక రంగ స్థల నటుడు, కీర్తిశేషులు బళ్లారి రాఘవ చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ఇతర అధికారులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ అనంతపురం జిల్లా తాడిపత్రి లో నరసింహాచారి, శేషమ్మ దంపతులకు 1880 ఆగస్టు 2 న జన్మించారని, ఆయన 14వ ఏట లోనే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి బళ్లారిలో వార్ లా కళాశాలలో ఎఫ్ఏ, మద్రాస్ లోని క్రిస్టియన్స్ కాలేజీలో బిఏ తో పాటు న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించారని తెలిపారు. బళ్లారి రాఘవ ఎక్కువగా క్రిమినల్ కేసులు వాదించడంతో ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించి రావు బహదూర్ బిరుదునిచ్చిందన్నారు. తన సంపదను, సమయాన్ని నాటక రంగ పురోగతి కొరకు వెచ్చించారని తెలిపారు. ఆయన సునందిని, చాంద్ బీబీ, విజయనగర పతనం, భారత యుద్ధం, హరిచంద్ర, రామదాసు, సుభద్ర మొదలైన నాటకాలలో పలు పాత్రలో నటించి అలరించడంతోపాటు నాటక రంగం ద్వారా సమాజ ఉద్ధరణకు ఎంతో పాటుపడేవారని ఆయన సేవలను మేయర్ కొనియాడారు.

## స్థానిక అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి

### భీమిలి - తగరపువలస 150 అడుగుల రోడ్డు విస్తరణ డీపీఆర్‌పై గంటా



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** భవిష్యత్ అవసరాల దృష్ట్యా భీమిలి - తగరపువలస రోడ్డు 150 అడుగులు విస్తరించాలని గతంలో ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసినప్పటికీ ప్రజాభిప్రాయాన్ని అనుసరించి తుది నిర్ణయం తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. వెంకట వాసు, ఎ.సి.పి. రామకృష్ణలతో జోన్ లో ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు సిద్ధం కానుండడంతో ఈ రోడ్డులో రాకపోకలు బాగా పెరుగుతాయని ఎమ్మెల్యేకు తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే 150 అడుగుల విశాలమైన రోడ్డును ప్రతిపాదించామని పేర్కొన్నారు. ఎన్ని అడుగుల రోడ్డు విస్తరణకు ఎన్ని కట్టడాలు.. ఖాళీ స్థలాలు.. పోతాయనేది సర్వే చేసి సమగ్ర నివేదికను అందించాలన్నారు. హైవే కనెక్టింగ్ రోడ్డు కావడంతో ట్రాఫిక్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందనేది నిజమే అయినా స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే ముందుకు వెళ్దామన్నారు. రూ.2 కోట్లు ఖర్చు చేయగలిగితే చిల్లపేట చెరువులోకి ప్రవహిస్తున్న మురికి నీటిని డ్రెయిన్ లోకి పంపవచ్చని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసు చెప్పారు. చిల్లపేట చెరువును హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లాగా అభివృద్ధి చేయవచ్చనే అభిప్రాయాన్ని గతంలో ఇక్కడకు వచ్చినప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారని.. ఆ దిశగా ఆలోచన చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సామయ్యవలస చెక్ డ్యాం నిర్మాణంతో కనీసం 2 మిలియన్ లీటర్ల మంచినీరు అదనంగా వచ్చేట్టు చేసుకోవచ్చని ఇంజనీరింగ్ డ్రాయింగ్ ను అధికారులు వివరించారు. అలాగే కొండప్ప చెరువులోకి చేరుతున్న వర్షపు నీరు.. మురుగు నీరు డ్రెయిన్ లోకి మళ్లించేలా సిద్ధం చేసిన ప్రతిపాదన పట్ల ఎమ్మెల్యే గంటా సంతృప్తి వ్యక్తం చేశారు. భీమిలి బీచ్ రోడ్డులో కోతను నివారించడానికి రూ. 20 కోట్లతో కిలో మీటర్ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందన్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆటో మ్యూటేషన్ ప్రక్రియను పరిశీలించిన కేతన్‌గార్గ్





**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అద్భుత సౌలభ్యమైన ఆటో మ్యుటేషన్ ప్రక్రియ లో ఎటువంటి లోపాలు లేకుండా సజావుగా జరపాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి జి.బాలకృష్ణ , జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు తో కలిసి పాత సూపర్ బజార్ ప్రాంగణంలోనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి స్వయంగా ఆటోమ్యుటేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా రిజిస్ట్రేషన్ స్టాంప్స్ డిఐజి బాలకృష్ణ గారితో మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ఎన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి జరుగుచున్న దస్తావేజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆగస్టు 1వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అద్భుతమైన సౌలభ్యం రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తులకు సంబంధించిన పేరు మార్పు ప్రక్రియ ఆటో మ్యూటేషన్ అని, అవి ఏకకాలంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుచున్నవి, లేనిది గమనించారు. దస్తావేజులకు సంబంధించి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆటో మ్యూటేషన్ ఫీజులను చెల్లించుకుని రిజిస్ట్రేషన్స్ జరపాలని, అలాగే ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్ సమయంలోనే జీవీఎంసీ కి చెల్లించవలసిన పన్నుల బకాయిలను రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు చెల్లించేలా గమనించిన అనంతరం రిజిస్ట్రేషన్ జరపాలని సబ్ రిజిస్ట్రార్ లకు సూచించారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన వారితో కమిషనర్ మాట్లాడుతూ ఏ ఏ రిజిస్ట్రేషన్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని అడిగి తెలుసుకుని, ఇకపై ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్లలో ఇంటి పన్ను పేరు మార్పు కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే ఏకకాలంలోనే జరిపే ప్రక్రియ సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు కల్పించిందని, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని, ఆస్తులకు సంబంధించి దస్తావేజుల రిజిస్ట్రేషన్ జరిగిన అనంతరం ప్రత్యేకంగా ఇంటి పన్ను పేరు మార్పు కొరకు జీవీఎంసీ కార్యాలయాలను సందర్శించి సంప్రదించాల్సిన అవసరం లేదని, అలాగే దస్తావేజులు, దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదని వారికి కమిషనర్ సూచించారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డి ఐ జి మాట్లాడుతూ ఆటో మ్యూటేషన్ కు సంబంధించి చిన్న చిన్న సాంకేతిక లోపాలను కమిషనర్ కు వివరించగా, ఆటో మ్యూటేషన్ కు సంబంధించి ఏవైనా సాంకేతిక లోపాలు, సమస్యలు సంశయాలు, సందేహాలు ఉన్న యెడల జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ లేదా సంబంధిత జోనల్ కమిషనర్లతో సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ప్రభుత్వం ప్రజలకు కల్పించిన ఆటో మ్యుటేషన్ ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా జరపాలని కమిషనర్ డీఐజీ కు సూచించారు . సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాల్లో ఆటో మ్యూటేషన్ జరుగుచున్న ప్రక్రియను తరచుగా సందర్శించి పరిశీలించేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు, ఇన్స్పెక్టర్లకు డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ శ్రీనివాస్ రావుకు ,జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశిస్తూ ,త్వరలో మరో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తప్పకుండా సందర్శించి ఆటో మ్యూటేషన్ ప్రక్రియను పరిశీలిస్తానని డీఐజీ కి కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల సందీప్‌ను అభినందించిన మంత్రి డోలా, ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యునిగా నియమితులైన జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల నాగ సందీప్ ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఎం.వి.పి. కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో శనివారం సందీప్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందీప్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ హయంలో ప్రజల పక్షాన నిలబడి సందీప్ అనేక పోరాటాలు చేశారని గంటా గుర్తు చేశారు. సందీప్ కు పదవి ఇవ్వడం ద్వారా కష్టపడి పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చినట్టయ్యిందని పేర్కొన్నారు. భీమిలి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు కురుమిన రామస్వామి నాయుడు, 8 వ వార్డు జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. స్థాయి సంఘం ఎన్నికల పోటీలకు 21 నామినేషన్ లు దాఖలయ్యాయని, ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ గడువు ఉన్నందున కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ తన నామినేషన్ ను ఉపసంహరించుకున్నందున ఎన్నికల బరిలో 20 మంది సభ్యులు పోటీలో ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. ఆగస్టు 6 వ తేదీన స్థాయి సంఘం ఎన్నికలు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలను ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

## 11న జోన్-4లో బహిరంగ వేలం నిర్వహణ

**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, మెయిన్ ఆఫీ కాంటీన్ నకు ఆగస్టు 11వ తేది ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు మరియు జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 11-08-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

# జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

**మంత్రి సంధ్యారాణి**



**పాచిపెంట, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం పాచిపెంట మండలంలో పెద్ద గెడ్డ ప్రాజక్టు నుండి నీటిని మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెద్దగడ్డ రిజర్వాయర్ నుండి 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, దీని ద్వారా మూడు మండలాల్లోని మొత్తం 12,221 ఎకరాల పంటలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. రిజర్వాయర్ అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని, రూ. 116.17 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతి, సాగునీటి సదుపాయాల విస్తరణ మరియు పంట ఉత్పత్తి పెంపు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ వద్ద పూజలు నిర్వహించిన అనంతరం స్వయంగా మంత్రి ప్రాజెక్టు నీటి గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. సాలూరు మండలానికి 2008.26 ఎకరాలు పాచిపెంట మండలానికి 3220 ఎకరాలు రామభద్రపురం మండలానికి 3070 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఇ జి. శ్రీనివాస రావు, ఇ ఇ డి.ఎస్.ప్రదీప్, ఏ.ఇ జి.మోహన్, తహసీల్దార్ రవి, మండల అభివృద్ధి అధికారి బి వి జె పాత్రో, సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖిసూర్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే బోనెల



**సీతానగరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** రైతు గెలవాలి.. వ్యవసాయం నిలవాలనేది తెలుగుదేశం ప్రభుత్వం నినాదం, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. సీతానగరం మండలం గుచ్చిమి గ్రామంలో అన్నదాత సుఖీభవ రైతు సదస్సులో ఆయన పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద పార్వతీపురం నియోజకవర్గంలో రైతులకు 18 కోట్ల ఆరు లక్షల మొత్తం విడుదల కావడంతో రైతులు సంబరాలు చేసుకున్నారు. రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రైతులకు ఏడాదికి 20,000 అన్నదాత సుఖీభవ సాయం, ఇప్పుడు 7000 అక్టోబర్లో మరో 7000 జనవరిలో 6000 చొప్పున కేంద్ర ప్రభుత్వంతో కలిపి అందిస్తున్నామని కౌలు రైతులకు కూడా రెండు విడతల్లో 20000 మొత్తం జమ చేస్తారని వెల్లడించారు. రైతు కుటుంబంలో పుట్టిన చంద్రబాబుకు రైతుల కష్టాలు తెలుసునని, అందుకే పెద్ద మొత్తంలో సాయం అందిస్తున్నారని తెలిపారు. అలాగే ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతులు ఖాతాలలో డబ్బులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెరువులు గడ్డలు, వాగులను బాగు చేయడంతో పాటు సాగునీటి పథకాలను అభివృద్ధి చేస్తోందని చెప్పారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్వతీపురం నియోజకవర్గానికి వచ్చి సాగునీటి పథకాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని వెల్లడించారు. చంద్రబాబు హామీ ఇస్తే ఎంత కష్టమైనా తప్పకుండా నెరవేరుస్తారని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లోనూ రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్. టిడిపి నాయకులు, రౌతు వేణుగోపాల్ నాయుడు. తెంటు వెంకటఅప్పలనాయుడు. పెంట సత్యం. కొల్లి సురేష్. బుడితి శీను. భోగి శంకర్. మాజీ ఎంపిటిసి సబ్బాన శీను. సహకార సంఘం అధ్యక్షుడు (గుచ్చిమి) బూరాడ చిరంజీవి. సాల హరిబాబు. పెద్దబ్బాయి. కంకణపల్లి అరవింద్ తో పాటు .కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి నీరు విడుదలకు ముందే.. విఆర్ఎస్ కాల్వలో సాగు నీరు గల..గలలు

**నేడు మంత్రి సంధ్యారాణిచే వెంగళరాయ సాగు నీరు విడుదల**



**మక్కువ , ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మూడు మండలాల ఆయకట్టు రైతులకు ఆశాకిరణమైన వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఖరీఫ్ సీజన్ కు సాగునీరు విడుదల చేయకముందే కాల్వల ద్వారా సాగునీరు గల..గలా పారుతున్నాయి. లింక్ ఛానల్ ద్వారా అయితే గడచిన పది రోజులు అడ్డు అదుపు లేకుండా కాల్వలపై సాగు నీరు పొంగు పొర్లుతూ ప్రవహించడం విశేషం. వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు నుండి నేడు అనగా ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు రాష్ట్ర , గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా సాగునీరు విడుదల చేసేందుకు సన్నహాలు చేశారు. కానీ మంత్రి వర్యులు సాగునీరు విడుదల చేయక ముందే.! ఆర్ బి సి (13 ఎల్) , లింక్ ఛానల్ కాల్వలు ద్వారా సాగునీరు గల..గలలు సాగడంతో పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు ప్రాజెక్ట్ పరిధిలో గల ఆర్బిసి , లింక్ ఛానల్ కాల్వల ద్వారా సాగునీరు ప్రవహించడంపై సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అది కేవలం లీకులు మాత్రమేనని తెలపడం కొసమెరుపు.!

# విద్యార్థిదశ నుంచి స్వీయ రక్షణ మెళకువలు తెలుసుకోవాలి



**కురుపాం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** విద్యార్థులు చిన్న వయసులోనే స్వీయ రక్షణ మెళకువలు నేర్చుకోవాలని ఎస్ ఐ పి.నారాయణ రావు సూచించారు. శనివారం స్థానిక సరస్వతీ విద్యానికేతన్ లో సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వీయ రక్షణ కోసం పాటించాల్సిన అంశాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. శిక్షకులు ఎల్.నరేష్ విద్యార్థులు కు మెళకువలు నేర్పించారు. సెల్ఫ్డిఫెన్స్ శిక్షణ తరగతులు వారానికి రెండు రోజుల పాటుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ప్రిన్సిపాల్ కె.శ్రీ రామమూర్తి నాయుడు తెలిపారు. కరస్పాండెంట్ ఎన్.శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్దూరు రహదారి పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్

**గరుగుబిల్లి ,ఆగస్టు 2 ,మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు హెచ్చరించారు. మండలంలోని పెద్దూరు రహదారి పరిధిలో శనివారం రాత్రి పోలీస్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దూరు రహదారి మీదుగా వెళు తున్న ద్విచక్ర వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడుపు తున్నారా లేదా అనే విషయమును నిర్ధారించుకునేందుకు తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ ఐ రమేష్ నాయుడు వెల్లడించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా ద్విచక్ర వాహనం నడుపుతున్న ఒక వ్యక్తి మద్యం సేవించి ఉన్నట్లు నిర్ధారిం చడం జరిగిందన్నారు.సదరు వ్యక్తిపై పెట్టి కేసు నమోదు చేయడం జరి గిందని పేర్కొన్నారు.అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడప వద్దని ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు పేర్కొన్నారు.



# రూపాయికే బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్: దాలినాయుడు





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగ సంస్థ బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు మరియు ఉచిత సిం కార్డు ఇవ్వబడుతుందని, ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) విజయనగరం ఆపరేషనల్ ఏరియా డిప్యూటీ జనరల్ మేనేజర్ దాలినాయుడు ఒక ప్రకటన లో తెలియచేశారు. సిమ్ కార్డు కావలసిన వారు దగ్గర లోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

# 6న పాలకొండలో జాబ్ మేళా

**జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికృష్ణ చైతన్య**



**పాలకొండ, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా ఈ నెల 6వ తేదీన పాలకొండలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ చదువుకొని 18 నిండి 28 ఏళ్ల లోపు వయసు గల నిరుద్యోగ యువతీ , యువకులు జాబ్ మేళాకు హాజరు కావచ్చని అన్నారు. ఆగస్టు 6వ తేదీ ఉదయం 9 గం.ల నుంచి తమ్మి నాయుడు డిగ్రీ కళాశాల, పాలకొండ నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క జాబ్ మేళాకు 11 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను కంపెనీలోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని వివరించారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటు బయో డేటా,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గం.లకు డ్రైవ్ జరుగు ప్రదేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 63012 75511, 79937 95796 నందు సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ విప్ జగదీశ్వరి చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ



**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామానికి ప్రభుత్వం నూతనం గా మంజూరు చేసిన వితంతు పింఛన్లను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్పు తోక జగదీశ్వరి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు తెలిపా రు.ఈమేరకు గ్రామానికి చెందిన గడిదేసి గంగమ్మ, ఎందవ విజయ, సంగాపు గంగమ్మ, తదితరులకు ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూ రు చేయడం జరిగిందన్నారు.మండ లంలోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని ఖడ్గవలస గ్రామంలో పింఛన్ల పంపిణీ సంబంధించి ఏర్పా టు చేసిన సమావేశంలో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పంపిణీ చేయడం జరిగిం దని తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణమాస్టారు పేర్కొన్నా రు.ఈకార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, గుంట్రెడ్డి శ్రీరాములునాయుడు, మండల జనసేన పార్టీ ప్రధాన కార్య దర్శి అక్కేన శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన



**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పని సరిగా హెల్మెట్ దరిస్తే ప్రమాదాలు జరిగే సమయంలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు.మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం హెల్మెట్ వాడకంపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకున్న అనం తరం హెల్మెట్ కు ఉన్న క్లిప్పును కచ్చితంగా ఉపయోగించాలని అటువంటప్పుడే రోడ్డు ప్రమాదాల నుండి సురక్షితంగా బయట పడవచ్చని తెలిపారు.రహదారి ప్రమాదాలకు ప్రధానంగా నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్తగా,వాహనాలు నడపడం వల్లే జరుగు తున్నాయని చెప్పారు.ద్విచక్ర వాహన చోదకులు జాగ్రత్తగా వాహనాలు నడిపి వారి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని కోరారు.అదే విధంగా మోటార్ వెహికల్ చట్టంలోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు సిబ్బంది,వాహన చోదకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం: శ్రీవరం

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం. గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 2 (మేజర్ న్యూస్). గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులను గెస్ట్ లెక్చర్ పద్ధతిలో బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.టి.శ్రీ వరం కోరారు. ఆయా పోస్టులకు ఈనెల 5 సాయంత్రం ఐదు గంటల్లోగా తమ కళాశాలకు ఒక ప్రతి జెరాక్స్ కాపీలను సమర్పించాలని కోరారు. 6 ఉదయం 10:30 గం లకు జరుగబోవు డెమో మరియు ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరుకాగలని ఆమె కోరారు.

## గ్రంథాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు




**గరుగుబిల్లి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాల యంలో జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య చిత్రపటంకు శాఖా గ్రంధా లయం నిర్వాహకులు నల్ల మధుసూ దనరావు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ భారత ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య అని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ విజయవాడ సమా వేశంలో పాల్గొనేందుకు వచ్చిన సమయంలో జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించి జాతీయ జెండాను ప్రదర్శించడం జరిగిందన్నారు.ఈనమూనాను మహాత్మాగాంధీ సూచనల మేరకు స్వల్ప మార్పులు చేసి చివరకు జాతీయ పతాకంగా నిర్ణయించడం జరిగిందన్నారు.స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎన్నో జాతీయ పతా కాలు వినియోగించారని అయితే పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తిస్తూ 1921 మార్చి 31 నుండి ఏప్రిల్ ఒకటి వరకు విజయవాడలో మహాత్మాగాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఏక గ్రీవంగా నిర్ణయించడం జరిగిందన్నా రు.ఈకార్యక్రమంలో మండల పరి షత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

### డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, ఆగస్టు2 , మేజర్ న్యూస్:** పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ పేర్కొ న్నారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని అంగ న్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమంలో శనివారం వైద్య సిబ్బంది తగు సూచ నలు సలహాలను అందజేయడం జరిగిందన్నారు.ఈసందర్భంగా తల్లిపాలు ప్రాముఖ్యతపై అక్కడ ఉన్న గర్భిణీలు,బాలింతలకు డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ తో పాటు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.తల్లిపాలలో బిడ్డ ఆరోగ్యకరైన ఎదుగుదలకు అవస రమైన పోషకాలు,విటమిన్లు ఉంటా యని,ఇందులో ఉండే ఇమ్యూనోగ్లో బ్యులిన్స్,లింఫోసైట్స్ రోగనిరోధక వ్యవస్థను బలపరచి పిల్లలు వ్యాదుల బారిన పడకుండా రక్షణ కల్పిస్థాయన్నారు.బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు తాగించాల ని,ఇవి బిడ్డకు మొదటి సహజ టీకా అని పేర్కొన్నారు.బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా, రొమ్ములో గడ్డలు,కణుతులు ఏర్పడకుండా దోహదపడుతుంద న్నారు.అంతేగాక తల్లి,బిడ్డల బాండింగ్ బలపడి పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని డాక్టర్ తిరు మలప్రసాద్ వెల్లడించారు.పాలు పట్టే సరైన విధానం,జాగ్రత్తలపై వివరించా రు.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు అంగన్వాడి వర్కర్లు దొంకాడ సుభాషిణి, కాత్యాయని, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ తిరుమలప్రసాద్ సేవలకు గుర్తింపు

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం




**గరుగుబిల్లి, ఆగస్టు 2 ,మేజర్ న్యూస్:** వైద్య రంగంలో ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించిన గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ ను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ శనివారం ఘనంగా సన్మానించారు.అదే విధముగా విధి నిర్వహణలో చక్కని ప్రతిభ కనబరచడంతో డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ కు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా ఘన సన్మానంతో పాటు ప్రశంసాపత్రమును అందుకున్నారు. పలు రంగాలలో శతశాతం సంతృప్తి ని సాధించే లక్ష్యంతో నీతి అయోగ్ సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమరో హ్ కార్యక్రమమును ప్రభు త్వం అమలు చేయడం జరిగింది. ఈనేపద్యంలో జిల్లాను ఆశా వహ జిల్లాగా నీతి అయోగ్ ప్రకటించేం దుకు కృషిచేసిన అధికారులకు, సిబ్బందికి ఈసందర్భంగా పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తోపాటు, ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవలు అభినందనలు తెలియజేశారు.అదే విధంగా కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ సూచనలకు అనుగుణంగా పని చేస్తూ ఉన్నతాధికారుల నిర్దే శించిన లక్ష్యాలను వైద్య రంగంలో అధిగమించిన డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ కు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ తో పాటు, పార్వతిపురం ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవలు ఘనంగా సన్మానించడంతోపాటు ప్రశంసా పత్రమును అందజేశారు. ఈసంద ర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ తిరు మలప్రసాద్ మాట్లాడుతూ ఉన్నతాధి కారులు తనకు అప్పజెప్పిన బాధ్య తను సక్రమంగా నిర్వర్తించి అటు ప్రభుత్వంకు ఇటు జిల్లా అధికారు లకు మంచి పేరు తీసుకురావడమే తన కర్తవ్యమని పేర్కొన్నారు.తన సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవల చేతుల మీదుగా సన్మా నము మరియు ప్రశంశా పత్రంను అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం: కె.రాజ్యలక్ష్మి



**సీతానగరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని అంగన్వాడి సిడిపిఓ కె .రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ముందుగా గ్రామంలో తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు మండల పెదభోగిలి పంచాయతీ పరిధి అప్పయ్యపేట అంగన్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమంలో ఆమె పిల్లల తల్లులకు తగు సూచ నలు సలహాలను అందజేయడంతో పాటు తల్లిపాలు ప్రాముఖ్యతపై అక్కడ ఉన్న గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పించారు.తల్లిపాలలో బిడ్డ ఆరోగ్యకరైన ఎదుగుదలకు అవస రమైన పోషకాలు,విటమిన్లు ఉంటా యని,ఇందులో ఉండే ఇమ్యూనోగ్లో బ్యులిన్స్,లింఫోసైట్స్ రోగనిరోధక వ్యవస్థను బలపరచి పిల్లలు వ్యాదుల బారిన పడకుండా రక్షణ కల్పిస్థాయన్నారు.బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు తాగించాల ని,ఇవి బిడ్డకు మొదటి సహజ టీకా అని పేర్కొన్నారు.బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని. రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా, రొమ్ములో గడ్డలు,కణుతులు ఏర్పడకుండా దోహదపడుతున్నాయని .అంతేగాక తల్లి,బిడ్డల బాండింగ్ బలపడి పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని .పాలు పట్టే సరైన విధానం,జాగ్రత్తలపై వివరించా రు.ఈకార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పూర్ణిమ. ఏఎన్ఎం ఉదయ్ కుమారి. టాటా టెస్ట్ యూనిట్ సభ్యుడు జగన్. అంగన్వాడి టీచర్లు సునీత. సువర్ణ. లక్ష్మీ. రమ్య. సుగుణ తోపాటు అంగన్వాడి సిబ్బంది స్థానిక ప్రజా గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా ముగిసిన సర్వసభ్య సమావేశం




**తెర్లాం ఆగస్టు 2, మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మహాలక్ష్మి అధ్యక్షతన శనివారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. తొలుత ఎంపీడీవో రేగి రాంబాబు మండల పరిషత్ వార్షిక నివేదిక చదివి వినిపించారు .అనంతరం శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు తమ నివేదిక చదివి వినిపిస్తున్నప్పుడు రంగప్ప వలస సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ ఈ ఏడాది రైతులకు చాలీచాలని ఎరువులు పంపిణీ చేయడం పట్ల ఆయన తమ అసహనం వ్యక్తం చేశారు .అందుకు సమాధానంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు జవాబిస్తూ రైతులకు ఎరువులు సకాలంలో అందించడం జరిగిందని రెండో విడతలో మరల ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు .అలాగే మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు తమ నివేదికను చదివి వినిపించారు ఈ సందర్భంగా ఎంపిపి ఉమాలక్ష్మి పిల్లల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ స్పెషల్ డ్రైవ్ చేపట్టి పిల్లల పెరుగుదలను ఏర్పాటయ్యే విధంగా చూడాలని ఆమె సూచించారు. అందుకు ఆయన సమాధానం ఇస్తూ పిల్లల ఎన్విరాన్మెంట్ ను పెరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఇరిగేషన్ స్త్రీ శిశు సంక్షేమం రెవెన్యూ వెలుగు తదితర శాఖ అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జరిగిన సర్వసభ్య సమావేశంలో జడ్పీటిసి గర్బాపు లూ ర్డు వైస్ ఎంపీపీలు చేపే న సత్యనారాయణ పెనుమత్స రమాదేవి ఎంపీడీవో రేగి రాంబాబు డిప్యూటీ తాసిల్దార్ గొంగాధ సత్యనారాయణ పలు శాఖలకు సంబంధించి అధికారులు అనధికారులు మండల పరిషత్ సభ్యులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఆగస్టు 2: మేజర్ న్యూస్:** ఏపీ పోలీస్ శాఖకు సంబంధించిన కానిస్టేబుల్ పోస్టుల తుది ఫలితాలు అధికారికంగా నిన్న విడుదలయ్యాయి. బొబ్బిలి పట్టణంలో స్పోర్ట్స్ రిక్రియేషన్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు కోచ్ శ్రీ రావు శ్రీనివాసరావు, సెక్రటరీ సిరిపురపు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ పొందిన 15 మంది యువతీ యువకులు ఏపీ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. బొబ్బిలి కోటలో శనివారం గౌరవ ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన)ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపికైన అభ్యర్థులలో ఎం. వెంకటనాయుడు (సివిల్), శంకర్రావు (సివిల్), దుర్గారావు (సివిల్), వి.తిరుపతి రావు (సివిల్),ఎం.ఈశ్వరరావు (ఏపీఎస్పీ), పి.ఉదయ్ కిరణ్ (ఏపీఎస్పీ), శివకుమార్ (ఏపీపీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడో వార్డులో రూ.10 లక్షల నిధులతో అభివృద్ధి పనులు



**నెల్లిమర్ల, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఏడో వార్డులో రూ.10లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ తెలిపారు. శనివారం పాడైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైపాడ మాట్లాడుతూ ఎమ్మెల్యే లోకం మాధవి సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కీర్తి వీధిలో రూ.10 లక్షలు నిధులతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రహదారికి ఇటీవల శంకుస్థాపన చేశారని చెప్పారు. వార్డులో ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అదపాక చిన్న, తిప్పన గిరి గోపి, శేఖర్ వాసు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు తొలి టీకా



**బాడంగి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే తల్లిపాలను అందించడం వల్ల శిశువు ఆరోగ్య పరిరక్షణ బలపడుతుందని, ముర్రుపాలు అంటేనే బిడ్డకు తొలి టీకా అని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్లు ఎస్.కె. గౌరమ్మ, వై.వి. నాగమణి, ఏ. శ్రీదేవి తెలిపారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాధాన్యతను గమనించి పిల్లలకు ఆమోదించాల్సిన అవసరం ఉందన్నారు.ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల లో భాగంగా బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శనివారం రామచంద్రపురం సెక్టార్ లోని చిన్నభీమవరం, పెద్దభీమవరం గ్రామాల్లో సూపర్వైజర్ వై.వి. నాగమణి ఆధ్వర్యంలో, వీరసాగరం గ్రామంలో బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ నేతృత్వంలో, అలాగే రేజేరు సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. గర్భిణులు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు హెచ్ వి సిహెచ్ నిర్మల ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## 15ఏళ్ల బాలిక అదృశ్యం



**బాడంగి, ఆగస్టు 2 (మేజర్ న్యూస్):** బాడంగి మండలంలోని వాడాడ గ్రామానికి చెందిన లోగిస అలేఖ్య అనే 15ఏళ్ల బాలిక గత నెల 29న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై బాలిక తల్లి లోగిస పార్వతి బాడంగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన ఎస్ఐ జె. తారకేశ్వరరావు, బాలిక కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు, అదృశ్యానికి కారణాలు పై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు వెల్లడించారు

## కూటమి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టిన జగన్ నెల్లూరు జిల్లా పర్యటన విజయవంతం: శంభంగి



**బొబ్బిలి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన ను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా పర్యటన విజయవంతం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనాలు రాకుండా రోడ్లును తవ్వి, బారికేడ్లను అడ్డం పెట్టినప్పటికీ ప్రజలు, అభిమానులు తండోపతండాలుగా వచ్చారని చెప్పారు. పోలీసులు వైఎస్సార్ అభిమానులు పై లాఠీ ఛార్జ్ చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. కూటమి ప్రభుత్వం, పోలీసులు ఎన్ని కుట్రలు పన్నినా జనాలను ఆపలేరని అన్నారు. నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్, కాకాని గోవర్ధన్ రెడ్డి ని పరామర్శించడానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెళ్ళడానికి పోలీసులు ఆంక్షలు విధించడం ఎంత వరకు సమంజసం కాదన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా ఎన్ని ఆంక్షలు పెట్టిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారని చెప్పారు. సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ మరియు మరొక మంత్రి నారాయణల సింగపూర్ పర్యటన పూర్తిగా విఫలమైందని అన్నారు. ఒక్క పారిశ్రామికవేత్త కూడా పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, ఎమ్మెల్యే సోదరుడు వేణుగోపాల్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిరెడ్డి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్కుకు కేటాయించిన భూములపై గిరిజనులకు హక్కులేదు: తహసీల్దార్



**రామభద్రపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లవలస, కారేడువలస సమీపంలో 2017లో ఏపీఐఐసికి కేటాయించిన భూముల్లో గిరిజనులకు ఎటువంటి హక్కులు లేవని తహసీల్దార్ అజా రఫీ జాన్ స్పష్టం చేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఫారెస్టు, పోలీసు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. 717 సర్వే నెంబర్లో ఏపీఐఐసీకి 187 ఎకరాలు కేటాయించామని, దీనికి సంబంధించి ప్రభుత్వానికి వారు సుమారు రూ.7కోట్లు చెల్లించారని తెలిపారు. ఈ భూముల్లో తాము సాగుచేసుకుంటున్నామని గిరిజనులు అనడం సబబుకాదని తెలిపారు. ఈ ప్రాంతంలో కాకర్లవలస, కారేడువలస గిరిజనులకు 2020-21లో సాలూరు ఈస్టు బీట్ ఫారెస్టు ప్రాంతంలో సుమారు 28 మందికి ఆర్వో ఎఫ్ పట్టాలు ఇచ్చామని, అయితే ఆ భూములను సాగుచేయకుండా ఏపీఐఐసీకి కేటాయించిన భూములను స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇప్పటికైనా గిరిజనులు ఆర్వోఎస్ఆర్ పట్టాలు కలిగినవారందరికి సోమవారం ఫారెస్టు, రెవెన్యూ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఆ భూములు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఫారెస్టు సక్షన్ ఆఫీసర్ మహేంద్ర మాట్లాడుతూ ఆర్ వోఎఫ్ ఆర్ పట్టాలు ఉన్న రైతులందరికి సోమవారం హద్దులు చూపిస్తామని తెలిపారు. ఎస్ఐ వెలమల ప్రసాదరావు మాట్లాడుతూ గిరిజనులు చట్ట ప్రకారం తమకు కేటాయించిన భూములను సాగుచేసుకోవాలని, అలా కాకుండా ఎంఎస్ఎంఈ పార్కు పనులు అడ్డగిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వెనుకాడబోమని తెలిపారు. గిరిజనులు ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాలూరు ఈస్ట్ బీట్ గార్డు శ్రీనివాస్, మం డల సర్వేయర్ వంగపండు సాయికుమార్, సర్వేయర్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

# కాకర్లవలస, కారేడువలస గ్రామాల్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

### పేదల భూములు లాక్కోవడం సమంజసమా

### గరిజనుల పోరాడానికి సంపూర్ణ మద్దతు

### ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



**రామభద్రపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లవలస, కారేడువలస గిరిజనులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆరోపిం చారు. శనివారం ఆ గ్రామాల్లో పర్యటించి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. పరిశ్రమల పేరుతో గిరిజనులు సాగుచేస్తున్న భూములను స్వాధీనం చేసుకోవడం సబబుకాదని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా గిరిజనుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదని వారి తరఫున న్యాయం జరిగే వరకు పోరాడుతానని తెలిపారు. గిరిజనులకు ఎంతో మదుపులు పెట్టి సాగుచేస్తున్న భూములను స్వాధీనం చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత వంద సంవత్సరాల నుంచి ఈ భూమిపై ఆధారపడుతూ బతుకుతున్నారని, అయితే మధ్యలో 2017లో ఏపీఐఐసికి 174 ఎకరాలు కేటాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఎంఎస్ఎంఈ పార్కుకు కేటాయించినట్లు గిరిజనులకు తెలియకుండా రెవెన్యూ అధికారులు మతలబు చేశారని అన్నారు. గత 10 రోజుల నుంచి గరిజనులు ఈ భూముల కోసం ఎంతో ఆందోళనలు చేస్తున్నప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్న రాజకీయ నాయకులు కానీ, జిల్లా అధికారులు గానీ స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. 2017లో భూములు తీసుకున్న ఏపీఐఐసీ ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణాలు చేయలేదని, కావున 2013 భూసేకరణ చట్టం అన సరించి సాగుచేస్తున్న భూములకు ఈ భూములు అప్పగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఏ ప్రాంతంలో చూసినా గిరిజనులకు తీవ్ర నష్టం జరుగుతుందని గిరిజనుల అభివృద్ధికి ఎటువంటి కార్యక్రమాలు రూపొందించకుండా వారిని మరింత వెనుకబాటుకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గిరిజనులు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చేవరకు తాను విశ్రమించబోనని ఈ సమస్యల పట్ల తన సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు, కాకర్లవలస, కారేడ సేవలస గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతుకు ఘన సత్కారం




**భోగాపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** భోగాపురం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన కర్రోతు సత్యనారాయణకు మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఏకగ్రీవంగా 16 సార్లు ఎంపికైన నాయకునికి మరోసారి నిజమైన గౌరవం దక్కిందని వారంతా అభినందించారు. నిరంతరం పార్టీ కోసం శ్రమిస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో కర్రోతు పాత్ర ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి, కోరాడ తాతారావు, దాసరి అప్పలస్వామి, వెంకటసత్యం, నీలాపు అప్పలసూరి, కోల రామసూరి, రౌతు రామకృష్ణ, శీరపు శ్రీను, మౌళి వర్మ, కిలము రామారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతల చిరునవ్వులే రాష్ట్రానికి సంక్షేమం

### రైతుల కష్టాలు పట్టని జగన్‌కు మాట్లాడే అర్హత లేదు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకటరావు



**చీపురుపల్లి ఆగస్టు 2 మేజర్ న్యూస్:** అన్నదాతల చిరునవ్వులే రాష్ట్రానికి సంక్షేమమని, వారంతా సుఖంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు అవసరమైన సాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఏంఎల్ఏ కిమిడి కళా వెంకటరావు అన్నారు. మండలంలోని పీకే పాలవలసలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ తరుపున ప్రభుత్వం విడుదల చేసిన నిధుల చెక్ ను రైతులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలు అంత సుఖంగా ఉండాలన్న ఉద్దేశంతో ఎన్నికల ముందు రైతులకు ఏడాదికి రూ. 20 వేలు సాయం అందజేస్తామని ఇచ్చిన హామీ ని నిలబెట్టుకున్నామన్నారు. కేంద్రం ఇచ్చిన రూ. 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 5 వేలు కలుపుకొని మొత్తం రూ. 7 వేలు జమ చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేసే అన్నదాత సుఖీభవలో 2. 27 లక్షల కుటుంబాలకు రూ.113. 85 కోట్లు, పీఎం కిసాన్ కింద 1. 93 లక్షల కుటుంబాలకు రూ. 38.60 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. ఈ సందర్భంగా రైతులకు కళా చెక్ లను అందజేశారు. అంతకు ముందు రైతులు, అధికార్లతో కలిసి వారణాసి నుంచి పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవంలో పీఎం మోదీ ప్రసంగంతో పాటు, సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి టీడీపీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, డి రామచంద్రుడు, గుర్ల మండల నాయకులు, స్థానిక సర్పంచ్ గొర్లె శారద, వలిరెడ్డి శ్రీరాముల నాయుడు, గొర్లె లక్ష్మణరావు, వ్యవసాయాధికారి సూర్య కుమారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళా వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. తనదైన మాటలతో జగన్ తీరును ఎండగట్టారు. భవిష్యత్తులో ఎవరు జగన్ మోహన్ రెడ్డిని ఎవరూ నమ్మరని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రాన్ని, నమ్ముకున్న ప్రజలను నట్టేట ముంచారన్నారు. పేద ప్రజలు నమ్మి వోటిసిన వారి నుంచి కోట్లాది రూపాయలను దోచేసిన జగన్ అండ్ కంపెనీ ప్రజస్వామ్యంలో పనికి రారు అని అన్నారు. జగన్ కు ప్రజా సంక్షేమం అవసరం లేదని, తన సంక్షేమేమే ప్రధానమని కళా వ్యాఖ్యానించారు. తన తల్లిని, చెల్లిని చూడలేని జగన్ ఈ రాష్ట్ర ప్రజలను ఎలా చూస్తారంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పర్యటనల పేరుతో రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి వైసీపీ నాయకుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలి

### ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవి



**రామభద్రపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం ఇంతవరకు చిత్తశుద్ధి చూపెట్టక పోవడం ఆందోళన కలిగిస్తోందని ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవి ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ఆరికతోట మండల పరిషత్ పాఠశాలలో శనివారం ఏపీటీఎఫ్ 2025-26 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులు ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొన్నారని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సమస్యలపై సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాగాన సత్యారావు, ఏపీటీఎఫ్ నాయకులు గంగాధరరావు, గేదెల ముసలయ్య, ఎం. సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు శ్రేష్టం



**రామభద్రపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** తల్లిపాలే బిడ్డలకు శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్వైజర్ పోలాకి కృష్ణకుమారి. సూర్యకుమార్ రత్నకుమారి తెలిపారు. మండల పరిధిలోని తారాపురం అంగన్వాడ. సెంటర్..1 అరికతోట అంగన్వాడీ సెంటర్-2లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. బిడ్డ పుట్టిన గంటలో తల్లిపాలు ఇవ్వాలని, బిడ్డలకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అందలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు: శంభంగి



**బొబ్బిలి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ అమలు చేయడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను ప్రజల దృష్టికి తెచ్చారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 13వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు గారి మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ పుర్రు కృష్ణ,బొబ్బిలి నాగరాజు,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కమిటీ సంయుక్త కార్యదర్శిగా సురేష్ కుమార్



**సీతానగరం ఆగస్టు 2 మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి సోషల్ మీడియా విభాగంలో వివిధ హెూదాల్లో పాల్గొని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తరోల్లు వెల్లుపడ్డాయి ఈ మేరకు పార్వీపురం నియోజకవర్గం లోని సీతానగరం మండలానికి చెందిన ఉపద్రష్ఠ సురేష్ కుమార్ ను సోషల్ మీడియా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమిస్తూ పేర్కొన్నారు తనను సూచించిన స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కు సురేష్ ధన్యవాదాలు తెలియజేశారు ప్రజా సమస్యలపై వైయస్సార్ సిపి స్పందిస్తున్న తీరును వివరిస్తూ అలాగే సోషల్ మీడియా నుండి కూటమి ప్రభుత్వమును ఎప్పటికప్పుడు ఎండ కడుతున్నామని సురేష్ అన్నారు

# తల్లికి వందనం నిధులపై సభ్యుల గరంగరం



**పూసపాటిరేగ, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** పాఠశాలలో చదువుతున్న తల్లికి వందన పథకం నిధులు కొందరికి తల్లుల ఖాతాల్లో పడి, మరి కొందరికి పడకుండా లబ్ధిదారులకు అన్యాయం జరిగిందంటూ సభ్యులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మహంతి కళ్యాణి అధ్యక్షతన మండల సమావేశం మందిరంలో శనివారం జరిగింది. సమావేశంలో విద్యాశాఖ పై చర్చి జరిగినప్పుడు తల్లికి వందనం పథకంలో పూర్తిస్థాయిలో నిధులు పడలేదని కొందరి తల్లులు ఖాతాల్లో పడితే మరికొందరికి ఈ పథకంలో మొండి చేయి చూపారంటూ సభ్యులు ఆల్లాడ రమేష్, మత్స్కర సహకార సంఘం అధ్యక్షుడు చిన్నప్పన్న, పూసపాటిరేగ సర్పంచ్ సీతారాం, మండల విద్యాధికారి రాజ్ కుమార్ ను ప్రశ్నించారు. అంతేకాకుండా తల్లులు ఖాతాల్లో రూ.15వేలు అన్న మాట ప్రకారం వేయకపోయినా వేలు కూడా వేయలేదని తల్లులు ఖాతాల్లో రూ.7వేలు మించి నిధులు పడకపోవడానికి కారణం ఏమిటంట్టూ మండల విద్యాధికారులను నిలదీశారు. మధ్యలో ఎంపీపీ కళ్యాణి కల్పించుకుంటూ ఇంతకీ తల్లికి వందనం నిధులు ప్రభుత్వం ఇచ్చేది అంత అంటూ ప్రశ్నించగా రూ.15వేలు తల్లుల ఖాతాల్లోకి వేయాల్సి ఉందని, కానీ ప్రభుత్వం 13000 చొప్పున ఖాతాల్లోకి వేసుకున్న విషయాన్ని సభకు వివరించారు. దీనితో సభ్యులు చిన్నప్పన్న, రమేష్ కల్పించుకొని ప్రభుత్వ మిగిలిన 2000 ఆయాలకు కానీ స్కూలు మెయింటినెన్స్ కింద కొచ్చి చేస్తుందంటూ ప్రకటనలు ఇస్తున్నారని ఆ నిధులు విద్యా కమిటీ ఖాతాల్లోకి చేరాయా లేదా అని మండల విద్యాశాఖను ప్రశ్నించగా ఆ నిధులు ఇంకా చెప్పడంతో సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని చాలా వరకు ప్రాథమిక పాఠశాలలో కూలే పరిస్థితిలో ఉన్నాయని వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలంటూ మండల విద్యాశాఖను పతివాడ ఎంపీటీసీ సభ్యులు పతివాడ అప్పలనాయుడు విద్యాశాఖ అధికారులను ప్రశ్నించగా వాటిని అన్నింటిని మండల పరిషత్ ద్వారా జిల్లా పరిషత్ కు నివేదిక అందించడం జరిగిందని కొత్త భవనాలకు నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి పాపునాయుడు సమాధానం ఇవ్వగా సభ్యులు సంతృప్తి చెందలేదు. గత మూడు సర్వసభ్య సమావేశాలను నుంచి సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరు సమావేశాలకు రావడం లేదని ఫలితంగా భవనాలు ఏ పరిస్థితుల్లో ఉన్నాయని ఎలా తెలుస్తాయని సభ్యులు ఎంపీడీవో రాధికను ప్రశ్నించారు. అతనిపై చర్యలు తీసుకునే విధంగా మండల తీర్మానం చేయాలని కోరగా అందుకు ఎంపీడీవో పై అధికారులకు నివేదించినట్లు చెప్పడంతో సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని అల్లాడ పాలెం, కోనాడ గ్రామాల్లో ఫైలేరియా విజృంభిస్తోందని కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రం ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదని కనిమెల్ల ఎంపీటీసీ సభ్యులు రమేష్ వైద్యాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా సర్వే చేసి వారికి ప్రత్యేక మందులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము అన్నప్పటికీ సభ్యుడు సంతృప్తి చెందలేదు. ఫైలేరియా అధికంగా ఉన్నప్పటికీ వైద్యాధికారులు స్పందించడం లేదని ఫలితంగా వారికి శ్రీకాకుళంలో లక్ష వరకు ఖర్చువుతుందంటూ సభ దృష్టికి తీసుకువెళ్లగా సర్వే చేసి వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పడంతో సభ్యుడు సంతృప్తి చెందారు.

రక్షిత మంచినీటి పథకాలపై సమీక్ష జరిగే సమయంలో చింతపల్లి తో పాటు పూసపాటిరేగ, కందివలస పంచాయతీలలో తాగునీటి ఎద్దడి పై సభ్యులు గణేష్, మైలపల్లి తాత, చిన్నప్పన్న, సీతారాం ఆ శాఖ అధికారి పై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల జలజీవన్ మిషన్ కింద ఇంటింటికోలా ఇలాంటి పైపులైన్లు వేసినప్పటికీ వీధి కులాయిలు రావడం లేదని, పూసపాటి రేగ లో శిథిలావస్థలో ఉన్న రక్షిత మంచినీటి పథకం తొలగించినప్పటికీ వాటికి నిధులు మంజూరు చేయకపోవడం వలన పెరిగే జనాభాకు అనుగుణంగా రక్షిత మంచినీరు చాలడం లేదంటూ సభ్యులు అసహనాన్ని వ్యక్తం చేశారు. దీనితో సంబంధిత అధికారి హేమంత్ కుమార్ కల్పించుకొని జలజీవన్ మిషన్ పథకం నిధులు ఇంకా రావాల్సి ఉందని, వచ్చిన వెంటనే పథకాలు సక్రమంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని హేమంత్ సభ్యులను సమాధానమిచ్చారు. విద్యుత్ శాఖ సమీక్షలో తీర ప్రాంత గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా సంబంధిత అధికారి దేవుడు వివరించడంతో సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో నడిపల్లి తో పాటు గ్రామాలకు కొత్త సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యా అవకాశం ఉందని వివరించారు. అదేవిధంగా మండలంలో విచిత్ర లోడు అధికంగా ఉండడం వల్ల ఎనిమిది ట్రాన్స్ఫారం వరకు మార్చిన విషయాన్ని ఈ సందర్భంగా సభ్యులకు గుర్తు చేశారు. అదేవిధంగా తీర ప్రేమత గ్రామాల్లో కేసరాలు, కండక్టర్లు పూర్తిగా పాడయ్యాయని వాటిని కొత్తగా వేసేందుకు రెండు కోట్ల రూపాయలు అవసరమని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో 60 శాతం సమస్యలను పరిష్కరించినట్లు ఏ ఈ దేవుడు చెప్పగా సభ్యులు విద్యుత్ శాఖ ఏ ఈ విధుల నిర్వహణ సంతృప్తికరంగా ఉందంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్వి రమణ, ఎంపీడీవో రాధిక, జడ్పిటిసి సీతామహాలక్ష్మి, పలువురు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



**విజయనగరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** బిడ్డ పుట్టిన గంట లోపే తల్లిపాలను అందించాలని, ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకా అని జిల్లా కలెక్టర్ డా.బి ఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ , మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ,విజయనగరం జిల్లా ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా తల్లి పాల వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. తల్లిపాల వారోత్సవాలు ఆగస్ట్ 1 నుండి 7 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశ తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహక నెట్ వర్క్ వారు "స్థిరమైన మద్దతు ఇచ్చే వ్యవస్థలను ఏర్పరిచి, తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దాం" అను అంశాన్ని ఈ సంవత్సరం 2025 తల్లిపాల వారోత్సవాల సందేశంగా ప్రకటించారని మరియు తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ గొంప కృష్ణ, జిల్లా ఆరోగ్య అధికారి డా.జీవన రాణి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.దేవి మాధవి, డి.ఐ.ఓ అచ్చుత వల్లి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. రాణి, జవహర్ ఆరోగ్య బాల కో ఆర్డినేటర్ డా.సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ పిడి టి.విమలా రాణి, తదితరులు పాల్గొన్నారు.

## డిమ్స్ కంప్యూటర్స్ 33వ వార్షికోత్సవం




**విజయనగరం టౌన్ , ఆగస్టు 2 , మేజర్ న్యూస్:** నేటి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ చాలా ముఖ్యమని అమరజీవి ఫౌండేషన్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ అన్నారు. శనివారం డిమ్స్ కంప్యూటర్స్ కార్యాలయం లో జరిగిన వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాలలో స్థిరపడాలనే విద్యార్థులు కంప్యూటర్ విద్యలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. 33 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగాలు సాధించి దేశవిదేశాల్లో స్థిరపడినట్లు సంస్థ అధినేత కె.ఎస్.బి.కె.రాజు (డిమ్స్ రాజు) తెలిపారు. జిల్లాలో ఐ.ఎస్.ఓ.సర్టిఫికెట్ పొందిన ఏకైక శిక్షణ సంస్థ డిమ్స్ కంప్యూటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఫ్యాకల్టి సురేష్, భవాని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ఏర్పాటు చేసిన 33 సంవత్సరాల ప్రత్యేక కేక్ ను డిమ్స్ రాజు కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

## 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలి.!

### 30 శాతం మధ్యంతరభృతిని ప్రకటించాలి.!

### పిఆర్‌టియు రాష్ట్ర అసోసియట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు.!



**మెరకముడిదాం ఆగస్టు 2 మేజర్ న్యూస్:** 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అలాగే 30 శాతం మద్యంతర భృతి ని ప్రకటించాలని రాష్ట్ర పి ఆర్ టి యు అసోషియేట్ అధ్యక్షులు ఆల్తి. రాంబాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డి.ఏలను సత్వరమే ప్రకటించాలన్నారు. వీటితో పాటుగా డి ఏ బకాయిలను,11వ పీఆర్సీ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలి. 72, 73, 74 జీవోలు అమలు చేయాలని, ఉపాధ్యాయులకు బోధన తప్ప ఏ ఇతర బోధనేతర కార్యక్రమాలు లేకుండా చూడాలని ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని, పరీక్షలను తెలుగులో రాసే అవకాశం కల్పించాలని అలాగే అంతర్ జిల్లాల బదిలీలను చేపట్టి, సూపర్ న్యూమరి పోస్టులను సృష్టించి గ్రేడ్-2 పండిట్లు, పి.ఈ.టి.లకు పదోన్నతులు కల్పించాలని డిమాండు చేసారు. మున్సిపల్ ఉపాధ్యాయుల జీపీఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఈ హెచ్ యస్/ మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లుల విషయంలో నిత్యం ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్క రించాలంటూ ఉపాధ్యాయుల సమస్యలపై పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఆల్తి.రాంబాబు గళం విప్పారు. ఇచ్చిన మాటను తక్షణమే ప్రభుత్వం నిలబెట్టుకొని ఉపాధ్యాయులు న్యాయబద్ధమైన కోర్కెలను తీర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు..

## రుద్రభూమిలో బోరు సౌకర్యం



**భోగాపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** రుద్రభూమిలో సౌకర్యాలు మరింత మెరుగుపరిచేందుకు సవరవిల్లి గ్రామ సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి నిర్ణయం అభినందనీయం. భోగాపురం మండల పరిషత్ నిధుల నుంచి ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి సహకారంతో ఎస్సీ కాలనీ స్మశానవాటికలో బోరుని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించారు. శనివారం శంకుస్థాపన కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ పట్నా తాతయ్యలు, మాజీ ఉప సర్పంచ్ పూసర్ల వెంకటరమణ, కొచేర్ల సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో పింగళి వెంకయ్య జయంతి




**భోగాపురం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య గారి 149వ జయంతిని పురస్కరించుకుని బాడంగి గ్రంథాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వై. రవిబాబు, డ్రాయింగ్ మాస్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన జీవిత విశేషాలు విద్యార్థులకు వివరించారు. జాతీయ జెండా రూపకల్పనలో వెంకయ్య గారి పాత్రను గుర్తు చేస్తూ, ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## 5న పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం మహోత్సవం



**విజయనగరం టౌన్ , ఆగస్టు 2, మేజర్ న్యూస్:** ఆగష్టు 5 న నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహొత్సవం నిర్వహించడం జరుగుతుందని ప్రస్తుత అధ్యక్షులు వెత్సా సత్యన్నారాయణ మూర్తి అన్నారు. శనివారం సంఘం కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025-27 సంవత్సరా లకు నూతన అధ్యక్షులుగా రవ్వా శ్రీనివాస్, కార్యదర్శి కాపుగంటి రవి, కోశాధికారి ఆరిశెట్టి వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 2025-2027 అధ్యక్షులు రవ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన కమిటీ సుమారు 200 మంది సభ్యులతో ఏర్పాటు చేసినట్లు, అందరి సభ్యుల సలహాలు సూచనలతో ఆర్యవైశ్య సంఘం బలోపేతం చేయడానికి, వివాహ పరిచయ వేదికలు, ప్రతిభా పురస్కారాలు, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమంలు నిర్వహించడానికి ప్రణాళిక లు సిద్ధం చేసుకుంటున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, ఏడుకొండలు, చెన్నయశెట్టి, ఆలవెల్లి శేఖర్, మామిడిపాక జగన్, రవ్వా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**కురుపాం, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గ కేంద్రంలో శనివారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ-పీయం కిసాన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం శాసనసభ్యురాలు గౌరవ శ్రీమతి లితోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం ద్వారా రైతులకు 2025-26 సంవత్సరానికి మొదట విడతగా రైతులకు వారి ఖాతాలో 7000 జమ చేయడం జరిగిందని తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ 6 వేలు, స్టేట్ గవర్నమెంట్ 14 వేలు కలిపి 3 విడతల కింద సంవత్సరానికి 20,000 రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో 39084 మంది రైతు సోదర, సోదరీమణులకు 27 కోట్ల 36 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి మోడీ , ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా అందించే పలు పథకాలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, వైస్ చైర్మన్ గౌరీ శంకర్, ప్రత్యేక అధికారి ధర్మచంద్రారెడ్డి, అరకు పార్లమెంటు రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు, ఏడి అన్నపూర్ణ, రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ శేఖర్ పాత్రుడు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్స్ రామకృష్ణ, శ్రీనివాసరావు, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కె వి కొండయ్య, జోగి భుజంగరావు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురన శ్రీరామ్ మూర్తి నాయుడు, వట్టిగెడ్డ చైర్మన్ ముడడ్ల సత్యం నాయుడు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, జనసేన కొమరాడ మండల కన్వీనర్ తెంటు శ్రీకర్, సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, సీనియర్ నాయకులు పురుషోత్తం నాయుడు, సత్యనారాయణ, రమణమూర్తి, పూర్ణచంద్రరావు, సుకేష్ చంద్ర పండా, కొమరాడ మండల రైతు అధ్యక్షులు బత్తిలి శ్రీను, కురుపాం ఎంపీడీవో నాగభూషణరావు, గుమ్మలక్ష్మీపురం ఎమ్మార్వో శేఖర్, కురుపాం ఎమ్మార్వో జయ, కురుపాం ఏవో నాగేశ్వరరావు, గుమ్మలక్ష్మీపురం ఏవో శంకరరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అశోక్‌ను పరామర్శించిన శంబంగి



**బాడంగి, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మడక అశోక్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలిసిన వెంటనే, బొబ్బిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.మడక అశోక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, శాంతిగా విశ్రాంతి తీసుకోవాలని, మెరుగైన చికిత్స తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి ఆదరించారు.ఈ సందర్భంగా ఆయన వెంట జడ్పీటీసీ సభ్యులు పెట్టింటి రామారావు, గ్రామ సర్పంచ్ రెడ్డి కృష్ణ, బొబ్బిలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బేతనపల్లి శంకర్రావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు తెంటు తిరుపతి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.అశోక్ త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

## పెదగుడబలో పౌష్టికాహారం ప్రదర్శన



**గరుగుబిల్లి ,ఆగస్టు 2, మేజర్ న్యూస్:** కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి మండలం పెదగుడబ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.అదేవిధంగా తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా కార్య క్రమం యొక్కఆవశ్యకతను తెలియ జేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈసం దర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పి బంగారమ్మ ,అంగన్వాడీ వర్కర్ చింతాడ గౌరమ్మ ఆధ్వర్యంలో పౌష్టి కాహారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. పౌష్టికాహారం ప్రదర్శనలో భాగ%శీ%గా కాయగూరలు,ఆకుకూరలు, పళ్ళు , తదితర వాటిని ప్రదర్శించారు.ఈ సందర్భంగా పౌష్టి కాహారం యొక్క ఆవశ్యకతను గర్భిణీలు, బాలింత లకు వివ రించారు.అనంతరం జరి గిన సమావేశంలో సూపర్వైజర్ పి బంగారమ్మ మాట్లాడుతూ గర్భిణీ లు ,బాలింతల్లో, రక్తహీనతను నివా రించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టి కాహారం పంపిణీ చేయ డం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ,తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు:



**బొబ్బిలి, ఆగష్టు 02: మేజర్ న్యూస్:** తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా స్థిరమైన మద్దతు ఇచ్చే వ్యవస్థలను ఏర్పరిచి తల్లిపాల సాంస్కృతి ప్రో తా్స హా ని కి ప్రాధన్యత ఇద్దం అనే అంశం ఈ సంవత్సరం 2025 తల్లిపాల వారోత్సవాల పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన. ఇందులో భాగంగా కోయ్య కొండవలస అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం లో తల్లిపాలు శిశువు పెరుగుదలకు అభివృద్ధికి కేవలం తల్లిపాలను రక్షించడం అనేది కుటుంబం ఉమ్మడి బాధ్యత అని పిఓ విజయలక్ష్మి తెలిపారు .పుట్టిన బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా. పుట్టినరోజు బిడ్డకు మురు పాలు తాగించడం వలన బిడ్డ రక్షణ వ్యవస్థ మెరుగుపడుతుంది అనే విషయాలను వివరించడమైనది. బొబ్బిలి అర్బన్ లో కార్యక్రమమునకు సెక్టార్ సూపర్ వైజర్స్ ఎన్. ప్రభావతి, టి ఆర్ కోలనీ. రాజు, అప్పయ్యపేట. రామకుమారి, రావువారి విధి అంగన్వాడీ సెంటర్స్ లో జరిపించిరి. ఈ కార్యక్రమం లోస్కూల్ టీచర్స్, ఏఎన్ఎం. ఆశ. అంగన్వాడి టీచర్లు. కోలనీ లో వార్డు కౌన్సిలర్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఆగష్టు 2, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో మాటఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది.ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గాని కి సంబంధించి ఈ పథకాన్ని బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన), బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు కలిసి ప్రారంభించారు. బొబ్బిలి నియోజకవర్గంలో మొత్తం 35,054 మంది రైతులు ఈ పథకం పొందనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ24.14 కోట్లను మంజూరు చేసారన్నారు. ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో మాట ఇచ్చిన విధంగాలి ముఖ్యమైన హామీని అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రైతుల వ్యవసాయ అవసరాల నిమిత్తం రూ20,000/- లను మూడు విడతలుగా రైతులకు అందిస్తామని, మొదటివిడతగా రూ7,000 లను రైతుల ఖాతాల్లో జమచేయనున్నట్లు తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతుకి, అటవీ భూమి సాగు చేసే రైతులకు మరియు దేశంలోనే మొదటిసారిగా కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.అలాగే, ప్రతిపక్ష పార్టీ వారు ఎరువుల విషయంలో కృత్రిమ కొరతను సృష్టించి రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని, అటువంటి వాటిని రైతులు నమ్మవద్దని అన్నారు. గత ప్రభుత్వం హయాములో ఈ సమయానికి కేవలం 2800 టన్నుల ఎరువులు సరఫరా చేస్తే, కూటమి ప్రభుత్వం ఇప్పటికి 4500 టన్నుల ఎరువులను సరఫరా చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి, రైతులందరికీ కావలసిన ఎరువులు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల రైతులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు శ్రీ అల్లాడ భాస్కరరావు మరియు చింతల రామకృష్ణ , రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ శ్రీ రౌతు రామూర్తినాయుడు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ శ్రీ రాంబర్కి శరత్, ఏఎంసీ చైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు, తెర్లాం ఎంపీపీ మరియు జెడ్పీటీసీ ప్రతినిధి శ్రీ నర్సుపల్లి వెంకటేష్, గున్నతోటవలస సర్పంచ్ శ్రీ సింగనపల్లి ఈశ్వరరావు, రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు కరణం భాస్కరరావు, ఏఓ లు మజ్జి శ్యాం సుందర్, శ్రీనివాసరావు,ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట



**సీతంపేట ఆగష్టు 2 మేజర్ న్యూస్:** సీతంపేట గ్రామపంచాయతీలో నూతనంగా మంజూరైనటువంటి స్పోజ్ పెన్షన్స్ ను గౌరవ పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది సదరు సందర్భాన్ని ఉద్దేశించి కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలియజేశారు సదురు కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బిడ్డికి సంధ్యారాణి , ఐ టి డి పి కోఆర్డినేటర్ ఇమరిక పవన్ , కూటమి నాయకులు ప్రసాద్, మోజూరు తేజోవతి , చంద్రశేఖర్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పింఛన్లు పంపిణీలో టిడిపి వర్గాల మధ్య రగడ..

## సోషల్ మీడియా గ్రూపుల్లో హల్చల్ చేసిన ఆడియో సంభాషణ



**మక్కువ , ఆగస్టు 2,( మేజర్ న్యూస్) :** కొత్తగా మంజూరైన.. కేవలం రెండు పింఛన్లు పంపిణీ విషయంలో అధికార టిడిపి పార్టీకి చెందిన రెండు వర్గాల వ్యక్తుల మధ్య రగడ ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. సాలూరు నియోజకవర్గ పరిధిలో గల మంత్రి గుమ్మడి సంధ్యారాణి అనుచర వర్గం లో జరిగిన ఈ రగడ.. ఆ పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలు బహిర్గతం చేసేయనే చెప్పాలి. నియోజకవర్గ పరిధిలో గల మక్కువ మండలం , కొయ్యనపేట గ్రామానికి కొత్తగా రెండు విడి పెన్షన్లు మంజూరైనాయి. మంజూరైన విడో పింఛన్లు పంపినీ కార్యక్రమం మత్స్య శాఖకు చెందిన ఓ గ్రామ సచివాలయ ఉద్యోగి చేపట్టారు. ఇందులో భాగంగా సదరు ఉద్యోగి గ్రామ తెలుగుదేశం నాయకులైన కొయ్యాన కాశీ విశ్వనాథం కి , గ్రామ సర్పంచ్ పోల ఉమామహేశ్వర కి పింఛన్ల పంపిణీ విషయమై సమాచారం అందించి వారి ద్వారా కార్యక్రమం చేపట్టినట్టు సదరు టిడిపి నాయకుడిగా చెప్పుకునే వ్యక్తి చేసిన సంభాషణ బట్టి అవగతం అవుతుంది. అదే గ్రామానికి చెందిన మరో టిడిపి వ్యక్తి (కొయ్యన కాశీ విశ్వనాథముకు ప్రత్యర్థి అని ఈ సంభాషణ బట్టి తెలుస్తుంది.) సదరు పింఛన్ల పంపిణీ చేపట్టిన ఉద్యోగితో సంభాషణ వివరాలను పరిశీలించగా... టిడిపి నాయకుడిగా చెబుతున్న వ్యక్తి .. పింఛన్లు పంపిణీ చేసిన మత్స్యశాఖ ఉద్యోగితో మాట్లాడుతూ..నీవు పింఛన్ల పంపిణీకి ఎవరికి చెప్పావు.? కరెక్టుగా చెప్పు . నాకు ఇక్కడ సమస్య ఏంటంటే.? మేడం గారు.. మాకు , టిడిపి కార్యకర్తలు వెళ్లి , మనం ఇచ్చిన పెన్షన్లు మన ఆధ్వర్యంలో సద్దాలి అని స్టిక్ ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చారు మేడం గారు. అవతల ఉద్యోగి దీనికి ఎస్సార్.. ఎస్సార్.. అంటూ సమాధానం ఇస్తున్నారు. అందుకు టిడిపి నాయకుడిగా చెప్పుకుంటున్న వ్యక్తి.. ఓకేనా..మీకు కొయ్యనపేట తెలియదు అనుకోండి. మీరు రాగానే.. ఎవరికి ఇన్ ఫార్మ్ చేయాలి.? కొయ్యనపేటలో టిడిపి లీడర్ ఎవరని , ఆయన నెంబర్ ఏటని , మీ అధికారుల దగ్గర మీరు తీసుకోవాలి. కదా.! మీరు తీసుకున్నారా అలాగా.? ఇవతల ఉద్యోగి.. తీసుకున్నాను సార్.. అంటూ దీనంగా బదులిచ్చారు. టిడిపి నాయకుడిగా చెప్పుకున్న వ్యక్తి , ఎవరు నెంబర్ తీసుకున్నారు.? ఎవరు చెప్పారు.? మీకు అలా ఇమ్మని. ఇవతల ఉద్యోగి బదులిస్తూ.. కొయ్యన పేట వైయస్సార్సీపి సర్పంచ్ గారికి చెప్పాను సార్. ఇంకొకరు టిడిపి నాయకులు ఆయన పేరు ఒకసారి అంటూ తడపడగా , అవతల నుండి మాట్లాడిన టిడిపి నాయకుడిగా చెప్పుకునే వ్యక్తే కాశీ విశ్వనాథమా.? అని చెప్పడం జరిగింది. అందుకు అవును అన్న ఉద్యోగితో , టిడిపి నాయకుడిగా చెప్పుకున్న వ్యక్తి.. ఆయనే కదా .! (అంటే కాశీ విశ్వనాథమే కదా.!) వారిద్దరిని తీసుకువచ్చి వారి సమక్షంలో ఇవ్వండని చెప్పారు కదా మీకు.! అందుకు పింఛన్లు పంపిణీ చేసే ఉద్యోగి ఎస్సార్ అంటూ సమాధానం చెప్పడం జరిగింది. అవతల వ్యక్తి .. అదే కదా జరిగింది వాస్తవం. పింఛన్ల పంచే ఉద్యోగి అదే సార్..అంటూ , మాకు సెక్రటరీ గారు వాళ్ళిద్దరకు ఇన్ఫార్మ్ చేసి చేసేయండి . అలాగే మా వెల్ఫేర్ అసిస్టెంట్ గారు ఉన్నారు కదా సార్.! అని చెబుతుండగా.. టిడిపి నాయకుడిగా చెప్పుకుంటున్న వ్యక్తి జోక్యం చేసుకొని , నేను అనేది.. మాకు అవన్నీ అనవసరం లేదు గురూ..! ఓకే , నేను చెప్పింది విను . ఇవతల ఉద్యోగి..ఆ సార్. అవతల టిడిపి నాయకులు చెప్పుకునే వ్యక్తి.. నేను చెప్పింది క్లియర్ గా విను. మాకు , మా మేడం చెప్పింది. యాజే టిడిపి ప్రభుత్వం హయాంలో కొత్త పెన్షన్లు ఎలిజిబులిటీ అనేది మా మేడం గారు హయాంలో , ఆవిడ తెచ్చిన పెన్షన్లు అవి . ఆవిడ తెచ్చినవి అంటే.? టిడిపిలో ఉన్న ప్రతి కార్యకర్త కష్టం అది. అలాంటి టైములో నీలాంటి , నాలాంటి వారు ఫెన్షన్ సర్దడానికి వచ్చినప్పుడు , ఫస్ట్ అక్కడ టిడిపి లీడర్ ఎవరు.? వారి పేరేంటీ.? వారి సమక్షంలో ఇవ్వవలసిన ప్రోటోకాల్ మీకు ఉంది . (అంటే ఇక్కడ కొయ్యన కాశి నాయుడు టిడిపి నాయకుడు కాదా.?) నేనిప్పుడు రంగు నాయుడు ఇంటికి వెళ్లి , నేను నా టిడిపి జెండా పట్టుకుని డైరెక్ట్ గా వెళ్ళగలనా.? ఎందుకు వెళ్ళలేను.? నాకంటూ ఒక ప్రోటో కాల్ ఉంది. ఆయనకంటూ ఒక ప్రోటో కాలు ఉంది. మరి ఇక్కడ కొయ్యాన కాశినాయుడు టిడిపి లీడరునని చెప్పి , వైసిపి వారిని పిలిపించి పెన్షన్ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని.? ఆయనకు మీకు ఏమి జరిగింది.? కొయ్యన కాశినాయుడికి ఫోన్ చేయడం రైట్.! ఆయన వాళ్ళ ఇద్దరినీ పిలిపించమని పెన్షన్లు ఇవ్వమన్నాడు రైట్.! అంతే కదా.. ఓకే బాయ్.! తర్వాత మాట్లాడుకుందాం అంటూ.. సదర ఉద్యోగికి పై తన ప్రతాపం చూపించారు. అవతల ఉద్యోగి సార్.. సార్ అంటూ.. బిక్కుబిక్కుమంటూ సమాధానం ఇస్తున్నప్పటికీ , ఆయన మాట వినకుండా టిడిపి నాయకుడిగా చెప్పుకునే వ్యక్తి చెడామడా వాయించి అధికార పార్టీ బలాన్ని చూపించడం విశేషం.! కాకపోతే అదే గ్రామానికి చెందిన కొయ్యాన కాశి నాయుడు కూడా తెలుగుదేశం పార్టీ అయినప్పటికీ , ఒకే పార్టీలో ఉన్న మరో సీనియర్ నాయకుడి పై ఈ విధమైన సంభాషణ చేసుకొని సోషల్ మీడియాలోకి ఎక్కడ విశేషం. దీనిని బట్టి అధికారి పార్టీ కార్యకర్తల మధ్య గల అంతర్గత కలహాలు బట్టబయలువుతున్నాయని పలువురు అనుకుంటున్నారు.?

# ఆదివాసీ హక్కులను పరిరక్షించుకోవాలి

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో లక్ష్మణ మూర్తి



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 2,(మేజర్ న్యూస్):** ఆదివాసి హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్క గిరిజనుడు పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఏపీ గిరిజన సంఘం నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొలక లక్ష్మణ్ మూర్తి పిలుపునిచ్చారు. శనివారం గుమ్మలక్ష్మీపురం మండలం, గొరడ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఆదివాసీలు ఎక్కడున్నా వారి హక్కుల పరిరక్షణకు పాటు పడవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. గిరిజనుల హక్కులను సాంప్రదాయ ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఆదివాసీల ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు సమైక్యంగా ఉండి హక్కుల పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఆదివాసీలంతా సమైక్యంగా ఉంటేనే ఏదైనా సాధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఏటా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఈనెల 9వ తేదీన జరుపుకుంటున్నామని, ఈ మేరకు ముందస్తుగా మన గిరిజన ప్రాంతంలో ఈ సంబరాలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ మేరకు యువత ఉద్యోగులు గిరిజన మహిళలు స్వచ్ఛందంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాల్లో ప్రతి గ్రామంలోనూ జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలు చేసిన కళానృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముందు ఆదివాసి జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన నాయకుల మందంగి రమణ, ఆదివాసి గిరిజన సంఘం ట్రెజరర్ మండంగి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రామస్వామి, జాయింట్ సెక్రెటరీ భూషణ్, ఉత్సవ కమిటీ పి.శ్రీను, లోవముతా ఆదివాసి,కమిటీ అధ్యక్షులు జమ్మయ్య,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జియాలజీ అధికారిపై

# చర్యలు తీసుకోవాలి

### క్వారీ యజమానుల డిమాండ్

**పార్వతీపురం, ఆగష్టు 02, మేజర్ న్యూస్ :** అక్రమార్కులకు పాల్పడుతూ, కోట్లాది రూపాయిల అక్రమాస్తులు సంపాదించిన మరియు గతంలో సస్పెండ్ అయి, క్వారీ యజమానులను వేధింపులకు గురిచేస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ మైన్స్ & జియాలాజి అధికారి అంబాల శ్రీనివాసరావుపై ఏసీబీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని జిల్లా క్వారీ యజమానులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబాల శ్రీనివాసరావు అను వారు ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ మైన్స్ & జియాలాజి అధికారిగా పనిచేస్తున్నారు. ఇతను ఇక్కడ ఉద్యోగంలో చేరినప్పటి నుండి మా ప్రాంతంలోని క్వారీ యజమానులను బెదిరించి పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. గతంలో సదరు అంబాల శ్రీనివాసరావు రాజమండ్రి పనిచేస్తున్నాప్పుడూ ఇసుక విషయంలో 5కోట్ల రూపాయిల కుంభ కోణం చేయడంతో ప్రభుత్వం వీరిని 4సంవ త్సరాలు పాటు సస్పెండ్ చేసింది. అంతేకాకుండా వీరు ఎక్కడ పనిచేసినా ప్రాంతంలోని క్వారీ యాజమానులను బెదిరించి లెక్కకు మించిన అక్రమస్థులు కూడబెట్టారన్నారు. అంతేకాకుండా నేటికీ సదరు అంబాల శ్రీనివాసరావు కొంతమంది వైకాపా పెద్ద నాయకులతో కుమ్మక్కై మా క్వారీ యజమానులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారన్నారు. దీనితోపాటు ఈ అధికారి తన ప్రొమోషన్స్ కోసం సర్వీస్ రికార్డును ఫోర్జరీచేసి కొత్త సర్వీస్ రికార్డును తయారుచేసి విషయం సదరు శాఖలోని అధికారులకు తెలుసినా ఇతని పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అంతేకాకుండా క్వారీ యజమానులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేసి పార్వతీపురంలోని మైన్స్ కార్యాలయంను మరియు తన నివాసంలో ఫర్నిచర్ ను, ఏసీ లను కొన్నారన్నారు. ఇతను తన కార్యాలయంలో అసలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు సరికదా ఇద్దరు ప్రైవేటు దళారులను పెట్టుకొని డబ్బులు వసూళ్లు రూపాయిల వారితోనే చేస్తున్నారన్నారు. కోట్లాది అక్రమాస్తులు సంపాదించి గతంలో సస్పెండ్ అయి, క్వారీ యజమానులను వేధింపులకు గురిచేస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ మైన్స్ %డ% జియాలాజి అధికారి అంబాల శ్రీనివాసరావుపై ఏసీబీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్మశాన వాటికను పాడు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## కొండవీది యూత్ ఆధ్వర్యంలో పరిశుభ్రం చేసిన వైనం



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 2,(మేజర్ న్యూస్):** గుమ్మ లక్ష్మీపురం గ్రామ శివార్లలో ఉన్న స్మశాన వాటికను పరిశుభ్రంగా ఉంచుకుందామని, దానిని ఎవరైనా పాడు చేసినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ బోత్తాడ గౌరీ శంకర్రావు హెచ్చరించారు. శనివారం కొండవీధి (కొమరం భీమ్ యూత్) ఆధ్వర్యంలో స్మశాన వాటిక పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శంకర్రావు మాట్లాడుతూ... స్మశాన పరిసరాల్లో మద్యం సేవించడం తగదనీ, అలాగే స్మశాన వాటిక పరిసరాలను పాడుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నాడు. గ్రామ స్మశానవాటిక ప్రాంతం అనేకమంది దాతల సత్కార్యాల ఫలితంగా ఏర్పడిందనీ,మొదటగా గ్రామానికి చెందిన కీర్తిశేషులు కింతలి మాలతమ్మ జ్ఞాపకార్థంగా షెడ్ నిర్మించబడిందనీ, ఆ తర్వాత వైశ్య సంఘ సభ్యుల సహకారంతో కనెక్టింగ్ షెడ్ నిర్మాణం చేయబడిందన్నారు.అలాగే కొత్తకోట విష్ణుబాబు ఆధ్వర్యంలో బోరు తవ్వించి, దహన సంస్కారాల కోసం ప్లాట్‌ఫామ్‌ను కీర్తిశేషులు బొరిగి శేషాచలం మరియు బొరిగి తిరుపతి మాస్టారు నిర్మించారన్నారు. పరిసరాలను శుభ్రంగా, పౌరాణికంగా నిలుపుటకు కొత్తకోట గోవిందు కిషోర్ కైలాస నాథుని విగ్రహ ప్రతిష్ట నిర్వహించారనీ,ఇంతమంది దాతలు ప్రజాసేవ దృక్పథంతో నిర్మించిన పవిత్ర ప్రాంతంలో కొందరు మద్యం తాగుతూ, చెత్త వేస్తూ పరిసరాలను పాడు చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్యనీ అన్నారు.ఇలాంటి చర్యలు మానవీయతకీ, సాంఘిక విలువలకీ విరుద్ధమని,ఇకపై ఇక్కడ ఇటువంటి పనులు జరిగితే సంబంధితులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని గ్రామ యువత తరపున గ్రామ సర్పంచ్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం స్మశాన వాటిక పరిసరాలను పరిశుభ్రం చేసిన కొమరం భీమ్ యువత బృంద సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూనగంజి కృష్ణారావు,బొమ్మిక అనిల్, జీ.రమేష్, మౌళి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.


# కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో తల్లిపాలు వారోత్సవాలు



**గరుగుబిల్లి, ఆగస్టు 2 ,మేజర్ న్యూస్:** కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఈనెల 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గౌట్టాపు సుగుణ కుమారి వెల్లడించారు.ఈమేరకు శనివారం కొమరాడ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొమరాడ , గరుగుబిల్లి, మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు యొక్క ప్రాముఖ్యతను తెలియ జేసేందుకు అదేవిధంగా పౌష్టికాహా రంపై మరింత అవగాహన కల్పించేం దుకు ర్యాలీలతో పాటు గర్భిణీలు, బాలింతలతో సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. పౌష్టికాహార ప్రదర్శనలో భాగంగా కాయకూరలు ,ఆకుకూరలు, పళ్ళు, తదితర వాటిని ప్రదర్శించడంతో పాటు పౌష్టికాహారం యొక్క ఆవశ్య కతను వైద్య సిబ్బందితో పాటు, అంగన్వాడీ సిబ్బంది తెలియజేయ డం జరుగుతుందన్నారు.తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రాజెక్ట్ అధికారి గౌట్టాపు సుగుణ కుమారి పేర్కొన్నారు.తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా వారం రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామన్నారు.

# అన్నదాత సుఖీభవ ఆర్థిక సహాయం అందని రైతులు అధైర్య పడకండి

## ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికమతం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులైనప్పటికీ సాంకేతికపరమైన తప్పుల వలన ఆర్థిక సహాయం అందని రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు భరోసా ఇచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం నియోజకవర్గంలో 50 వేల 338 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఆర్థిక సహాయం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన రైతులు కు ఈ పథకంలో ఆర్థిక సహాయం అందని యెడల సచివాలయాల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. వీరికి తగిన విచారణ చేపట్టి ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి ఏడాదికి మూడు విడతలగా రైతులకు 20 వేల రూపాయలు చొప్పున పెట్టుబడి సహాయం అందజేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో అమలకు ఎన్ని అవాంతరాలు ఎదురైన అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎండిఓ సీతారామస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు బి జె పి మండల అధ్యక్షుడు గూటాల చిన్న రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార యువతికి కానిస్టేబుల్



**నక్కపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలం లో బంగారమ్మపేట గ్రామంలో మత్స్యకార యువతికి గంటా గంగోత్రి కి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ విడుదల చేసిన తుది ఫలితాలలో కానిస్టేబుల్‌గా ఎంపిక అయ్యింది. మత్స్యకార కుటుంబం నుంచి వచ్చిన గంగోత్రి చదువు పై ఎక్కువగా మక్కువ చూపుపించేది.నా విజయానికి స్ఫూర్తి మా అన్నయ్య వెంకటేష్ అన్నారు. గ్రామంలో ఉన్న పెద్దలు, నాయకులు కానిస్టేబుల్ గా ఎంపిక అవ్వడం వలన హర్షం వ్యక్తం చేశారు. మన గ్రామానికి, రాష్ట్రానికి తల్లిదండ్రు లకు మంచి పేరు తేవాలని కోరారు.

## మండలంలో స్వర్ణ పంచాయితీ డేటా ఎంట్రీ పూర్తి

### ఎండిఓ సీతారామస్వామి.



**రావికమతం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలో 28 పంచాయతీలలో స్వర్ణ పంచాయితీ డేటా ఎంట్రీ పూర్తయిందని ఎండిఓ సీతారామస్వామి శనివారం తెలిపారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో నివాస గృహాలు, పరిశ్రమలు , ఇతర సంస్థలు కు సంబంధించిన వివరాలను, యజమానుల ఆధార్ నెంబర్లను, ప్రస్తుతం విధించిన ఇంటి పన్ను డిమాండ్, తదితర వివరాలు ను ప్రభుత్వం రూపొందించిన స్వర్ణ పంచాయితీ యాప్ లో అప్లోడ్ చేయాల్సివుందన్నారు. ఈ మేరకు మండలంలో 28 పంచాయతీల సిబ్బందిని చైతన్య పరచి 17 వేల 113 ఇళ్ళు, పరిశ్రమలు సంస్థలు కు సంబంధించిన వివరాలు అప్లోడ్ చేశామని తెలిపారు. దీంతో నూరు శాతం ఎంట్రీ పూర్తి చేసిన మూడోవ మండలంగా రావికమతానికి జిల్లాలో గుర్తింపు వచ్చిందని ఎండిఓ చెప్పారు. ఈ వివరాలు ఆన్లైన్లో పొందుపరచడం వలన పంచాయతీల పరిధిలో నిధుల దుర్వినియోగానికి ఆస్కారం లేదన్నారు. వీటితోపాటు వివిధ పద్ధతుల కింద పంచాయతీలకు కేటాయించే నిధులు వివరాల కూడా ఈ యాప్ లోనే అప్లోడ్ చేస్తామన్నారు.

### పూడిమడక మత్స్యకార యువకులు

## నలుగురు కానిస్టేబుళ్లగా ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థ




**అచ్యుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం:ఏపీ పోలీస్ కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం తుది ఫలితాలు విడుదల చేసింది. ఈ మేరకు అచ్యుతాపురం మండలం మత్స్యకార గ్రామమైన పూడిమడక నుంచి మేరుగు అచ్యుతరావు,చోడిపల్లి కృష్ణ ప్రసాద్,చోడిపల్లి యశ్వంత్,ఎరిపల్లి వసంతరావు అనే నలుగురు గంగపుత్రులు కానిస్టేబుళ్ల పోస్టులకు ఎంపికయ్యారు.నలుగురు మత్స్యకార యువకులు కానిస్టేబుళ్లగా ఎంపిక కావడంపై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**దేవరాపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ ఎంఎం ఎస్ పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను సిరిఔండేషన్ సభ్యులు సహకారంతో సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ సుజాత చేతుల మీదుగా శనివారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలలో ఉత్తీర్ణులైన వారు 9 వతరగతి నుండి ఇంటర్మీ డియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున స్కాలర్షిప్ పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ సాంఘిక సంక్షేమ అధికారి ఆదిరెడ్డి చిన్న కన్నబాబు, అక్కుతాత, అచ్చం నాయుడు, ఉపాధ్యాయులు సుందరి, రాము నారాయణ మాధవి, సత్యవతి సూర్యప్రభ, కొటాన రాంబాబు మాస్టారు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## సంజీవని ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అన్నదానం



**మునగపాక, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలోని గంగాదేవి పేట గ్రామానికి చెందిన కాండ్రేగుల తులసిరాం కుమార్తె దాడి జయవాని హైదరాబాదులో సంజీవిని ఫౌండేషన్ ట్రస్ట్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మానవసేవే మాధవసేవ అన్న విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, దీనిలో భాగంగా శనివారం హైదరాబాద్ నీలోఫర్ చిల్డ్రన్ హాస్పిటల్ లోరోగులకు,బంధువులకు, అనాధలకు, సుమారు 300 మందికి అన్నదానం నిర్వహించారు, ప్రతినెలా మెడికల్ క్యాంపు, వస్త్ర దానం, అనేక రకాల సేవలతో పేదలకు అందించడం సంతృప్తినిస్తుందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు, లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా దాడి జయవాని పనిచేస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఎల్లపు సత్యనారాయణ, విల్లూరి రూపా దేవి, కే శ్యామల, కాండ్రేగుల శైలజ, ఆశ, కృష్ణవేణి, చారి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్నేహితుల దినోత్సవ సందర్భంగా

## బ్లడ్ డొనేషన్ క్యాంప్

### – మన నేస్తం వెల్ఫేర్ అసోసియేషన్



**ఆరిలోవ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** స్నేహితుల దినోత్సవం సందర్భంగా 3న ఆదివారం మన నేస్తం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమంతవాక, సంజీవిని మెడికల్ సెంటర్ వద్ద ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని గత ఎనిమిది సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. రక్తదానం చేయాలనుకునేవారు ఫోన్ నంబర్స్ 9290337666. 6281392909 సంప్రదించవలసిందిగా కోరారు.

# కూటమి ప్రభుత్వం పెంచుతున్న విద్యుత్ చార్జెలు

**- పెంచిన కరెంట్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి....**

**- ప్రజలపై పన్ను భారం, విద్యుత్ ఛార్జీల పెంపు,**

**అప్పులే చంద్రబాబు సంపద సృష్టి....**




**పాతపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై పన్నుల భారం, విద్యుత్ ఛార్జీల పెంపు, అధిక అప్పుల రూపంలో ప్రజలను పీడిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు కనీస ఉపశమనం కలిగించకుండా, ఇప్పటికే ఉన్న ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోందన్నారు. అధిక విద్యుత్ ఛార్జీల పెంపు సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, ఇది పూర్తిగా ప్రజల సంక్షేమానికి వ్యతిరేకమని అన్నారు.

చంద్రబాబు పాలన 'బాబు షూరిటీ.. బాదుడు గ్యారంటీ'లా ఉంది. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, విద్యుత్ చార్జీల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను నిలువునా దోచుకుంటోందన్నారు. "ఎన్నికల ముందు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, విద్యుత్ చార్జీలు పెంచమని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'సూపర్ సిక్స్', 'మీ భవిష్యత్తుకు మాది గ్యారంటీ' అని ప్రజలను నమ్మించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు,". ఒకేసారి విద్యుత్ చార్జీలు పెంచితే ప్రజలు తిరుగుబాటు చేస్తారని భావించి, విడతల వారీగా భారాన్ని పెంచుతున్నారన్నారు.

"చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు పెంచం, తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక తగ్గించకపోగా, ఎన్నడూ లేని విధంగా విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచారు. చంద్రబాబు అధికారంలో పెరిగినంతగా విద్యుత్ చార్జీలు ఏ ప్రభుత్వంలోనూ పెరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నది ఏదైనా ఉందంటే అది కరెంటు బిల్లు మాత్రమే," అన్నారు.

"ఎస్సీ, ఎస్టీ కాలనీలు అంధకారంలోకి వెళ్లిపోయాయి. గతంలో ఏ ప్రభుత్వం పెంచనంతగా ఛార్జీలు పెంచారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించగా, ఈ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసి ప్రజలను అంధకారంలోకి నెట్టేసింది. ప్రజల మీద వేసే భారాన్ని తగ్గించాలి. 'సూపర్ సిక్స్' అంటూ హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం మరోవైపు విద్యుత్ చార్జీల పేరుతో వారిని దోచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే వాడకంతో సమానంగా అదనపు చార్జీలను వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరిచేలా ప్రతి నెలా విద్యుత్ భారం పెరుగుతూనే ఉంది," ఈ చర్యలు చంద్రబాబు సంపద సృష్టికి దోహదపడుతున్నాయని, కానీ సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి. ప్రజలపై పన్ను భారం, విద్యుత్ ఛార్జీల పెంపు, అప్పుల పెంపు వంటి చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలి. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకుని, ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.

## నంద పాఠశాల పనితీరుపై డిఇఓ అసంతృప్తి



**అరకులోయ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని నంద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పనితీరుపై అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీరావు అసంతృప్తి వ్యక్తం చేశారు.మండల పరిధిలోని గన్నెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల,నంది వలస ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఇరిగాయి,నంద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు.అల్లూరి జిల్లా డిప్యూటీ డిఇఓ చెల్లయ్యతో కలిసి పాఠశాలలను తనిఖీ చేసిన ఆయన పాఠశాలల నిర్వహణ,ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీసారు. అదేవిధంగా పాఠ్యాంశాల బోధన,గిరిజన బాలబాలికల విద్యాభ్యాసంపై స్వయంగా ఆయన తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీరావు మాట్లాడుతూ నంద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయిని పనితీరు మెరుగ్గా లేదన్నారు.ఈ పాఠశాలలో ఆశించిన స్థాయిలో విద్యాబోధన జరగడంలేదని ఆకస్మిక తనిఖీలో గుర్తించినట్టు ఆయన చెప్పారు.నంద పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న లక్ష్మీకుమారి విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు చెప్పారని ఆయన తెలిపారు.ఇరిగాయి మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న గిరిజన చిన్నారులు వసతి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గుర్తించామన్నారు.గన్నెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల,నందివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు పలు సూచనలు చేసినట్టు అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీరావు తెలిపారు. అనంతరం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయాన్ని డీఈవో,డిప్యూటీ డీఈఓ సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది విశ్వనాథ్,గన్నెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వంతల.జానకమ్మ,సిఆర్పి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన బోధన అందించండి.. ఎంఈఓ.



**నరసన్నపేట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని శివరాంపురం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతరావు శనివారం తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయుని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని, విద్యార్థులకు వడ్డిస్తున్న తీరును గమనించారు. ప్రభుత్వ మెనూ ప్రకారము నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. వంటగది పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఆకుకూరల తోటను పరిశీలించి, మరిన్ని రకాల కాయగూర మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పి-4 ను ఉపాధ్యాయులపై రుద్దొద్దు...

**- బోధనేతర పనుల నుంచి విముక్తి కలిగించండి.**

**- 12వ పిఆర్సీ ఏర్పాటు చేయాలి.**

**- మధ్యంతర భృతి ప్రకటించండి.**



**నరసన్నపేట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పాఠాలు బోధించేందుకు అవకాశం లేకుండా బోధనేతర పనులు నిరంతరం బలవంతంగా రుద్దడం చాలా అన్యాయం అని శ్రీకాకుళం జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ బమ్మిడి శ్రీరామ్మూర్తి, సెక్రటరీ జనరల్ పి.ప్రతాప్ తెలిపారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఉపాధ్యాయుల ఆందోళన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ ధర్నా శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొప్పల భానుమూర్తి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ 12వ పిఆర్సీ ఏర్పాటు చేసి తక్షణమే 30% ఐఆర్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకుండా అనవసరమైన లేనిపోని కార్యక్రమాలతో దృష్టి మరల్చేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఫ్యాప్టో కో ఛైర్మన్ పూజారి హరిప్రసన్న మాట్లాడుతూ యోగాంధ్ర, తల్లిదండ్రుల కమిటీ మెగా సమావేశాలు గిన్నిస్ రికార్డుల కోసం నిర్వహించడం విద్యా వ్యవస్థ దౌర్భాగ్యం అని అన్నారు. వివిధ ఫ్యాప్టో సంఘాల నాయకులు వాల్తేటి సత్యనారాయణ, సీర రమేష్, టెంక చలపతిరావు, మజ్జి మదన్ మోహన్, యస్ వి రమణమూర్తి, బొడ్డేపల్లి మోహనరావు, పిసిని వసంతరావు తదితరులు మాట్లాడుతూ పి-4 కార్యక్రమంలో ఉపాధ్యాయులను బలవంతంగా భాగస్వామ్యం చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. నూతనంగా అప్గ్రేడ్ అయిన ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని, ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, హైస్కూల్ ప్లస్ లో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని, పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఆంగ్ల మాధ్యమంతో సమాంతరంగా తెలుగు మాధ్యమం కొనసాగింపు చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగులకు మూడు పెండింగ్ డిఎలు తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, కోత ధర్మారావు, బలివాడ ధనుంజయరావు, లండ బాబూరావు, బోనెల రమేష్, వాసుదేవరావు, వివిధ మండలాల నుంచి వచ్చిన వివిధ సంఘాల కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ.30లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**అచ్యుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం మార్టూరు గ్రామంలో శనివారం యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రూ.30లక్షల ప్రభుత్వ నిధులతో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామం బాగుండాలి, గ్రామస్తులంతా ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడూ చెబుతుంటారన్నారు.అందుకే నా నియోజకవర్గంలో మొట్టమొదటిగా ఎమ్మెల్యేగా గెలుపొందాకా నియోజకవర్గ వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు కె.వి.రమణ, కె.కె.వి.హరిబాబు,కె.హరీష్ లు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ జమ



**మునగపాక, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ద్వారా 2000,రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ 5000 రూపాయలు ఈరోజు రైతులకు ఖాతాలోకి జమ అవుతున్న సందర్భంలో నరేంద్ర మోడీ గారి వారణాసి నుంచిప్రసంగం లైవ్ లో నారా చంద్రబాబునాయుడు రైతు పొలాలలో మంచాలపై కూర్చుని వీక్షిస్తున్నారు అదే సందర్భంలో మునగపాక సచివాలయం నుంచి రైతులు & తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయం సిబ్బంది కూడా కూర్చొని వీక్షిస్తున్నారు రైతుల కళ్ళల్లో ఆనందంలో వెల్లి వెతుకుతున్నాయి అనుకున్న విధంగా చంద్రబాబు నాయుడు ఎలక్షన్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి అవుతున్నాయి, మండల వ్యవసాయ అధికారిని జోష్నా మాట్లాడుతూ మండల మొత్తం మీద లబ్ధిదారులు 9016 మంది, గాను నాలుగు కోట్ల నలభై లక్ష రూపాయలు నిధులు రైతులు ఖాతాలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జమ అయ్యాయని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీపీ జయలక్ష్మి, దాడి శివ, వెలగా మురళి,పెంటకోట శ్రీరామ్ మూర్తి,బీ ల లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.



**మెంటాడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలంలో జయతి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఐటీడీఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆరోగ్య కుటుంబ శాఖ సమన్వయంతో ఆగస్టు 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా పలువురు బాలింతలకు తల్లి యొక్క అంగన్వాడి కేంద్రం లో అవగాహన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎం కృష్ణవేణి మాట్లాడుతూ తల్లిపాలు శిశువులకు సహజ సిద్ధమైన యాంటీ బాడీలను పిల్లలకు అందిస్తాయని, వ్యాధులు ఇన్ఫెక్షన్లు సోకకుండా రక్షణ ఇస్తాయని, అలాగే పిల్లలకి అవసరమైన పోషకాలు అందిస్తాయని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు బెవర సుజాత,యవర్ణ రాద, దుల్ల మంగ, ఎర్రర్పు సూరిడమ్మ ఆశావర్కర్లు సతివాడ రాజేశ్వరి, దుల్ల సంతు పాల్గొన్నారు.

## దోపిడి కేసులో నిందితులు అరెస్ట్




**కశింకోట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కశింకోట మండలం పరవాడపాలెం గ్రామ జంక్షన్ వద్ద,ఇటీవల నూతనగుంటపాలెం గ్రామ పరిధిలో జరిగిన దారి దోపిడి కేసును విజయవంతంగా ఛేదించిన కశింకోట పోలీసులు,ఇద్దరు నిందితులను గుర్తించి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని అనకాపల్లి డి.ఎస్.పి ఎం శ్రావణి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ దర్యాప్తులో కశింకోట సిఐ అల్లు. స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సైలు.లక్ష్మణరావు, మనోజ్ కుమార్, లేడి హెడ్ కానిస్టేబుల్ ఎస్.మల్లీశ్వరి, కానిస్టేబుల్ శ్యామ్ కుమార్, అప్పల రాజు, శ్రీనివాసరావు, నరసింహమూర్తిలు సంఘటన స్థలంలోని సీసీ టీవీ పుటేజ్‌లను విశ్లేషించటం, నిందితుల కదలికలపై ప్రత్యేక మానవ నిఘా ఉంచటం ద్వారా పోలీసులు నిందితులను గుర్తించారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతున్నది. దారిదోపిడి దొంగతనాలకు పాల్పడిన నిందితులు పాయకరావు పేట మండలం నామవరం గ్రామానికి చెందిన కేశవ పవర్, రాహుల్ పవర్లని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని చెప్పారు.ప్రజల సహకారంతో ఇలాంటివి జరగకుండా కట్టడి చేయడానికి పోలీసు విభాగం కట్టుబడి ఉన్నదని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన పక్షంలో వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పి. శ్రావణి, సి ఏ అల్లు స్వామినాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కశింకోట ప్రజలు వారి ఇల్లు, షాప్ లకు సీసీ కెమెరా లు అమర్చుకొని, నేరములు ట్రేస్ చేయుటలో తమ పాత్ర పోషించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న 50 లక్షలు విలువచేసే గంజాయి పట్టివేత

**- గంజాయి ఒరిస్సా నుండి తమిళనాడు తరలిస్తున్నట్టు గుర్తించిన పోలీసులు - గంజాయి అక్రమ రవాణకు పాల్పడిన వారిలో నలుగురి అరెస్ట్, ముగ్గురు పరారీ**



**కశింకోట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కశింకోట లో స్థానిక సత్యనగర్ కాలనీ మలుపు వద్ద అక్రమంగా మహేంద్ర స్కార్పియో వాహనంలో తరలిస్తున్న 50 లక్షల విలువ చేసే 262 కేజీల గజాయిని పట్టుకున్నారని అనకాపల్లి డిఎస్పి ఎం. శ్రావణి శనివారం కశింకోట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గంజాయిని ఒరిస్సా రాష్ట్రం నుండి తమిళనాడుకు తరలిస్తున్నట్టు గుర్తించామని తెలిపారు. గంజాయి రవాణాకు పాల్పడిన వారిలో నలుగురిని అరెస్టు చేసామని చెప్పారు. వారిలో మరో ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితుల నుండి మహేంద్ర స్కార్పియో కారు, టీవీఎస్ స్కూటీ, నాలుగు సెల్ ఫోన్లు, 3200 నగదును స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి శ్రావణి తెలిపారు.

## అమలు కాని హామీలతో కూటమి మోసం : మాజీ ఎంపీ



**చీపురుపల్లి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు టీడీపీ నేతలు అమలుకు నోచుకోని హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిందని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆరోపించారు. మండలంలోని అలజంగి, మెట్టపల్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమం శనివారం వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడులు పాల్గొని ప్రసంగించారు. సూపర్‌సిక్స్ హామీలు మాటల్లోనే గానీ అమలు కాలేదని, చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోయామంటూ ప్రజలు బోరు మంటున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు హామీలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. కార్యక్రమం లో వైసీపీ నాయకులు దన్నాన జనార్ధన్, బెల్లాన త్రినాథరావు, చందక శ్రీనివాసరావు, ఎంపీటీసీ మీసాలఈశ్వరావు రాజు, అధికారుల శ్రీనుబాబు, మీసాల ఈశ్వరావు, మీసాల శ్రీనివాసరావు, ముళ్ళు యజ్ఞం నాయుడు, కుమార్, రాము వెంకీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో 370 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు

**- నలుగురి అరెస్టు.. మరో నలుగురు పరారీ**

**- గంజాయి విలువ కోటికి పై మాటే..**

**- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు**

**నర్సీపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కార్లు, ఒక స్కూటీలో అక్రమంగా తరలిస్తున్న 370 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని, నలుగురిని అరెస్టు చేశారు. శనివారం మాకవరపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఈగల్ డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సమాచారం మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై పి. దామోదర్ నాయుడు, నర్సీపట్నం రూరల్ ఎస్సై పి. రాజారావు, గొలుగొండ ఎస్సై పి .రామరావు, సిబ్బంది శనివారం ఉదయం రాచపల్లి జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎర్టిగా. షిఫ్ట్ డిజైర్ రెండు కార్లు, స్కూటీ మీద వస్తున్న వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించారని, వారిలో ఇద్దరు వ్యక్తుల్లో ఒకరిని, అలాగే కారులో పారిపోతున్న ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులను, మరో కారులో నుంచి పారిపోతున్న ముగ్గురు వ్యక్తుల్లో ఒకరిని మొత్తంగా నలుగురిని పట్టుకున్నట్లు తెలిపారు. మరో నలుగురు వ్యక్తులు తప్పించుకుని పారిపోయారని తెలిపారు. రెండు కార్లను తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయిని మధ్యవర్తుల సమక్షంలో తూకం వేయగా 370 కిలోలు ఉందన్నారు. ఈ గంజాయి విలువ కోటి రూపాయలకు పైగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సంఘటనలో నర్సీపట్నం ధనిమిరెడ్డి వీధికి చెందిన బంగారు శివ(28), రోలుగుంట మండలం ఎంకే.పట్నంకు చెందిన సబ్బవరపు నాయుడు(26), రోలుగుంట మండలంకు చెందిన పంచాడ అప్పలనాయుడు(37), నర్సీపట్నం మండలం నీలంపేటకు చెందిన పోలిరెడ్డి దుర్గాప్రసాద్(27) లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి గంజాయితోపాటు 5 మొబైల్ ఫోన్లు, రెండు కార్లు, ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయన్నారు. ఒరిస్సాలోని చిత్రకొండ నుండి అల్లూరి జిల్లాలోని చింతపల్లి అటవీ ప్రాంతం మీదుగా హైదరాబాద్ కు గంజాయిని అక్రమంగా వీరు తరలిస్తున్నారని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి ముద్దాయిలను కోర్టులో హాజరపరుస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై దామోదర నాయుడు, నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావు, గొలుగొండ ఎస్సై రామారావు సిబ్బంది పాల్గొన్నారు. కాగా భారీ ఎత్తున గంజాయి పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ టీం ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారని, త్వరలో వారికి అవార్డులు అందజేయనున్నారని ఆయన తెలిపారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట


## -అన్నదాత సుఖీభవ
## - పీఎం కిసాన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ గ్రీష్మ



**ఆమదాలవలస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను కల్పిస్తుందని ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు యొక్క సంక్షేమం వారి ఆకాంక్షలను నెరవేర్చేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ఎప్పుడు అన్నదాతలకు అండగా నిలుస్తారని అన్నదాత సుఖీభవ పథకంతో రైతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని ఇది కూటమి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధని తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం అవుతోందని చెప్పారు. రాష్ట్రంలో 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ.3,174.43 కోట్లు జమ కానున్నాయని చెప్పారు. ఆమదాలవలస నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా 33 వేల మంది లబ్ధిదారులైన రైతు సోదరులకు 22 కోట్ల రూపాయలు మొదటి విడతగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతాంగాన్ని విస్మరించారని, రైతన్నలకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించలేదని విమర్శించారు. రైతన్నల ఫసల్ బీమా కూడా చెల్లించలేదని, రైతన్నలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వ్యవసాయానికి, రైతన్ననకి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తమ్మినేని గీత, నారాయణపురం ఆనకట్ట ఛైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నూక రాజు, టీడీపీ సీనియర్ నాయకులు మొదలవలస రమేష్ , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మ మాధవి, జనసేన పార్టీ సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, బిజెపి మండల అధ్యక్షులు చింతాడ అప్పారావు, ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం ఎమ్మెల్యే బగ్గు



**సారవకోట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బుడితి గ్రామం వద్ద శనివారం పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ అమలు కార్యక్రమం లోఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ దఫా దఫాలుగా నెర వేరుస్తామని హామీ ఇచ్చారు అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని ఒకపక్క కల్తీమద్యం దోపిడీ ఇసుక దోపిడీ భుదందా దోపిడీ అక్రమంగా సంపాదించుకున్నారని విమర్శించారు రైతులు బ్యాంకు ఖాతాల్లో నగదు మూడు విడతలుగా జమ చేస్తారని తెలియజేశారు విద్యా విధానంలో అనేక మార్పులు తెచ్చి నాణ్యమైన మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేస్తుందని ఉచిత ఇసుక ఇస్తుందని ఈనెల 15 నుండి స్త్రీలకు ఉచిత బస్సు రవాణా ఆమలుకల్పిస్తుందని రాష్ట్రం 67 సంవత్సరాలు క్రితం నుండి ఆర్థిక సంక్షోభం లో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు ఒకపక్క అభివృద్ధి ఒకపక్క సంక్షేమం చేయిస్తున్నారని ఒకపక్క ప్రాజెక్టులు నిర్మాణ పనులు పూర్తి చేసి ఆదుకుంటున్నారని ఈ సమావేశంలో ప్రసంగించారు సొంత భూమి డి పట్టా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తున్నారని తెలియజేశారు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడ్డారని ప్రసంగించారు సారవకోట మండలం కు సంబంధించి ఎనిమిది వేల 961 మంది రైతులకు 592.25 లక్షల రూపాయలు మొదటి విడుదల నిధులు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.

## ఆర్థిక సంక్షోభంలోనూ రైతు సంక్షేమం...
### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఆగస్ట్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం నెలకొందని అయినప్పటికీ రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్ళటం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో అన్నదాత సుఖీభవ పథక ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 6,874 మంది రైతులు ఉండగా వారికి ఐదు కోట్ల 58 లక్షల 98 వేల రూపాయలు అందిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు , నరసన్నపేట,పోలాకి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , నరసన్నపేట ,పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్లు ఇసా అప్పారావు ,భైరి భాస్కరరావు, సూరపు నారాయణదాసు , మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి , మాజీ సర్పంచ్లు శిమ్మ జగన్నాధం , గొద్దు చిట్టిబాబు , ముద్దాడ అప్పలనాయుడు , శిమ్మ లక్ష్మణరావు ,పంగ బావాజీ నాయుడు ,ముంజి శ్రీరాములు , చిన్నబాబు ,చింతు పాపారావు , చెట్టు కృష్ణమూర్తి ,తహశీల్దార్ ఎంపీడీవో ,వ్యవసాయ శాఖ ఏడి ఎల్ వెంకట మధు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్ , తహసిల్దార్ సత్యనారాయణ , ఏవో సూర్య కుమారి , సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య 147వ జయంతి
### ఆదర్శప్రాయులు పింగళి వెంకయ్య...



**పోలాకి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు భారత జాతీయ పతాక రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య 147 వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు నందు ఆయన చిత్రపటం ముందు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ భరతావనిలో సగర్వంగా ఆవిష్కృతమయ్యే మువ్వన్నెల జాతీయ పతాకాన్ని రూపొందించినది ఒక తెలుగు వ్యక్తి కావడం గర్వకారణం అన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటంలో తమ ధన ప్రాణాలను త్యాగం చేసిన త్యాగదనుల చరిత్రను నేటి విద్యార్థులు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీహరి రావు, శాంతి, హేమలత ,జగన్ , బాడాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు
### - సూపర్ సిక్స్ అమలు లో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులు విడుదల
### - మీడియా సమావేశంలో తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట



**కొత్తూరు, ఆగస్టు, 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్ళని, కొత్తూరు మండలం మాతల ఆయన క్యాంపు కార్య లయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విధంగా అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రధాని మోడి రెండు వేల, రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేల రూపాయలు రైతుల ఖాతాల్లోనికి లాంచనంగా అందజేయడం జరుగుతుందని ఆయన సమావేశంలో వెల్లడి చారు. ఆరుగాలం కష్టించిన రైతులకు అన్నదాత సుఖీభవ మేలు చేకూర్చుతుందని అన్నారు. ఎన్నికలు హామీలల్లో భాగంగా సూపర్ సిక్స్ లో ఐదు పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు . ఉచిత ఇసుక, మూడువేల రూపాయల పెన్షన్ నాలుగు వేలకు పెంపు, ఉచిత గ్యాస్ సిలెండర్, కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి తల్లికి వందనం, ఐదవది అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో ఎటువంటి హామీలు ఇవ్వని వాటిని కూడ అమలు చేయడానికి ప్రభుత్వం సిద్దపడుతోందని, ఆగస్టు 7వ తేదీ నుండి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక ప్రక్క రాజధాని, మరోప్రక్క పోలవరం ప్రాజక్టు పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు, యస్ సి, యస్ టి లకు శ్రీరామ రక్షగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం వచ్చినవెంటనే గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడానికి పెద్ద పీట వేసిందని అన్నారు, గ్రామాల్లో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టిందన్నారు. గత ఐదు సంవత్సరాలనుండి గుంతలు ఏర్పడిన గోతులు పూడ్చడం జరిగిందన్నారు. ఇటీవల ముఖ్య మంత్రి చంద్రబాబు, లోకేష్ , ఇతర మంత్రులు, అధికార్లు సింగపూర్ పర్యటన వేలకోట్ల రూపాయలు రాష్ట్రనికి పెట్టుబడులు తీసుకొని రావడానికి కృషిచేశారని అన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### - ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు
### - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



**నర్సీపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కూటమి నాయకులు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నారని రాష్ట్ర శాసనసభస్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం మాకవరపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకం నిధుల విడుదల కార్యక్రమంలో మాట్లాడుతూ, ఏటా రైతులకుఅన్నదాత సుఖీభవ కింద మూడు దఫాలుగా రూ. 20వేలు అందజేస్తామన్నారు. ఎన్నికల ముందు గిట్టని కొందరు రైతుకు 20వేలు ఇస్తామంటే వెటకారం చేశారని, అయితే కూటమి ప్రభుత్వం ఇచ్చిన తర్వాత మాట నిలబెట్టుకుంటుందన్నారు. అన్నదాత సుఖీభవ కింద 46.80లక్షల మందికి ఈ పథకం ఇస్తున్నామని, అనకాపల్లి జిల్లాలో 2.31లక్షల మందికి రూ.161.70కోట్లు ఖర్చవుతుందన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, సర్పంచ్ అల్లంపల్లి శిరీష, నర్సీపట్నం ఆర్డీవో వి వి రమణ, తాసిల్దార్ , వ్యవసాయ అధికారులు, టిడిపి నాయకులు ఆర్ వై పాత్రుడు, సర్పంచ్ అల్లు నాయుడు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలాచార్యుల మృతి సాహిత్య రంగానికి తీరని లోటు



**విజయనగరం టౌన్, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విజయనగర సాహిత్య రంగానికి జె బి తిరుమలాచార్యుల మృతి తీరని లోటు అని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురు ప్రసాద్ ,డాక్టర్ జక్కు రామకృష్ణ పేర్కొన్నారు . సాలూరు కు చెందిన ప్రముఖ రచయిత సాహితీవేత్త ,వక్త , ప్రయోక్త జె బి తిరుమలాచార్యులు బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన తెలుగు సంస్కృత సాహిత్యాలలో విశేషమైన సేవలు అందించారని, ఎంతోమంది విద్యార్థులకు చదువుకునేందుకు సహాయం చేశారని, ఆ మానవతా మూర్తికి ఘనంగా నివాళులు అర్పించారు. గురజాడ అప్పారావు స్వగృహంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా తిరుమలాచార్యుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు కాగుపాటి నారాయణమూర్తి , ఎం.సుభద్ర దేవి, జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జీవి శ్రీనివాస్ ,రఘునందన ,భైరవభట్ల ఆదిత్య ,గురజాడ అప్పారావు వారసులు వెంకటేశ్వర ప్రసాద్ సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 149 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ



**విశాఖపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జాతీయ జెండా రూపకర్త పింగళి. వెంకయ్య 149వ జయంతిని పురస్కరించుకొని వన్ టౌన్ లోని స్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో 149 అడుగుల భారీ భారతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు., వన్ టౌన్ నందు ఉన్న స్వామి వివేకానంద సంస్థ నుండి, విక్టోరియా రాణి బొమ్మ వరకు భారీ ర్యాలీని, స్వామి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.%జ.వీ.ూ%. జహీర్ అహ్మద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య, 1921లో భారత జాతీయ పతాకాన్ని రూపొందించారన్నారు. ఆయన జయంతి సందర్భంగా, 149 అడుగుల జాతీయ జెండా ర్యాలీని ఈ సందర్భంగా నిర్వహించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆగస్టు 2 వ తేదీన కార్యక్రమాన్ని ఘనంగా స్వామి వివేకానంద సంస్థ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఆజాతీయ జెండా రూపకర్త అయినటువంటి పింగళి వెంకయ్య విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో, పార్లమెంటులో ప్రతిష్టించాలని, అలాగే ఆయన జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డాక్టర్ జహీర్ అహ్మద్ కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావుతోపాటు సంస్థ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లోని విఫలమైన కూటమి ప్రభుత్వం

### - మాజీ విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్



**ఆరిలోవ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు, 36,37 బూతుల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని అవార్డు కార్పొరేటర్, విశాఖ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ గడపగడపకు వెళ్లి బాబు చేస్తున్న మోసాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలపై మోపబడిన విద్యుత్ ఛార్జీలు అలాగే స్మార్ట్ మీటర్లు పెట్టబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ని మరిచి ఇప్పుడు స్మార్ట్ మీటర్లు ఇన్స్టాల్ చేసి ప్రజలపై విద్యుత్ చార్జీల రూపంలో అధిక భారాన్ని మోపి సామాన్య ప్రజల నుంచి అధిక చార్జీలు వసూలు చేయాలని చూస్తుంది అలాగే కనీసం మంచి నీటి సరఫరా చేయలేని పరిస్థిలో కూటమి ప్రభుత్వం వుంది అని అలాగే విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు, పసికందు నుంచి పండు ముసలి వరకు స్త్రీలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మగడ రమేష్ బూత్ కన్వీనర్లు పీతల అప్పలరాము, అడప అప్పలరాజు, నగరాల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కోరికను మోహన్ రావు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ జహంగీర్, కుంచంగి అప్పారావు, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ నాగు, మహిళా అధ్యక్షురాలు షాకిన, తూర్పు మైనారిటీ సెల్ అధ్యక్షులు మక్బుల్, గౌస్య,పద్మ, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత

# రైతులు అర్ధనగ్న ప్రదర్శన

### జి.కోడూరు క్వారీ మూసివేత కోసం
### 11 రోజులుగా నిరాహార దీక్ష



**నర్సీపట్నం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం జి.కోడూరు సర్వే నెంబర్ 332లో ఉన్న క్వారీని మూసివేయాలని డిమాండ్ చేస్తూ దళిత రైతులు 11 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు. అయినప్పటికీ నాయకులు . ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఏఐ బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో జి.కోడూరు దళిత రైతులు మరియు ప్రజాసంఘాలు నర్సీపట్నం అబిద్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు.అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిర్వహించిన ఈ ప్రదర్శనలో, రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. 11 రోజులుగా ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని,వారు కేవలం ధనవంతులు మరియు మైనింగ్ మాఫియా కోసం మాత్రమే పనిచేస్తున్నట్లు ఉన్నదని తెలిపారు. దళిత రైతులమైన మాకు న్యాయం చేయకుండా,మీ చావు మీరే చావండి అన్నట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మైనింగ్ మాఫియాకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రాబోయే రెండు మూడు రోజుల్లో నర్సీపట్నంను స్తంభింపజేస్తామని ఆందోళనకారులు హెచ్చరించారు.

## దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సబ్బవరం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో నేడు మొదటి సంవత్సరం 5 సంవత్సరాలన విద్యార్థులకు అలాగే మూడు సంవత్సరాల కోర్సులో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి విచ్చేసారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో మొదటిగా ప్రసంగించిన విశ్వవిద్యాలయ ఉపకళపతి ప్రొఫెసర్ డి సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ లా అనేది సమాజం అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే లా ని మనం సక్రమంగా అర్థం చేసుకోగలమని సమాజం మీద పూర్తి అవగాహన కలిగి చట్టాన్ని చదివినప్పుడు అది ఎంతో బాగా అర్థం అవుతుందని అందువల్ల ముందు సమాజాన్ని స్టడీ చేసి ఆ తర్వాత చట్టం లో వచ్చిన మార్పులను మనం అధ్యయనం చేసినట్లయితే బాగా రాణించగలరని అని అన్నారు. ముఖ్య అతిధిగా విచచేసిన జస్టిస్ చీమలపాటి రవి గారు మాట్లాడుతూ విద్యార్థులు మొదటిగా గురువు దయం గౌరవించి విధేయతతో అలాగే క్రమశిక్షణతో సమయాన్ని పాటిస్తూ తమ విద్యను ముందుకు కొనసాగించాలని, ముందు ఒక మంచి పౌరుడుగా ఉండగలిగినప్పుడే ఒక మంచి న్యాయవాదిగా ఉండగలరని ఈ లక్షణాలన్నీ ఆపోషణ పట్టుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరగలరని అంటూ చాలామంది మొదటి తరం లాయర్లు గా ఉన్నవారు ఉన్నారని, మూడు నుంచి నాలుగు తరాలుగా న్యాయవాద వృత్తి లో ఉన్న వారు కూడా లాయర్స్ ఉన్నారని ఇద్దరూ ఒకే రకమైన కష్టం చేస్తేనే న్యాయవాద వృత్తి లో రాణించగలరని పాల్గొన్నారు.

## రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

### -108 ద్వారా ఆసుపత్రికి తరలించిన రైల్వే పోలీసులు



**ఆమదాలవలస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస (శ్రీకాకుళం రోడ్) రైల్వే స్టేషన్ లో హిరాఖండ్ రైలు కింద పడి పాలిటెక్నిక్ విద్యార్థి దేవళ్ల హేమచందు (18) మృతి చెందారు. శుక్రవారం రాత్రి సుమారు రెండున్నర గంటల సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే పోలీసులు గుర్తించి 108 ద్వారా రిమ్స్ కు తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆమదాలవలస దన్నానపేట వద్ద ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ మొదటి సంవత్సరం ఇటీవల జరిగిన కౌన్సిలింగ్లో జాయిన్ అయ్యారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మందరాడకు చెందిన హేమచందు జూలై 31వ తేదీన తన మేనమామతో కలిసి బీసీ హాస్టల్లో చేరారు. ఒకటవ తేదీ కళాశాలకు కూడా వెళ్లారు. రాత్రి భోజనం చేసిన తర్వాత తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఇక్కడ బాగానే ఉందని తండ్రి మణిభూషణరావుతో తెలిపినట్లు వారి వివరించారు. తిరిగి ఫోన్ చేసి నేను ఇక్కడ ఉండనని ఇంటికి వచ్చేస్తానని తెలిపినట్లు తల్లిదండ్రులు వాపోయారు. శనివారం ఇంటికి తీసుకువస్తామని ఫోన్లో మాట్లాడినట్లు వారు వివరించారు. మంచి చదువులు చదివి భవిష్యత్తులో ప్రయోజకుడు అవుతాడని భావించిన తల్లిదండ్రులకు అందనంత లోకాలకు పోయి కన్నీరు మిగిల్చాడని బోరును విలపించారు. మృతదేహానికి పంచనామా అనంతరం శ్రీకాకుళం సర్వ జనాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామం మందరాడకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో అందరితోనూ మంచిగా మసలు కొని ఇలా ఆత్మహత్య చేసుకుని విగత జీవిగా గ్రామానికి చేరుకుంటాడని కలలో కూడా ఊహించలేదని ఆ గ్రామస్తులు విలపిస్తున్నారు. కళ్ళు ఎదటే కన్న కొడుకు విగత జీవిగా పడి ఉండడంతో చూపరులకు కంటతడి ఆగలేదు. ఇదిలా ఉండగా పోలీసులు హేమచంద్ మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## అన్నదాత సుఖీభవలో రైతులు



**మెలియాపుట్టి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి రైతు సేవా కేంద్రంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు పీఎం మోదీ విడుదల చేశారు. శనివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను మెళియాపుట్టి రైతు సేవా కేంద్రంలో రైతులు టీవీలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో అనపాన రాజశేఖర్ రెడ్డి, ఎరుసు శ్రీనివాస్ రెడ్డి, రేఖ నా వాసు, బసవ పరమేశ్వ ర రెడ్డి, విజయ్, నాగిరెడ్డి ఏఈఓ ప్రభావతి, వీఏఏ జరిత, రైతులు ఉన్నారు.

# ఆగస్టు 5న "టి" త్రాగుతూ మాట్లాడుకుందాం

### - ఉద్యోగుల సమస్యలు ఆర్థిక బకాయిలపై..
### - ఏ.పీ.జి. ఈ. ఎ, వినూత్న కార్యక్రమం..



**శ్రీకాకుళం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఉద్యోగుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల ఆగస్టు 5వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో "రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం" అని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యకులు శిమ్మ సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మాసపు సంతోష్ కుమార్ తెలిపారు. శ్రీకాకుళం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్య నారాయణ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలతో పాటు ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలపై ఉద్యోగులతో "టీ" త్రాగుతూ చర్చించడం జరుగుతుందన్నారు. మూడు నెలల కాలంలో వారానికి ఒక సమస్యను లేవనెత్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలు సుమారు 25 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన బకాయిలు మరియు దాదాపుగా 27 రకాల సమస్యలను 'రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం' అనే ప్రోగ్రామ్ ద్వారా రాబోయే మూడు నెలల పాటు శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు ఎలా తీసుకెళ్లాలో అనే విషయం పై ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీకాకుళం జిల్లా, తాలూకా ఆఫీసు బేరర్స్ కు సూచించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు శిమ్మ సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మాసపు సంతోష్ కుమార్లు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై ఈ చర్చా వేదికల్లో చర్చించి రాష్ట్ర సంఘం ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 5వ తేదీన జరిగే కార్యక్రమంలో ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిమ్మ సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మాసపు సంతోష్ కుమార్ , పూర్వపు అధ్యక్షులు ఐ.నారాయణ రావు ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, కింజరాపు నరసింహమూర్తి , టౌన్ అధ్యక్షులు పి.నాగేశ్వరరావు, టౌన్ కార్యదర్శి సూర్యచంద్ర లతో పాటు జిల్లా లో ఉన్న అన్ని తాలూకా అధ్యక్ష, కార్యదర్శిలు మరియు జిల్లా కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణాలు సకాలంలో రెన్యువల్ చేయాలి'

**మెలియాపుట్టి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి (పీఏసీఎస్) ద్వారా రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో రెన్యువల్ చేయించే బాధ్యత అధికారుల పై బాధ్యత ఉందని పీఏసీఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. మెలియా పుట్టి మండలం



కోసమాలలో పీఏసీఎస్ లో సిబ్బందితో సలాన మోహనరావు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... పిఎసిఎస్ ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలని ,రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఇప్పటి వరకు ఎంతమంది రైతులు రుణాలు తీసుకున్నారు తదితర వివరాలను పరిశీలించారు. రైతులపై వడ్డీ భారం పడకుండా ముందుగానే వారికి తెలియజేయాలన్నారు. ప్రభుత్వము నుండి రైతులకు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు.పిఎసిఎస్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



**మెలియాపుట్టి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన( నేడు)ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు మండల సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని కోరారు. అధికారులు పూర్తి సమాచారంతో సమయపాలన పాటిస్తూ సమావేశానికి హాజరు కావాలన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

### గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్



**పలాస, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాలు ఎక్కువ అవుతున్నాయని వాటిని తగ్గించుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణీకరణలో భాగంగా కాశీబుగ్గ పాత బస్టాండ్,ఎండిఓ ఆఫీస్,పాత జాతీయ రహదారి,పెట్రోల్ బంక్ మరియు వివిధ వార్డుల్లో ప్లాస్టిక్ వినియోగం బాగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగించిన ప్లాస్టిక్ విచ్చలవిడిగా రోడ్ల పైన వేస్తూ ఉన్నారని,దీని వలన జల,వాయు కాలుష్యంతో పరిసరాలు అపరిశుభ్రముగా తయారవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ సంచుల లో గల వ్యర్థాలు తిని పశు వులు అనారోగ్యానికి గురి అవుతున్నాయని దీనిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం అనేది నిత్యజీవితంలో ఒక భాగం అయిపోయిందని,ప్రజలు,యువత, వివిధ స్వచ్ఛంద సంస్థలు వీటి వినియోగం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలందరూ భాగస్వాములై గ్రీన్ పలాసగా ..క్లీన్ పలాసగా.. తమ వంతు సాయం అందించాలని కోరారు.ప్లాస్టిక్ వినియోగంపై టాస్క్ ఫోర్స్ టీం తయారు చేయడమైందని,నిబంధనలను అధిగమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో గ్రీన్ ఆర్మీ ఉపాధ్యక్షులు పొట్నూరు శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు మోస హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడినవి



**అచ్యుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఆగస్టు 1 నుండి 7 వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అచ్యుతాపురం మండలంలోని తిమ్మరాజుపేట అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంలో వైద్యాధికారిణి డాక్టర్ షకినా జాయ్ మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు తల్లిపాలు ఇచ్చే ప్రాముఖ్యత వివరించారు. తల్లిపాలు పుట్టిన గంటలోపే ఇవ్వడం ద్వారా శిశువు రోగ నిరోధక శక్తి పెరిగి అలర్జీ ప్రమాదాలు తగ్గుతాయని, తల్లిపాలు అమృతం లాంటిదని, శిశువు మేధో వికాసానికి దోహదపడుతుందని చెప్పారు.గ్రామ సర్పంచ్ శ్రీమతి భాగ్యలక్ష్మి శివ బాపు నాయుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు తల్లులకు ముర్రుపాలు ఇవ్వడానికి ప్రోత్సాహం కల్పించాలని కోరారు.జనవిజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు తల్లిపాలపై ఉన్న కొన్ని అపోహలను సవివరంగా వివరించారు. గర్భిణీ స్త్రీలు కోడి గుడ్లు తినకూడదనే అపోహ, ప్రసవానంతరం పప్పు పదార్థాలు తినకూడదనే అపోహ, కాన్పు తర్వాత ఎక్కువ మంచినీరు తాగితే పొట్ట వస్తుందని భావించడం, తల్లిపాలు ఇచ్చితే అందం తగ్గుతుందని భావించడం ఇవి తప్పు అని తెలిపారు. తల్లిపాలు ఇచ్చే తల్లి శరీరం త్వరగా పూర్వస్థితికి చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక వారు ప్రచురించిన కరదీపికలను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో ఇందిరా దేవి, సూపర్‌వైజర్ పద్మావతి, ఎం ఎల్ హెచ్ పి. జోత్స్న, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, వెంకటలక్ష్మి, ఆశాలు, పార్వతి, గీతా, మహిళా పోలీస్ బేగం, గర్భిణీలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాడ చీపురుపల్లిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



**పరవాడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** చిన్న పిల్లలకు తల్లిపాలే ఆరోగ్యమని మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అన్నారు. శనివారం సబ్బవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల వాడ చీపురుపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు .ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ అప్పలనాయుడు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమణీ లు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు ఎంతో బలవర్ధకంగా ఉంటాయని అన్నారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పౌష్టికాహారాన్ని తినడం ద్వారా పిల్లలకు సరిపడా పాలు ఇవ్వవచ్చని సూచించారు .అనంతరం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహార పదార్థాల ప్రదర్శన మరియు కార్యక్రమానికి హాజరైన చిన్నపిల్లల తల్లిపాలు యొక్క విశిష్టతను అంగనవాడి వర్కర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వాడ చీపురుపల్లి సర్పంచ్ శివలంక లక్ష్మి, ఏ ఏ నం భారతి, ఎం ఎల్ హెచ్ వి శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కార్యక్రమాల నిరంతర పర్యవేక్షణ

### - ఆర్జెడి కే విజయభాస్కర్




**కశింకోట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ లకు అవగాహన సదస్సు. కసింకోటలో గల సెయింట్ జాన్స్ పాఠశాలలో శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి విశాఖ ఒకటో జోన్ ప్రాంతీయ విద్యా సంయుక్త సంచాలకులు కే విజయభాస్కర్ పాల్గొని మాట్లాడుతూ నూతన విద్యా విధానానికి అనుగుణంగా మారిన సిలబస్, పరీక్షల నిర్వహణ విధానాలపై సంబంధిత బాధ్యతలంతా ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యాసంస్థలో ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరం నుండి అమలులోకి వచ్చిన అంశాలపై ప్రత్యేక అవగాహన పెంచుకోవడం ద్వారా వాటి పనితీరును మెరుగుపరచుకోవచ్చన్నారు. నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మదింపు విధానాలతో వచ్చిన అసెస్మెంట్ పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా ఒక సబ్జెక్టును పూర్తిగా బోధించాలన్నారు. ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా వారి విద్యా స్థాయిలను పరిశీలించాలన్నారు. విద్యార్థుల హాజరు, విద్యాప్రగతిలను ఎప్పటికప్పుడు పరిశీలించి, నమోదు చేయాలన్నారు. లక్ష్యాలన్నీ సకాలంలో, సక్రమంగా పూర్తి చేయాలన్నారు.విద్యార్థుల నమోదులను పరిశీలించడంతోపాటు డ్రాప్ అవుట్స్ అన్నదే ఏ పాఠశాలలో లేకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యత కూడిన రుచికరమైన ఆహారాన్ని అందజేయాలన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు,పరీక్షల విభాగము సహాయ సంచాలకులు శ్రీధర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ,సీసీ వై వెంకటేశ్వరరావులివిద్యాశాఖ కార్యక్రమాల నిరంతర పర్యవేక్షణ. లిమారిన నూతన బోధన, మూల్యాంకన విధానాలపై అవగాహన పెంచుకోవాలి. విద్యాసంస్థలో ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరం నుండి అమలులోకి వచ్చిన అంశాలపై ప్రత్యేక అవగాహన పెంచుకోవడం ద్వారా వాటి పనితీరును మెరుగుపరచుకోవచ్చన్నారు. నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మదింపు విధానాలతో వచ్చిన అసెస్మెంట్ పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా ఒక సబ్జెక్టును పూర్తిగా బోధించాలన్నారు. ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా వారి విద్యా స్థాయిలను పరిశీలించాలన్నారు. విద్యార్థుల హాజరు, విద్యాప్రగతి లను ఎప్పటికప్పుడు పరిశీలించి, నమోదు చేయాలన్నారు. లక్ష్యాలన్నీ సకాలంలో, సక్రమంగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల నమోదులను పరిశీలించడంతోపాటు డ్రాప్ అవుట్స్ అన్నదే ఏ పాఠశాలలో లేకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యత కూడిన రుచికరమైన ఆహారాన్ని అందజేయాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు, పరీక్షల విభాగము సహాయ సంచాలకులు శ్రీధర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ,సీసీ వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పీఏసీఎస్ చైర్మన్ రెడ్డి పారన్నాయుడు

## కుటుంబానికి అండగా ఉంటా

### - ఎమ్మెల్యే బేబీనాయన



**రామభద్రపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పీఏసీఎస్ చైర్మన్ రెడ్డి పారన్నాయుడు కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. మండల పరిధిలోని కొత్తరేగ పీఏసీఎస్ చైర్మన్ రెడ్డి పారన్నాయుడు అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతోపాటు తెలుగుదేశం పార్టీ కూడా ఆ కుటుంబానికి సహకారం అందిస్తామన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ విజయంలో పారన్నాయుడు ఎంతగానో కృషి చేశారన్నారు. ఇటీవలే ఆయనకు పీఏసీఎస్ చైర్మన్గా నియమిం చామని, అయినప్పటికీ ఆయన మృతిచెందడం బాధాకరమని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపి ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయ డు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతం



**అచ్యుతాపురం, ఆగస్టు 1, మేజర్‌న్యూస్:** ఆగస్టు 1 నుండి 7 వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అచ్యుతాపురం మండలంలోని తిమ్మరాజుపేట అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంలో వైద్యాధికారిణి డాక్టర్ షకినా జాయ్ మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు తల్లిపాలు ఇచ్చే ప్రాముఖ్యత వివరించారు. తల్లిపాలు పుట్టిన గంటలోపే ఇవ్వడం ద్వారా శిశువు రోగ నిరోధక శక్తి పెరిగి అలర్జీ ప్రమాదాలు తగ్గుతాయని, తల్లిపాలు అమృతం లాంటిదని, శిశువు మేధో వికాసానికి దోహదపడుతుందని చెప్పారు.గ్రామ సర్పంచ్ శ్రీమతి భాగ్యలక్ష్మి శివ బాపు నాయుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు తల్లులకు ముర్రుపాలు ఇవ్వడానికి ప్రోత్సాహం కల్పించాలని కోరారు.జనవిజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు తల్లిపాలపై ఉన్న కొన్ని అపోహలను సవివరంగా వివరించారు. గర్భిణీ స్త్రీలు కోడి గుడ్లు తినకూడదనే అపోహ, ప్రసవానంతరం పప్పు పదార్థాలు తినకూడదనే అపోహ, కాన్పు తర్వాత ఎక్కువ మంచినీరు తాగితే పొట్ట వస్తుందని భావించడం, తల్లిపాలు ఇచ్చితే అందం తగ్గుతుందని భావించడయ%ఖశ్రీశ్రీ% ఇవి తప్పు అని తెలిపారు. తల్లిపాలు ఇచ్చే తల్లి శరీరం త్వరగా పూర్వస్థితికి చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక వారు ప్రచురించిన కరదీపికలను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో ఇందిరా దేవి, సూపర్‌వైజర్ పద్మావతి, ఎం ఎల్ హెచ్ పి. జోత్స్న, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, వెంకటలక్ష్మి, ఆశాలు, పార్వతి, గీతా, మహిళా పోలీస్ బేగం, గర్భిణీలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవతో రైతులు ఆనందం



**టెక్కలి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మండలం నరసింగపల్లి పంచాయతీలో కూటమి ప్రభుత్వంలో రైతన్న లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆర్థిక భరోసా అందించినందుకు గాను టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్రా వ్యవసాయ శాఖ మంత్రి వర్యుల చిత్ర పటలకు పాలాభిషేకం చేసి రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టెక్కలి మండల రైతు కమిటి అధ్యక్షులు పోలాకి షణ్ముఖ్ రావు, మట్ట పురుషోత్తం, మెండ దమయంతి,దల్లి ప్రసాద్ రెడ్డి,రెయ్యి ప్రీతీష్ చంద్ర,గుజ్జురు సత్యనారాయణ, గండేటి భీమారావు, దారపు లక్ష్మి నారాయణ, పొట్నూరు సూర్యనారాయణ, దారపు రాము, వజ్జిల గోవింద్, పొట్నూరు శంకర్, సింగుపురం గజపతి, తాడేల చంద్రశేఖర్,నర్తు కృష్ణారావు,మద్దిలి కృష్ణారావు, బొల్ల సింహాచలం,పొట్నూరు జగన్నాయుకులు, పెద్దింటి లచ్చయ్య, కొల్లి లక్ష్మీనారాయణ, నందిగాం భాస్కర్ రావు, తలగాన దాలయ్య, మరియు నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్.ఎం.ఏ ఫ్లాట్ టెడ్ ఫ్యాక్టరీ భూ కేటాయింపు



**గోపాలపట్నం, ఆగస్టు 2, మేజన్‌న్యూస్:** 92వార్డు,పద్మనాభనగర్, వెంకటపురం ఎం.ఎస్.ఎం.ఏ ఫ్లాట్ టెడ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని,1.45 ఎకరాలును రెవెన్యూ అధికారులు ఎపిక్ ప్రభుత్వ రంగా సంస్థకు అప్పగించిన స్థల సేకరణ ప్రాంతాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ గణబాబు కేటాయించిన ప్రాంతాన్ని పత్రాన్ని గణబాబు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఎపిక్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఎం.ఎస్.ఎం.ఏ ఫ్లాట్ టెడ్ ఫ్యాక్టరీ నిర్మాణంతో కూటమి ప్రభుత్వంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి మధ్యతరగతి వారిని వ్యాపార రాస్తులుగా చేసి ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ పరిశ్రమలు ఉపయోగకరంగా వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం మండల తహసీల్దార్ రమేష్,90వార్డు కార్పొరేటర్ బొమ్మిడీ రమణ,ఎపిక్ జోనర్ మేనేజర్ ఎ.సింహాచలం,కూటమి నేతలు పాల్గొన్నారు.

## వైసిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా చొక్కర శేఖర్



**ఆరిలోవ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ అధిష్టానం అనుబంధ విభాగం కమిటీలో 12వ వార్డుకు చెందిన చొక్కర శేఖర్ ను పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా చొక్కార శేఖర్ మాట్లాడుతూ నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ఆదేశాల మేరకు వైసిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి వార్డు స్థాయి వరకు మరింత బాధ్యత పెరిగిందని పార్టీ దిశ దిశ నిర్దేశం మేరకు పార్టీ చేపడుతున్న కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలు మన్ననలను పొందుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ముందు ఉంటానని తెలిపారు. ఈ క్రమంలో విశాఖ నగర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కేకే రాజుకు విశాఖ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణకు, మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమమనేని వెంకటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మాధవరావును సత్కరించిన

## ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్




**మెలియాపుట్టి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావును ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ ఘనంగా సత్కరించారు..శనివారం గుంటురు జిల్లాలోని తెనాలిలో గ్రామీణ ప్రాంత విలేకరులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.అందులో భాగంగా ప్రజాశక్తి సాహిత్య సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మోటూరు హనుమంతురావు స్మారక పురస్కారం అందుకున్న జర్నలిస్ట్ గేదెల మాధవరావు ను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ మాధవరావు వలే ప్రతి విలేకరి ప్రజా సమస్యల పైనే దృష్టి సారించి కథనాలుగా మలచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెనాలి ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్,ఏపీడబ్ల్యుజేయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, కవి,రచయిత నల్లి ధర్మరావు,జిల్లా విలేకరుల సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్ రావు , డోల క్రాంతి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పీ.4. సర్వే పై అవగాహన



**మెలియాపుట్టి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి 4 సర్వే చేపట్టిందని మెలియాపుట్టి పంచాయతీ కార్యదర్శి కిషోర్, మహిళా పోలీస్ భారతి అన్నారు. శనివారం మెలియాపుట్టి రైతు సేవా కేంద్రంలో పి 4 సర్వేపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ....బంగారు కుటుంబాల మార్గదర్శులను వేగంగా గుర్తించాలన్నారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతనికి ప్రజలు సహకరించాలని కోరారు. వి.ఆర్వో . రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి ఉపాధ్యాయుల నిరసన



**లక్కవరపుకోట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ యాప్ టు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనకు మద్దతుగా కొట్టాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భోజనం విరామ సమయంలో నిరసన తెలియజేశారు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ప్యాప్టో ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల ఆధ్వర్యంలోశనివారం ధర్నా నిర్వహించారు వీరికి మద్దతూ గా ఎల్ కోట లో ఉపాధ్యయులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించాలని విద్యార్థులకు విద్య అందించే పనులకు మాత్రమే పరిమితం చేయాలని పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 12వ పిఆర్సి సంఘాన్ని ఏర్పాటు చేయాలని హై స్కూల్ ప్లస్ లో వెంటనే సిబ్బందిని నియమించాలని రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలు చెల్లించాలని బకాయి డిఎలను విడుదల చేయాలని తదితర డిమాండ్లు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు.

## సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

### ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవరావు



**కోటబొమ్మాళి, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి అన్న ఎన్టీఆర్ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చారని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవరావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ అవరణలో అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు విజనరీ నాయకుడని, ఆయన కూడా ఎన్టీఆర్ బాటలో పయనిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నారని, ముఖ్యంగా రైతులకు తక్కువ ధరకే విద్యుత్ అందివ్వటం , డ్రిప్, మైగే ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడిపై అందివ్వటం రైతులు పట్ల ఆయనకు ఉన్న అభిమానం తెలుస్తుందన్నారు. ఆలాగే ఎస్టీ, ఎస్సీ వర్గాలకు 100శాతం సబ్సిడీపై డ్రిప్, మైక్రో ఇరిగేషన్ అద్దివటం జరుగుతుందన్నారు. తల్లికి వందనం గత ప్రభుత్వంలో ఒక్కరికే వర్తించిదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కుటుంబంలో ఎంతమంది చదువుకున్న వారి తల్లి ఖాతాలో జమ చేయటం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రతి మాట నిలబెట్టుకుంటూ వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం రైతులకు యూరియా బస్తా ధర రూ. 1967 ఉండగా రైతులకు కేవలం రూ. 367లకే అందిస్తున్నారని ఆయన వివరించారు. గత ప్రభుత్వంలో 9 సార్లుగా విద్యుత్, గ్యాస్ ధరలు పెరిగాయని ఆయన అన్నారు. సూపర్‌సిక్స్‌లో భాగంగా మూడు సిలిండర్లు సంవత్సరానికి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు గ్యాస్ సిలిండర్లు అందివ్వడం జరిగిందన్నారు .అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో రూ. 20వేలు అందివ్వటం జరుగుతందన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ. 13500లు ఇచ్చి రైతులకు మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి 9లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని పలితంగా 20 లక్షలు మంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరగుతుందన్నారు. అలాగే కానిస్టేబుల్, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయటం జరుగుతుందన్నారు. విశాఖ రైల్వే జోన్, స్టీల్‌ప్లాంట్ పప్రైేటు కరణ అపటం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలకు చెందిన సామాన్య కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడుకు ఎంపీని చేయటం పాసపాటి గణపతిరాజుకు రాజ్యాంగ బద్దమైన గవర్నర్‌గా నీయమించటం ఉత్తరాంధకు సముఖస్థానం కల్పించారన్నారు. 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు అశయం అన్నారు. పీ4 ద్వారా పేదరిక నిర్మూళన జరుగుతుందని, ధణికులంతా పేదలకు దత్తతు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు మారడం వల్ల అభివృద్ధి కుంటి పడుతుందని, ఎన్డీయే ప్రభుత్వానికి అధికారం ఇస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యకర్తలు కంకణ బద్దుల్కె ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటా వెళ్లి తెలియపర్చాలన్నారు.

## భవిష్యత్తు తరాలు బలంగా మారాలి




**భోగాపురం, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** భవిష్యత్తు తరాలు బలంగా మారాలంటే ఏటా నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని ఏసిడిపిఓ సుజాత అన్నారు. శనివారం భోగాపురం మండలంలోని రావాడ, సవరవిల్లి, గుడివాడ సెక్టార్ల పరిధిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు వేడుకగా చేపట్టారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య కుటుంబ శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె పలు అంశాలను వివరించారు. తల్లిపాలు శిశువులకు సహజ సిద్ధమైన రక్షణ కలిగిస్తాయని, వారికి అవసరమైన పోషకాలు అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, పలువురు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ" పథకం

### మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు శనివారం ఎల్ కోట లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ – పీయం కిసాన్ పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిది గా పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అన్న దాత సుఖీభవ పథకం వల్ల రాష్ట్రంలోని 46,85,838 మందికి రైతులకు లబ్ది చేకూరనుందని ఎస్ కోట నియోజకవర్గం లో 45 వేల మంది శాసనసభ్యులు శ్రీమతి కోళ్ల లలిత కుమారి 27.5 కోట్లు రైతుల ఖాతా లో వేయడం జరుగుతుంది అన్నారు కూట మి ప్రభుత్వం . సూపర్ సిక్స్ హామీలో భాగంగా ప్రభుత్వం ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని చేపిన విదంగా నేడు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అన్న దాతలకు 46,85,838 లక్షల మంది రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్" మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5000/– రూపాయలు చొప్పున రూ.2,342.92 కోట్ల నిధులు మరియు కేంద్రం వాటా కింద ఒక్కో రైతుకు ఇచ్చే రూ.2 వేలు రూపాయలు చొప్పున రూ. 831.51 కోట్లు రైతులకు అందించనున్నామని తెలిపారు... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు జమ... ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అన్నదాతల సంక్షేమమమని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచే రైతన్నల అభ్యున్నతే మా ధ్యేయమని.. మా జెండాలో నాగలి రైతు గుర్తుగా మా ఏజెండాలో నదుల అనుసంధానం ఉచిత విత్తనాలు ఎరువులు గిట్టిబాటు ధరలు వంటి అన్నదాతల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి సుధా రాణి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి, ఎంపీపీ సంది సోమేశ్వరరావు,మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,ఏఎంసీ ఛైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు,డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు,సర్పంచ్ కెర్రు పార్వతి,నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,జనసేన నాయకులు వర్మ రాజు, ఎర్ర లక్ష్మి,ప్రత్యేక అధికారి మురళి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరును ప్రారంభించిన కార్పొరేటర్ రౌతు



**పరవాడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** 79 వ వార్డు పరిధి అగనంపూడి గల్లవానిపాలెం జన చైతన్య కాలనీ లో జీవీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన చేతిబోరును ప్రారంభించిన కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాకింగ్ ట్రాక్ , మరియు పార్క్ లో మంచినీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, నా దృష్టికి వచ్చిన వెంటనే బోరు వేయడం జరిగిందని నా యొక్క వార్డులో పూర్తిస్థాయిలో మంచి నీటి సమస్య లేకుండా చేయడమే నా ధ్యేయము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు కరణం జగదీష్ బిజెపి వార్డు అధ్యక్షులు కే తాతారావు, , సీనియర్ నాయకులు సుబ్బరాజు ,. వెంకట్రావు సింగిడి సింహాచలం భరత్, నర్సింగరావు షిరిడి సాయి అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు , జనసేన నాయకులు అప్పలరాజు, తదితర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం

### శాసనసభ్యులు కొణతల రామకృష్ణ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం అందించేందు కు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ – పి యం. కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. శనివారం ఉదయం అనకాపల్లి స్థానిక గుండాల జంక్షన్ ఎస్ ఆర్ శంకరణ్ సమావేశ మందిరంలొ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మరియు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14000 రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు కలిపి సంవత్సరానికి 20000 చొప్పున అధిక సహాయం రైతులు అందజేస్తామన్నారు. సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే మొదటి విడతగా పిఎం కిసాన్ నిధులు 2000 చొప్పున మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ చే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదట విడతగా 5000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు జిల్లాలో 2,42,536 మంది రైతుల ఖాతాలో రూ 161.45 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ ప్రోత్సహించే విధంగా వ్యవసాయ యాంత్రికరణ లో భాగంగా 2024– 25 సంవత్సరం గాను 50% రాయితీపై వివిధ రకాల వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు 28 వేల మంది రైతులకు 61 కోట్ల రాయితీతో పారదర్శకంగ అందజేసేమన్నారు. ఈ వ్యవసాయ యాంత్రికరణ ను ప్రతి రైతు సద్వినియోగం పరుచుకునే లాగా ఉండాలని అలాగే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. 2024 జరిగిన ఖరీఫ్ లో36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాలు 6 లక్షల మంది రైతుల నుంచి 82. 82 కోట్ల రూపాయలతో కొనుగోలు 24 గంటలు గడవక రైతులు అకౌంట్లో జమ చేయడం జరిగింది.అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రైతు సోదర సోదరీమణులకు చేతులెత్తి నమస్కారం తెలుపుతూ.. రైతే రాజు కావాలని అని కొనియాడారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద అనకాపల్లి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిషన్ 22,314 మంది లబ్ధిదారులు గాను 14.83 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే హార్టికల్చర్ వ్యవసాయంగా పాత పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం 5.5 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఖరీఫ్ సీజన్లో విత్తనాలు ఎరువులు కొనుగోలుకు ఇన్పుట్ సహాయంగా అన్నదాత సుఖీభవ పథకం ఉద్దేశం అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతలో అర్హత గల ప్రతి రైతుకు రూ.7,000 జమ చేసిందన్నారు.మూడు విడతల్లో రూ.20,000 రైతులు ఖాతాలకు జమ చేయడల జరుగుతుందన్నారు. 2024– 25లో 1,17,800 ఎకరాల విస్తీర్ణంలో 1.11 లక్షల మంది రైతులకు కొత్తగా పథకాన్ని అమలు చేశామన్నారు. అలాగే 2024– 25 సంవత్సరంలో అధిక దిగుబడి పొందడం కోసం సబ్సిడీపై మేలైన వంగడాలు, విత్తనాలు అందిస్తున్నాం అని ఇప్పటివరకు 4 లక్షల క్వింటాళ్లు 7 లక్షల మంది రైతులకు 121 కోట్ల రూపాయలతో పంపిణీ చేశామన్నారు. మామిడి, అరటి పంటల్లో ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ ద్వారా ఫ్రూట్ కవర్లు కట్టి నందు వలన నాణ్యత పెరిగి సాగు ఖర్చు తగ్గడమే కాకుండా రైతులకు రెట్టింపు ధరలు లభిస్తుందని 1 కిలో 50 రూపాయలు అదనంగా వస్తుందన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ బృహత్తర కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాం. వ్యవసాయ అనుబంధ శాఖలో పరిజ్ఞానం రైతులకు అందిస్తూ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పరిష్కరించుకోవ డానికి ప్రతి మంగళ బుధవారాల్లో రెండు రోజులు రెండు గ్రామాలు చొప్పున ఖరీఫ్ 4 నెలలు రబీ లో 4 నెలలు నిర్వహిస్తున్నాం అంటూ ఈ సంవత్సరం ఆరు వారాల్లో 15 వేల గ్రామాలు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సందర్శించారు అన్నారు.ఈ కార్యక్రమంలొ అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు, మాజీ ఎమ్మెల్యే , అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ మల్ల సురేంద్ర, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు లోడు

## క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

### – ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

### – గడువు డిసెంబరు 31 వరకు

### – ఫీజులో 50 శాతం రాయితీ



**విశాఖపట్నం, ఆగష్టు 2, మేజర్‌న్యూస్:** అదనపు లోడు క్రమబద్ధీకరణకు గడువును డిసెంబర్ 31 వరకు పొడిగించినట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడువులోగా అదనపు లోడును క్రమబద్ధీకరించుకొనే వినియోగదారులకు ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి జూన్ 30వరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించామని, వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు గడువును ఏపీఈఆర్సీ ఆదేశాల మేరకు ఈ ఏడాది చివరి వరకు పొడిగిస్తూ మరో మారు వెసులుబాటు కల్పిస్తున్నట్లు వివరించారు. తాము వినియోగిస్తున్న అదనపు విద్యుత్ లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకొని రాయితీని పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహ వినియోగదారులకు సీఎండి విజ్ఞప్తి చేసారు. అడిషనల్ లోడు క్రమబద్ధీకరణ ఉపయోగాలు, రాయితీ ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్ పాడేరు, తూర్పుగోదావరి, కాకినాడ, డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు సర్కిళ్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులకు సూచించారు.

## వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**పిఎంపాలెం, ఆగస్టు 1, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ నిధులతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మించేందుకు స్థల పరిశీలన చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మధురవాడ లోని కొమ్మాది జంక్షన్ ఆంధ్ర బ్యాంకు కాలనీ వెనుక , అలాగే ముడసర్లోవ ప్రాంతంలోని పైనాపిల్ కాలనీ లో స్థలాలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖలో మూడు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మించేందుకు నిధులు సమకూర్చిందని వీటిని మధురవాడ, ముడసర్లోవ, గాజువాక లోని ఆటో నగర్ లో నిర్మించేందుకు స్థల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం చేపట్టన్నారని తెలిపారు. అందులో భాగంగా లోని ముడసర్లోవ పైనాపిల్ కాలనీ, మధురవాడ కొమ్మది జంక్షన్ ఆంధ్ర బ్యాంక్ కాలనీ వెనక ప్రాంతాలలో స్థల పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో ఎంతమంది ఉన్నారని కమిషనర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ నిర్మించేందుకు స్థలము, నిర్మాణ నమూనా ,తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు కె వి ఎన్.రవి, డీసీపీ హరిదాస్ సర్వేయర్ ప్రభాకర్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మేనేజర్ ఆనంద్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విమల, హాస్టల్ వార్డెన్ ఎం.ఎస్. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై ఆరిలోవ పోలీసులు ఉక్కు పాదం





**ఆరిలోవ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ఆరిలోవ పోలీసులు ఉక్కుపాదం వేస్తున్నారు. ఈ క్రమంలో ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి కందివలస నుండి నగరంలోకి వెళ్తున్న టాటా ఏసీ వాహనాన్ని హనుమంతువాక వద్ద వేన్ లో అక్రమంగా పశువులను తరలిస్తుండగా ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వరరావు, ఎస్సై పల్లా శంకర్ యాదవ్ మరియు సిబ్బంది కలిసి వ్యాన్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాహనంలో నాలుగు ఆవులు ఉన్నట్లు గుర్తించి వాటిని అయ్యన్నపేట విజయనగరం జిల్లా గోశాలకు పంపించామన్నారు.దీనికి బాధ్యుడైన రాయి రాజు, తురుకోడి సూర్య అశోక్ పై కేసు నమోదు చేసి వెహికల్ సీజ్ చేసినట్లు ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై శంకర్ యాదవ్ తెలిపారు.ఎవరైనా అక్రమంగా పశువులు తరలించినా, వాటిని వధించడానికి ప్రయత్నం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఐ మల్లేశ్వరరావు హెచ్చరించారు.


## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో శనివారం అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాసా ఆచార్యులు, తాతాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణమాసం లక్ష్మీదేవి పూజ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, కె. జానకి, సత్యవతి, హిమజ, చిట్టెమ్మ, చిన్నమ్మలు, ప్రభావతి, స్వాతి, పద్మ, కె. నాగమణి, డి.కనకదుర్గ, ఏ.లీల, ఎన్.రూపాదేవి, ఎన్ .పైడితల్లి, కర్రీ భవాని, కాంతమ్మ, ఆర్ .లత, కుమారి ఆలయ సేవకులు, ఆలయ పోషకులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ స్థలాన్ని పరిశుభ్రం చేయించిన డిప్యూటీ మేయర్

**పెదగంట్యాడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజవర్గం 64 వార్డు గంగవరం జాలరిపల్లిపాలెం గ్రామం లో గ్రామ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడమే కాక చెత్త సదారంతో అపరిశుభ్రంగా ఉందని గ్రామ పెద్దలు ఫిర్యాదు చేశారు. దాంతో వార్డు కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి స్పందించి జీవీఎంసీ సిబ్బందిని పంపి ఆ స్థలాన్ని పరిశుభ్రం చేయించారు. వార్డు జనసేన అధ్యక్షుడు చోడిపల్లి ముసలయ్య ఆధ్వర్యంలో ఒలిశెట్టి బంగారు రాజు, ఒలిశెట్టి కోదండరావు, కరుకు నడుపు రాజులు, గ్రామ పెద్దలు, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లను బిగిస్తే పోరు తప్పదు

### బిబి వామ పక్ష పార్టీల హెచ్చరిక



**గాజువాక, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్ల ను బిగిస్తే పోరు తప్పదని ప్రజా సంఘాలు స్పష్టం చేసాయి. శనివారం బీ.హెచ్.పి.వి వద్ద గల విద్యుత్ ఏ.డి.ఈ కార్యాలయం వద్ద వామ పక్ష పార్టీల ఆధ్వర్యం లో భారీ ధర్నా జరిగింది. ధర్నా నుద్దేశించి సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వామ పక్ష పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఈ రోజు ధర్నాలు నిర్వహిస్తున్నామని అన్నారు . అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల పేద, మధ్య తరగతి వర్గాలపై పెను భారం పడుతుందని అన్నారు . తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ ల బిగింపు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం గాజువాక డివిజన్ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలతో ప్రజలు సతమత మవుతుంటే కొత్తగా స్మార్ట్ మీటర్ల ను బిగించడమంటే ప్రజల గొంతు నొక్కడమే నని విమర్శించారు . ఇంకా ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కె. వన జాక్షి , ఏ.ఐ. వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అచ్యుత రావు , సీపీఐ నాయకులు పి.దుర్గా రావు, పిల్లా పద్మ,సిపిఎం నాయకులు గొలగాని అప్పా రావు , లోకేష్ , ఐద్వా నాయకురాలు కె.సంతోషం తో పాటు పలువురు వామ పక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రయ్యపేట ఆర్ ఓ ప్లాంట్ స్థల వివాదం ముగిసినట్టేనా?



**పద్మనాభం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** గత కొద్ది రోజుల క్రితం పద్మనాభం మండలం రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో భద్రయ్యపేట గ్రామంలో వెలుగులోకి వచ్చిన కిడ్నీ వ్యాధిగ్రస్తుల విషయం తెలిసినదే, ఆ గ్రామస్తులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు నిమిత్తం రోటరీ క్లబ్ వారు ఉచితంగా ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చారు. అయితే అక్కడ అలబోని వారి కుటుంబం వారి పశువుల కల్ల%శీ% లో ఆర్ ఓ ప్లాంట్ కట్టాలని నిర్ణయించారు. దీనికి అలబాని వారి కుటుంబం తమ పశువులు కల్లంలో కట్టవద్దని గ్రామంలో మిగిలిన గ్రామ కంఠ భూములు ఖాళీగా ఉన్నచోట ఈ ఆర్ ఓ ప్లాంట్ ను నిర్మించాలని వారు వేడుకోగా ,దానికి అధికారులు ససేమేరా అనడంతో అధికారులకు, అలబాని కుటుంబం వారికి మధ్య వివాదం ఏర్పడడంతో పోలీసు వారి సహకారంతో అలబాని వారి కుటుంబం పశువులు కల్లంలోనే స్థలం ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేశారు. అలబాని కుటుంబం వారు మా ముత్తాతల దగ్గర నుంచి అదే కల్లంలో పశువులను కడుతూ ఉన్నామని, గ్రామంలో స్థానిక నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో మా పశువులు శాల లోనే ఎలా అయినా ఆర్ ఓ ప్లాంట్ నిర్మాణం చేయాలని నిర్ణయించి, ఈ దుస్సాహానికి ఒడిగట్టారని వారు వాపోయారు .ఏది ఏమైనప్పటికీ ఖాళీ గ్రామకంఠం భూములను గ్రామ మరియు ప్రభుత్వ అవసరాలకు వినియోగించకుండా ఎప్పటినుంచో బ్రతుకుతున్న స్థలంపై ఇలాంటి చర్యలు చేపట్టడం ఎంతో బాధాకరం అని వారు వాపోయారు. పోలీసు వారు చొరవ తీసుకొని సిఐ సి హెచ్ శ్రీధర్ వారికి నచ్చచెప్పి పశువుల పాక వేసుకున్న స్థలంలో కొంత భాగాన్ని ఆర్ ఓ ప్లాంట్ కు ఎంత అవసరమో అంత స్థలాన్ని ఆర్ ఓ ప్లాంట్ నిర్మాణానికి కేటాయించడం జరిగినది. అయితే ఈ స్థల వివాదంపై అలబాని వారి కుటుంబ సభ్యులు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని మాకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని వారు అన్నారు.


## ఏపీలోనే రైతుకు అత్యధిక సాయం

### జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా



**పద్మనాభం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** దేశంలో రైతులకు అత్యధిక సాయాన్ని అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు మొదటి విడత పెట్టుబడి సాయం కింద రూ.3,174 కోట్లు ఖాతాల్లో జమ చేశామన్నారు. భీమిలి నియోజకవర్గంలోని ఇనాం గ్రామాల్లో రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్ములు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. విశాఖ జిల్లాలో 18 వేల మంది రైతులకు ఈ – కేవైసీ పూర్తయిన తర్వాత ఈనెల 15 వ తేదీన పాస్ బుక్ లను అందజేయనున్నట్టు చెప్పారు. రైతుల పంటల బీమా సొమ్ము జగన్మోహన్ రెడ్డి ఎగవేశారని విమర్శించారు. విశాఖ అభివృద్ధిపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలో రానున్న ఐటీ, టూరిజం పరిశ్రమల ద్వారా వేల మంది యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 15 వేల మంది రైతులకు రూ.10 కోట్ల మొదటి విడత పెట్టుబడి సాయాన్ని అందించామని తెలియజేశారు. భారతదేశంలో రైతు అప్పుల్లో పుట్టి.. పెరిగి.. చనిపోతాడనే నానుడి మార్పు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు అండగా నిలబడుతున్నాయన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు ప్రభుత్వం అందించేది సాయం కాదని, బాధ్యతని చెప్పారు. నియోజకవర్గంలోని ఏడు ఇనాం గ్రామాల్లో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా చూస్తామన్నారు. మంత్రి, ఎమ్మెల్యేలు ఎడ్ల బళ్లపై గ్రామంలో తిరిగారు. రూ.1.10 కోట్లతో పాండ్రంగి నుంచి సంగివలస మధ్య ప్రతిపాదించిన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. వ్యవసాయ డ్రోన్ ను మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గంటా శ్రీనివాసరావు ఆ శాఖ అధికారులకు అందజేశారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పాండ్రంగి గ్రామంలో ఇంటింటికి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెళ్లి ప్రజల్ని కలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, నందీశ్వరరావు, కురుమిన లీలావతి, గాడు వెంకటప్పడు, డి.ఎ.ఎన్. రాజు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, పి.వి. నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, లొడగల అప్పారావు, కాళ్ల సత్యనారాయణ, పాండ్రంగి అప్పలరాజు, గండ్రెడ్డి సోమినాయుడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గరే గుర్నాథ్, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీకొని నుజ్జునుజైన కారు.



**దుంబ్రిగుడ, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** డివైడర్ను ఢీకొని నుజ్జునుజ్జయిన కారు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రపంచంలో పేరుగాంచిన అందాల అరకులోయ ప్రాంతాన్ని తిలకించేందుకు విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన పర్యటకులు శనివారం అరకులోయ ప్రాంతానికి వచ్చి, ప్రముఖ పర్యాటక ప్రాంతమైన చాపరాయి జలవిహారిని తిలకించేందుకు పర్యాటకులు వచ్చారు.జలవిహారిని తిలకించి తిరుగు ప్రయాణంలో అంత్రిగూడమలుపు వద్ద అదుపుతప్పి డివైడర్ను కారు ఢీకొనడంతో నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న పర్యటకులకు ఎటువంటి గాయాలు అవలేదు.